ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నిజామాబాద్ : fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-3-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 33 పేజీలు: 8+4 వెల: 6.50

రాజ్యసభకు నితీశ్ కుమార్?
అమెరికా ఆయుధ సంపద ఆవిరి! 5



పేజీ- 5

ఇజ్రాయెల్ దాడి అనంతరం బీరుట్ ప్రాంతాల్లో ఎగసిపడుతున్న పొగలు

## ఇరానీ యుద్ధనౌకపై అమెరికా దాడి

### శ్రీలంక తీరంలో ఘటన.. 80 మంది గల్లంతు

ఇరాన్ అణుస్థావరం ధ్వంసం

విజృంభించిన అమెరికా, ఇజ్రాయెల్ దళాలు

ఖమేనీ జన్మస్థలంలోనే అంత్యక్రియలకు ఏర్పాట్లు

ఇరాన్ కొత్త సుప్రీం నేతగా ముజ్తబా ఖమేనీ

**టెహ్రాన్,మార్చి 4:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాల మూకుమ్మడిదాడి మరింత ఉధృతం అవుతోంది. ఇరాన్ నగరాలే లక్ష్యంగా అమెరికా నిఘా సమాచారంతో ఇజ్రాయెల్ దాడులు కురిపిస్తోంది. ముందురోజు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం పేల్చేసామని చెప్పి ఇజ్రాయెల్ బుధవారం ఇరాన్ అణు రహస్యస్థావరాన్ని ధ్వంసంచేసినట్లుప్రకటించింది. ఇదిలా ఉంటే భారత్ మిలన్ నేవీ కసరత్తుల్లో పాల్గొన్న ఇరాన్ నౌకను శ్రీలక సముద్రజలాల్లో అమెరికా జలాంతర్గామి పేల్చివేసింది. దీనితో నౌకలో ఉన్న 80 మంది చనిపోయారు. క్రూసిబ్బంది 33 మందిని శ్రీలంక నేవీ అధికారులు రక్షించారు. మరో 146 మంది నావికుల ఆచూకీ గల్లంతయింది. ఈ నౌకను >>2

## లొంగిపోయిన గణపతి?



### మావోయిస్టు పార్టీ అగ్రనేత ఢిల్లీలో లొంగిపోయినట్లు సమాచారం

నేడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో మీడియా సమావేశం!

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీకి వెన్నుదన్నుగా వున్న ఆ పార్టీ అగ్రనేత గణపతి ఢిల్లీలో లొంగిపోయినట్లుగా వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం ఢిల్లీలో గణపతి లొంగుబాటుపై మీడియా సమావేశం నిర్వహించే వీలుందని తెలిసింది. తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో పాటు డిజిపి శివధర్‌రెడ్డి, ఎస్ఐబి ఐజి సుమతి సహా కొందరు ఉన్నతాధికారులు ప్రస్తుతం ఢిల్లీలోనే వుండడంతో గణపతి లొంగుబాటుపై వార్తలకు బలం చేకూరింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సిఎం రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం ఢిల్లీలో కలవడం ఈ అంశానికి మరింత ప్రాధాన్యత పెరిగింది. మావోయిస్టు పార్టీని ఈనెలాఖరుకు తుడిచి పెడతామని ప్రకటించిన >>2

# ఐపిఎస్‌లను పెంచండి



### కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరిన సిఎం రేవంత్ రెడ్డి

మూడో కేడర్ రివ్యూను ఈ సంవత్సరం చేపట్టండి

మావోయిస్టుల లొంగుబాటు, పునరావాసంపై చర్చ

వెనుకబడిన ప్రాంతాలకు మరిన్ని నిధులివ్వాలని వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఐపీఎస్ అధికారుల సంఖ్యను కేటాయించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి భేటీ అయ్యారు. రాష్ట్ర విభజన అనంతరం 2016లో మొదటి క్యాడర్ రివ్యూ జరిగిందని... 2021లో జరగాల్సిన క్యాడర్ రివ్యూ చాలా ఆలస్యంగా 2025లో జరిగిందన్నారు. ఆ సమయంలోనూ కేవలం 7 గురు ఐపీఎస్ అధికారులను మాత్రమే తెలంగాణకు కేటాయించారని సీఎం వివరించారు. దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాలు సహా ఇతర అనేక ఆధునిక సవాళ్లను ఎదుర్కొంటోందని సీఎం తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, ఫ్యూచర్ సిటీ కమిషనర్, హైదరాబాద్ నగరంలో భారీగా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ఐపీఎస్ అధికారుల అవసరం ఉందని కేంద్ర మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడో క్యాడర్ రివ్యూను నిర్దేశిత 2026 సంవత్సరంలోనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 83 ఐపీఎస్ అధికారులు రాష్ట్రంలో ఉన్నారని... ఆ సంఖ్యను 105 కు పెంచి కేటాయించాలని సీఎం కోరారు. అనంతరం మావోయిస్టుల లొంగుబాటుపై కేంద్ర మంత్రి అమిత్ షా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చించారు. ఇటీవల మావోయిస్టు అగ్ర నాయకుల లొంగుబాటు, వారి పునరావాసం అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసింగ్లో గణనీయమైన మార్పులు వచ్చాయని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 591 మంది మావోయిస్టులు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు వచ్చారని, వారికి నిబంధనల ప్రకారం అందజేస్తున్న పరిహారం, పునరావాసం విషయాలను కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ విజయ్‌కుమార్, ఎస్ఐబి ఐజీపీబి. సుమతి పాల్గొన్నారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యంఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు >>2



## ఒకేసారి 3 నెలల బియ్యం

### రేషన్ కార్డుదారులకు శుభవార్త

కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం >>2

# ఛాన్సిస్తే మళ్లీ మండలికే

### ప్రత్యక్ష ఎన్నికలకు దూరం: మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

8న కౌన్సిల్ కొత్త భవనాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రూ.30 కోట్ల వ్యయంతో పునరుద్ధరణ పూర్తి



బుధవారం మండలి కొత్త భవనాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి4:** అసెంబ్లీ ఆవరణలో పునర్నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న తెలంగాణ శాసనమండలి భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఈనెల 8వ తేదీన ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఈనెల 16 నుంచి అసెంబ్లీతో పాటు మండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. మండలి సమావేశాలు కూడా అసెంబ్లీ ఆవరణలో సిద్ధంగా ఉన్న భవనంలోనే కొనసాగనున్నాయి. నిజాం కాలం నాటి ఈ భవనం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలోనూ, ఆంధ్రప్రదేశ్ విడిపోయాక ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ఉపయోగపడింది. వంద ఏళ్ల నాటి భవనం కావడంతో భవనం నమూనాలను యథాతథంగా ఉండేలా పునర్‌నిర్మాణం చేశారు. దీనికి ఏడాదిన్న సంవత్సరం సమయం పట్టింది. దాదాపు రూ.30 కోట్ల వ్యయంతో శాసన మండలి భవనం పునుద్ధరణ పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా నూతన మండలి భవనం వివరాలను తెలియజేసేందుకు బుధవారం తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మండలిలోని తన ఛాంబర్ లో మీడియా చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అసెంబ్లీలో ప్రాంగణంలో శాసన మండలి భవనం పునర్నిర్మాణం పనులు చాలా వేగంగా నడుస్తున్నాయని, దాదాపు 99 శాతం పనులు అయిపోయాయని, కేవలం ఒక్కశాతం పనులు మిగిలాయని చెప్పారు. ఈ నెల 8వ తేదీన ఉదయం 9:30 నిమిషాలకు శాసన మండలి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన తెలంగాణ శాసన మండలి భవనాన్ని ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. ఏపీ వాళ్ళు అమరావతికి వెళ్లిన తర్వాత ఆ భవనం ఖాళీగా ఉంది. దాన్ని అలాగే వదిలేస్తే బిల్డింగ్ శిథిలావస్థకు వచ్చేలా ఉంది. హెరిటేజ్ బిల్డింగ్ ను కాపాడుకొని, అసెంబ్లీ ని సుందరంగా మార్చుకొని, ఒకే చోట శాసన సభ, శాసన మండలి ఉండాలనే, గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పనులకు అనమతి ఇచ్చారని తెలిపారు. >>2





అభిషేక్ మను సింఘ్వీ | వేం నరేందర్‌రెడ్డి

## పెద్దల' సభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి

### నేడు నామినేషన్లు దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** తెలంగాణలో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి ఉత్కంఠకు తెరపడింది. అధికార కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ఖరారు చేసింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ప్రస్తుతం ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి పేరును అధిష్ఠానం అధికారికంగా ఖరారు చేసింది. ఇప్పటికే మరో అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఒకరు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కె.ఆర్.సురేశ్ రెడ్డి, మరొకరు కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీ పదవీ కాలం ముగియనుండటంతో తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు అనివార్యం అయ్యాయి. తెలంగాణ >>2





బుధవారం హైదరాబాద్‌లో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో మంత్రులు ఉత్తమ్, సీతక్క, పొంగులేటి

# పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి

### ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

సింగూరు డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

మంత్రులు ఉత్తమ్, సీతక్క, పొంగులేటి, దామోదర, వివేక్ సమీక్ష

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. భూ సేకరణకు సంబంధించి 15 రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ మేరకు సచివాలయంలో ములుగు జిల్లా పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులతోపాటు ఇతర పెండింగ్ ప్రాజెక్టులపై బుధవారం కీలక సమీక్ష సమావేశం జరిగింది. ముందుగా ములుగు జిల్లాలో సాగునీటి పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, భూ సేకరణ సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ములుగు నియోజకవర్గ పరిధిలో 1,10,632 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అధికారులు వివరించారు. దేవాదుల, ఎస్సారెస్పీ స్టేజ్-1, రామప్ప పాకాల లిఫ్ట్ ఇరిగేషన్, సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టు, పోట్లాపూర్ ఎత్తిపోతల, పాలెం వాగు ప్రాజెక్టు, మోడికుంట వాగు, ఫ్లడ్ బ్యాంకులు తదితర పనుల స్థితిగతులపై మంత్రులు సమీక్షించారు. భూ సేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తామని, అన్ని ప్రక్రియలు పూర్తైతే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వం భూ సేకరణ, పరిహారం అంశాల్లో మొండిగా వ్యవహరించిందని విమర్శించారు. రామప్ప - లక్నవరం ఇంటర్ >>2


## 'నీటి లెక్కలు' రాష్ట్రాలకే!



### కృష్ణా జలాల వివాదం కొత్త మలుపు

తేల్చిచెప్పిన కెఆర్ఎంబి, సిడబ్ల్యుసికి లేఖ రాయనున్న ఇఎన్‌సి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కృష్ణా జలాల వినియోగం, పంపిణీ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదం ఆసక్తికర మలుపు తిరిగింది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పర్యవేక్షణలో ఏపితో జలాల వినియోగం, కేటాయింపుల విషయంలో ఉన్న వివాదాలు ఓ కొలిక్కి వస్తాయని భావించిన తెలంగాణ ఇరిగేషన్‌శాఖకు నిరాశే ఎదురవుతోంది. కృష్ణా >>2



## మార్చిలోనే ఎండ మంటలు!

### 37 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

రెండు రోజుల్లో 40 డిగ్రీలకు చేరుకునే అవకాశం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో వేసవి తన ప్రతాపాన్ని మార్చి ప్రారంభంలోనే చూపిస్తోంది. నిన్నమొన్నటి వరకు ఒకవైపు చలి, మరో వైపు వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగి బాబోయ్ అంటూ బెంబేలెత్తిపోతున్నారు. గత వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఎండల తీవ్రత భారీగా పెరిగింది. పలు ప్రాంతాల్లో సాధారణం కంటే ఐదారు డిగ్రీల ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 38 డిగ్రీలకు చేరువయ్యాయి. మరో రెండుమూడు రోజుల్లో టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరుకునే అవకాశం కనిపిస్తోంది. >>2



న్యూఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న రాహుల్ గాంధీ

## లొంగిపోయిన గణపతి?

>> కేంద్రం ఇందులో బాగంగా ఆపరేషన్ కగార్ 1, 2 చేబట్టడం తెలిసిందే. ఈ క్రమంలోనే వందల సంఖ్యలో నక్సలై ట్లు లొంగిపోగా పదుల సంఖ్యలో మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హాతమవడం విదితమే. ఈ క్రమంలో పా ర్టీ ప్రస్తుత అధ్యక్షుడుగా చెప్పుకుంటున్న తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీతో పాటు కీలక నేతలు బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నరసింహా రెడ్డి తెలంగాణ డిజిపి ఎదుట వారం రోజుల క్రితం లొంగిపోయారు. వీరి లొంగుబాటు కోసం ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలు గట్టిగానే ప్రయత్నించినా తెలం గాణ పోలీసులకు ఈ అవకాశం దక్కింది. వీరి తరువాత పార్టీలో కేవలం 12 మంది మాత్రమే మిగిలారని పోలీసులు ప్రకటించారు. పార్టీ అగ్రనేత గణపతి కూడా లొంగిపోతారని అప్పుడే ప్రచారం జరిగింది. గణపతి లొంగిపోతే మంచిదని డిజిపి శివధర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. అనారోగ్య ంతో విదేశాల్లో చికిత్స పొందుతున్న గణపతిని లొంగిపోయేలా చేసేందుకు తెలంగాణ పోలీసు శాఖ తమదైన శైలిలో ప్రయత్నాలు చేబట్టింది. తెల ంగాణ పోలీసుల ప్రయత్నాలు ఫలించి గణపతి విదేశాల నుంచి భారత్‌కు రెండు రోజుల క్రితం వచ్చి ఢిల్లీలో లొంగిపోయినట్లు వార్తలు వస్తున్నాయి.
గణపతి లొంగిపోయిన విషయాన్ని పోలీసులు గోప్యంగా వుంచుతున్నారు. దీనిపై గురువారం నాడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సిఎం రేవం త్ రెడ్డిల సమక్షంలో గణపతి లొంగుబాటుపై మీడియా సమావేశం జరగనుందని తెలిసింది. ఇదే విషయమై ఢిల్లీలో వున్న సిఎం రేవంత్ రెడ్డి కేం ద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడినట్లు తెలిసింది. సిఎం వెంట డిజిపి శివధర్ రెడ్డి, ఎస్ఐబి ఐజి సుమతి కూడా వుండడం గమనార్హం. వీరి భేటీ రాష్ట్రంలో నక్సలిజం రూపుమాపడం, తదనంతర పరిణామాలపై చేబట్టిన చర్యల గురించేని చెబుతున్నా గణపతి లొంగుబాటుపై చర్చించినట్లు తెలిసింది. గణపతి లొంగిపోవడం నిజం అయితే మావోయిస్టు పార్టీ పూర్తిగా కనుమరుగైనట్లేనని ని పుణు చెబుతున్నారు. ప్రపంచ గెరిల్లా పోరాట చరిత్రలో ఎల్‌టిటిఈ తరువాత అంతటి బలమైన తీవ్రవాద సంస్థగా మావోయిస్టు పార్టీకి పేరుండడం తెలిసిందే. 1980...2000 దశకంలో ఎల్ టిటిఈ, మావోయిస్టు పార్టీ మధ్య బలమైన సంబంధాలు వుండేవని పోలీసు రికార్డులు చెబుతున్నా యి. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వ చ్చాక జరిగిన చర్చల తరువాత మావోయిస్టు పార్టీ క్రమంగా బలహీనంగా మారి పూర్తిగా కనుమరు గయ్యే దశకు చేరిందనే వాదనలు వున్నాయి. ఎ ల్‌టిటీఈ కూడా ఇలాగే కనుమరుగవడం తెలిసిందే. మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం మిగిలివున్న ఏకైక అగ్ర నాయకుడు గణపతి లొంగిపోతే ఆ పా ర్టీ కథ పూర్తిగా ముగిసినట్లుగా భావించాలని నిపుణులు చెబుతున్నారు.

## ఛాన్సిస్తే మళ్లీ మండలికే

>> పార్లమెంట్ తరహాలో ఒకే చోట రెండు సభలతో కూడిన తెలంగాణ శాసన సభ ఉండబోతుంది. ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, అధికారులకు, మంత్రులకు ఎవరికి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మన రాష్ట్ర శాసన మండలి దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. మిగిలిన రాష్ట్రాలు కూడా మన తరహాలో సభ సమావేశ హాల్స్ నిర్మించుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందన్నారు. ప్రస్తుతం ఉన్న తెలంగాణ శాసన మండలిని, జూబ్లీహాల్‌ను పునరుద్ధరణ చేసి ప్రభుత్వ కార్యక్రమాలకు వాడుకునే ఆలోచనలో సర్కార్ ఉందన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు ,ఎమ్మెల్సీలకు అందరికి సెంట్రల్ హాల్ నిర్మాణం జరుగుతుందన్నారు. డ్రైనేజ్, ఫ్లోరింగ్, ఎలక్ట్రిసిటీ, సీఎం ఛాంబర్, చైర్మన్, వైస్ చైర్మన్ చాంబర్, సెక్రటరీ ఆఫీస్, కౌన్సిల్ సెక్రెటరీయేట్, మీడియాకు హాల్ సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. శాసనమండలి భవనం సెంట్రల్ హాల్ ఏర్పాటుపనులు పూర్తి అవడానికి ఏడాదిన్నర సమయం పట్టిందని, హెరిటేజ్ భవనం కావడంతో ఎక్కువ సమయం పట్టింది. చాలా జాగ్రత్తగా పనులు చెయ్యాల్సి వచ్చింది. ఇంకా 40-50 సంవత్సరాల వరకు భవనంకు డొకా లేదు అని చెప్పారు. అసెంబ్లీలో ఏర్పాటు చేసే తెలంగాణ తల్లి విగ్రహం మార్చ్ 8లోపు నిర్మాణం పూర్తి అయితే అదే రోజు విగ్రహా ఆవిష్కరణ చేస్తామని లేదా 16న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన రోజు సిఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేత ఆవిష్కరణ చేయిస్తామన్నారు. ఆదర్శ నగర్ లోని 9 ఎకరాల ల్యాండ్ లో కన్స్టిట్యూషన్ క్లబ్ నిర్మాణము చేయబోతున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయాలు ప్రశాంతంగా ఉంది. మళ్ళీ మేము అధికారంలోకి వస్తాం అన్న వాళ్ళు సైలెంట్ అయ్యారని, ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. వచ్చే ఎన్నికలు జమిలి ఎన్నికలు. నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుంది..మహిళా రిజర్వేషన్‌లు వస్తాయి..రాజకీయంగా చాలా మార్పులు వస్తాయి. రిజర్వేషన్‌లు మారతాయని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మా అబ్బాయి గుత్తా అమిత్ రెడ్డి కి ఎక్కడ అవకాశం వస్తే అక్కడి నుండి పోటీలో ఉంటారని, అప్పుడున్న పరిస్థితులను బట్టి ఎక్కడి నుండి పోటీ చేస్తారని ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి వచ్చాకా పోటీ చేయరా ? ఖచ్చితంగా పోటీలో అమిత్ ఉంటాడని పేర్కొన్నారు. నేను మాత్రం ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉంటాను, మళ్ళీ అవకాశం ఇస్తే శాసన మండలిలో ఉంటాను అని పేర్కొన్నారు.

## ఒకేసారి 3 నెలల బియ్యం

>> పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వస్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15 నుండి 20 నిమిషాల సమయం పట్టే అవ కాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

## పెద్దల' సభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి

>> నుంచి రాజ్యసభకు పంపే అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి మరోసారి పెద్దల సభకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. జాతీయ రాజకీయాల్లో ఆయనకున్న అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజకీయంగా ఎంతోకాలంగా వెన్నంటి ఉన్న వేం నరేందర్‌రెడ్డికి ఈసారి అవకాశం దక్కింది. సిఎం పిసిసి చీఫ్‌గా ఉన్నప్పటి నుంచి నరేందర్‌రెడ్డికి పార్టీ కోసం చేసిన సేవలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నారు. అభ్యర్థిత్వాలు ఖరారు కావడంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి గురువారం తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి వద్ద నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారు.
అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలాబలాల దృష్ట్యా ఈ ఇద్దరు అభ్యర్థుల గెలుపు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఈ అభ్యర్థుల ఎంపికకు ముందు ఎఐసిసి అధిష్ఠానంతో సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడన జూమ్ మీటింగ్ ద్వారా సుదీర్ఘంగా చర్చించారు. సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయతను పరిగణలోకి తీసుకుని ఎఐసిసి జాయతీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కాగా అంతకు ముందు అభిషేక్ మను సింఘ్వీకి ఎంపీ సీటు కేటాయించడంతో.. మరో ఎంపీ స్థానాన్ని ఎవరికి కేటాయించాలనే అంశంపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చ జరిగింది. ఈ సీటు కోసం దాదాపు 16 మంది పోటీ పడ్డారు. వారిలో సీనియర్లే కాదు సూపర్ సీనియర్లు సైతం ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి ఎంపికపై పార్టీ అగ్రనాయకత్వంతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం న్యూఢిల్లీలో చర్చించారు. చివరకు వేం నరేందర్ రెడ్డి వైపు పార్టీ అధిష్ఠానం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.
రాజ్యసభ స్థానానికి పోటీ చేసే విషయపై బిఆర్ఎస్ సస్పెన్స్ కాగా రాజ్యసభ స్థానానికి నామినేషన్ దాఖలు చేసేది లేనిది గురువారం నిర్ణయం తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. బిఆర్ఎస్ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందులో 10 మంది పార్టీ పిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ స్థానానికి పోటీల చేసే విషయంలో స్పష్టతకు రాలేదు. నిర్ణయాన్ని గురువారం వరకు సస్పెన్స్‌లో పెట్టారు.

### వారం - వర్జ్యం

05-03-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, పూర్వాభాద్ర కార్తె
విదియ సా.5.08
ఉత్తరఫల్గుణి ఉ.8.18
వర్జ్యం : సా.5.08-6.49
దు.ఉ.10.21-11.08, 2) 3.06-3.53
శుభసమయం: ఉ.9.00-10.00, సా.6.00-7.00
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** వైద్యుని మార్పు చేయడం వలన లాభపడగలుగుతామని భావిస్తారు. ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉంటారు.

**వృషభం:** సుపరిచితులు కొందరు మీ సహాయాన్ని అర్థిస్తారు. ప్రతివారిని అనుమానాస్పద దృష్టితో చూస్తారు.

**మిథునం:** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ కృషికి తగినటువంటి మంచి ఫలితాలను అందుకోగలుగుతారు. వాహన సౌఖ్యం.

**కర్కాటకం:** అన్నిరంగాలవారికి గతంలో కంటే నేడు ఎంతో కొంత ప్రోత్సాహం లభిస్తుంది. ఆరోగ్యం సాధారణంగా వుంటుంది.

**సింహం:** పని భారం వలన వత్తిడి అధికంగా ఉంటుంది. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ప్రముఖుల పరిచయాలు.

**కన్య :** కీలక విషయాలలో వాయిదాలు వేయకుండా వెనువెంటనే నిర్ణయాలు తీసుకుని లాభపడగలుగుతారు.

**తుల :** కార్యాలయంలో ఉన్న పెండింగ్ వర్క్‌ను పూర్తిచేయడానికి ప్రాముఖ్యత నిస్తారు. స్వల్ప ధనలాభం గడిస్తారు.

**వృశ్చికం:** సంస్థాగతంగా పురోభివృద్ధిని సాధించటమే తక్షణ కర్తవ్యమని భావిస్తారు. నూతన మిత్రుల పరిచయాలు.వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** మంచి మాటకారితనం వలన అనుకూల ఫలితాలను ఎంతగా సాధించ వలెను అనునది అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు.

**మకరం:** దూరప్రాంతాల నుండి రావలసిన ధనం కొంత వరకు చేతికందివస్తుంది. నూతన వాహన కొనుగోలు చేస్తారు.

**కుంభం:** నిజంగా మీ శ్రేయస్సు కోరుకునే వారు ఎవరన్నది తెలుసుకుంటారు. ఆర్థిక అంశాలపై దృష్టిని పెడతారు.వస్త్రలాభం.

**మీనం :** భూ, గృహ, యంత్ర సంబంధిత మైన విషయములకు సంబంధించి నటువంటి లావాదేవీలు సానుకూల పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇరానీ యుద్ధనౌకపై అమెరికా దాడి

>> తామే కూల్చివే సామని అమెరికా రక్షణ మంత్రి పీటర్ హెగ్సెత్‌సైతం ప్రకటించడం గమనార్హం. ఇదిలా ఉంటే ఇరాన్ గల్ఫ్‌దేశాలపై చేస్తున్న దాడులు మరింత పెరిగాయి. తాజాగా సౌదీలోని అతిపెద్ద చమురు కంపెనీ ఆరామ్‌కోపై దాడిచేయడంతో ఆ సంస్థ ఎగుమతులు, చమురుశుద్ధి, సరఫరాలను మొత్తం నిలిపివేసింది. అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ తీవ్రదాడులు చేసింది. అమెరికా కమ్యూనికేషన్, రాడార్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఖతార్‌లో ఉన్నకీలక స్టేషన్‌పై ఇరాన్ దాడులుచేసింది. బహ్రెయిన్, కువైట్, సౌదీ, యుఎఇలోని అమెరికా మిలిటరీబేస్‌లే లక్ష్యంగా ఇరాన్ దాడులుచేస్తోంది. మరోపక్క ఇజ్రాయెల్‌సైతం ఇరాన్‌కు మద్దతిస్తోందని, కాల్పులు జరుపుతున్నదన్న ఆరోపణలపై తూర్పు లెబనాన్‌లోని 50 నగరాలు లక్ష్యంగా దాడులుచేస్తోంది. వీటిలోభాగంగా పలువురు కమాండర్లు కూడా హాతమయ్యారు. తాజాగా హెజ్బొల్లా స్థావరాలున్నాయని భావిస్తున్న 15 ఆవాసాలను ఖాళీచేసి వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైరన్‌లు మోగించింది. దీనితో లెబనాన్ సైతం ఇపుడు ఇరాన్‌తోపాటు అట్టుడికిపోతోంది. ఇదిలా ఉంటే ఇరాన్ గల్ఫ్‌దేశాల్లో అమెరికా దౌత్యకార్యాలయాలనే టార్గెట్‌చేసింది. అమెరికాకాన్సులేట్ సమీపంలో పేలుడు సంభవించడంతో మొత్తం సిబ్బంది అధికారులను ఖాళీచేయించారు. అలాగే ఇజ్రాయెల్‌కూడా ఇరాన్ ఎయిర్‌పోర్టుపై దాడిచేయడంతో పార్క్‌చేసి విమానం ధ్వంసం అయింది. బుషెహర్ ఎయిర్‌పోర్టుపై ఇజ్రాయెల్ దాడులు చేసింది.

**పెంటగాన్ సెంట్‌కామ్ సంచలన ప్రకటన**

మరోపక్క అమెరికావద్ద క్షిపణి నిల్వలు కరిగిపోతున్నాయని సెంట్‌కామ్ ప్రకటించింది. యుద్ధం పదిరోజులు కొనసాగితే అమెరికా వద్ద ఆయుధ నిల్వలు పూర్తిగా అడుగంటి పోతాయని హెచ్చరించడంతో అధ్యక్షుడు అత్యవసరంగా రక్షణ ఉత్పత్తుల తయారీ కంపెనీలతో సమావేశం అయి క్షిపణులు, డ్రోన్లు, బాంబులను మరింతగా సమకూర్చుకునేందుకు కసరత్తులు పెంచారు. ఇరాన్‌చౌకబారు క్షిపణులను ధ్వంసంచేసేందుకు అమెరికా అత్యంత ఖరీదైన క్షిపణులు వినియోగిస్తోందన్న వాదన ఉంది. దీనితో ఇరాన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి అమెరికా వద్ద ఉన్న ఆయుధ సంపత్తి మొత్తం ఆవిరయ్యేలాచేస్తున్నట్లు ప్రచారంజరుగుతోంది. ఇరాన్‌పైయుద్ధానికి అమెరికా రూ.18.87 లక్షలకోట్లు ఖర్చుచేస్తోందని అమెరికా రక్షణశాఖ అంచనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా 50వేలమంది సైన్యం, 200 యుద్ధవిమానాలను మొహరించింది.

**20 ఇరాన్‌పాఠశాలలపై బాంబులు దాడి**

ఇదిలా ఉంటేయుద్ధనియమాలను ఉల్లంఘించి ఇజ్రాయెల్, అమెరికాలు ఇరాన్‌లోని 20 పాఠశాలలపై బాంబుదాడులు చేసాయని ఇరాన్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. సుమారు 170 మందికిపైగా ఉపాధ్యాయులు టీచర్లు మృతిచెందారు. వీరందరినీ సామూహిక ఖననంచేస్తున్నట్లు తెలిపింది. ఇరాన్‌లోని మొత్తం 50 నగరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికాలు దాడులుచేస్తున్నాయి. అయితే ఆసుపత్రులు, విద్యాసంస్థలు కేంద్రాలుగా ఇరాన్ ఐఆర్‌జిసి దాడులకు పాల్పడుతునానరని అందువల్లనే దాడులుచేయాల్సి వచ్చిందని ఇజ్రాయెల్ చెపుతోంది.

**ఇరాన్ సుప్రీం కమాండర్‌గా ఖమైనీ వారసుడు**

ఒపక్కయుద్ధం జరుగుతుంటే మరోపక్క ఇరాన్ సుప్రీం లీడర్ పగ్గాలకు కొత్తనేతను ఎంపికచేసారు. దివంగత ఖమైనీ కుమారుడు ముజ్తబా ఖమైనీ నియమితులయినట్లు గల్ఫ్‌మీడియా ప్రకటించింది.
సుప్రీం లీడర్ ఎంపిక ముగ్గురుపెద్దల మండలి నిర్ణయిస్తుంది. ఐఆర్‌జిసి ముజ్తబాను ఎంపికచేయాలన్న ఒత్తిడితో ఆతనికే మొగ్గుచూపించినట్లు తెలుస్తోంది. అలాగే సైన్యంతోను, రక్షణశాఖలోని ఇతర విభాగాలతో ముజ్తబాకు ఉన్న సాన్నిహిత్యమే ఆతడిని ఎంపికచేసినట్లు తెలుస్తోంది.
ఇదిలా ఉంటే ఇరాన్‌సుప్రీం లీడర్‌గా ఎవరిని నియమించినా మట్టుపెట్టేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్‌ప్రకటించారు. ఇరాన్‌లో ఇకపై నియంతపాలన అనేది ఉండకూడదన్నదే తమ లక్ష్యమనిప్రకటించింది. ఇస్లామిక్ రిపబ్లిక్‌లో తండ్రినుంచి కుమారుడికి అధికారం బదలీ కావడం ఇదే తొలిసారి. తెరవెనుక కీలకంగా ఉన్నముజ్తబా ఇపుడు నేరుగా సుప్రీం పగ్గాలుచేపట్టారు.

**ఖమైనీ జన్మస్థలంలోనే అంత్యక్రియలు**

దివంగత ఇరాన్ సుప్రీంనేత అయతొల్లా ఖమైనీ అంత్యక్రియలు ఆయన స్వస్థలం మషాద్‌లోనే జరుగుతాయని ఇరాన్‌ప్రకటించింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇమామ్ రెజా ష్రైన్‌ప్రాంగణంలోనే ఖననంచేస్తారని, ఈ ప్రాంగణం షియా ముస్లింలకు అత్యంత పవిత్ర యాత్రాకేంద్రంగా కూడా భాసిల్లుతోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డుల పర్యవేక్షణలో అధికార లాంఛనాలతోనే అంత్యక్రియలు జరుగుతాయి. అంతకుముందు ప్రజల సందర్శనార్థం టెహ్రాన్‌లో ఉంచుతారు. అక్కడినుంచే స్వస్థలం మషాద్‌కు ర్యాలీ బయలుదేరుతుంది.



హైదరాబాద్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక వెడ్డింగ్ రిసెప్షన్‌కు హాజరైన కర్ణాటక డి.సిఎం డికె శివకుమార్

## పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి

>> లింకింగ్ పనులకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణపై 15 రోజుల్లో మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టు విషయంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, అక్కడ ముంపు బాధితులకు తగిన పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెండింగ్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం మంత్రి సీతక్క తన ఛాంబర్‌లో ములుగు పరిధిలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల వేగవంతంపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన సాగునీటి పనులను సమయానికి పూర్తి చేసి ములుగును సస్యశ్యామలం చేస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక సింగూరు ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. సింగూర్ డ్యామ్ భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రధాన్యమైనదని ఇది ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని, హైదరాబాద్ నీటి భద్రతను కాపాడుతున్నందున భద్రత ఏర్పాట్లకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ పునరుద్ఘాటించారు. అదేవిధంగా జూలై నెలాఖరులోగా రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు సాగాలన్నారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26లోగా పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. ఇక ఆందోల్ నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకం డీపీఆర్‌లను శరవేగంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఉగాది పండుగ లోపు ఈ పనులకు శంకుస్థాపన చేయాలని అధికారులను ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు పరిరక్షణతో పాటు, పర్యాటక పరంగా ప్రాజెక్టు సుందరీకరణ పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. ఆందోల్ నియోజకవర్గంలోని చిన్న నీటి ప్రాజెక్టులైన చెరువుల పునరుద్ధరణకు టెండర్లు పూర్తి చేసి, ఈ సీజన్‌లోనే రైతులకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్‌శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, ఈఎన్సీలు రమేష్‌బాబు, శ్రీనివాస్, టి.శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధికారులు రాజమ్మ, ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర్‌తోపాటు జిల్లా ఇరిగేషన్ అధికారులు తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకుగాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ ప్రకటించారు.

## 'నీటి లెక్కలు' రాష్ట్రాలకే!

>> జలాల విషయంలో ఎపి సర్కార్ అక్రమంగా కేటాయింపులకు మించి తరలించుకుపోతోందని, ఎక్కువ నీటిని అక్రమంగా వినియోగిస్తున్నా కెఆర్ఎంబి మాత్రం తక్కువ నీటినే ఏపి వాడుకుందని నమోదు చేస్తోందని ఇటీవల తెలంగాణ ఈఎన్‌సి రమేష్‌బాబు బోర్డుకు లేఖ రాశారు. కృష్ణపై ఏపి ప్రభుత్వం కొత్తగా చేపడుతున్న ప్రాజెక్టుల కింద 291.2 టీఎంసీల నీటిని అదనంగా వాడుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణకు అన్యాయం చేసేలా ఏపీ ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కెఆర్ఎంబిని కోరారు. అయితే ఈఎన్‌సి లేఖకు ప్రతిగా తెలంగాణ నీటిపారుదలశాఖకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు తాజాగా లేఖ రాసింది. రాష్ట్ర పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 85(8)ఏ మేరకు ట్రిబ్యునళ్ల తీర్పులతోపాటు ఉమ్మడి ఎపి ఇతర రాష్ట్రాలు/కేంద్రం మధ్య జరిగిన ఒప్పందాల ఆధారంగా ప్రాజెక్టుల నుంచి ఎపి, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు జరపడంలో బోర్డు బాధ్యత పరిమితమని గుర్తు చేసింది. ట్రిబ్యునళ్ల తీర్పులు, కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసే నియమాలకు లోబడి మాత్రమే ప్రాజెక్టులు (బరాజు, డ్యామ్‌లు, రిజర్వాయర్లు, రెగ్యులేటర్లు), కాల్వల నెట్వర్క్, నీటిని తరలించే ఇతర ప్రవాహ మార్గాలపై కృష్ణాబోర్డు తన అధికార పరిధి కలిగి ఉంటుందని రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 87(1) పేర్కొంటోందని ప్రస్తావించింది.
కృష్ణా ట్రిబ్యునల్-1 సమర్పించిన తదుపరి నివేదిక ఆధారంగా 1976 మే 31న కేంద్ర వ్యవసాయ, నీటిపారుదలశాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లోని క్లాజ్-12కి జత చేసిన అనుబంధం బి(1)లో ఉన్న నిబంధనలతోపాటు కృష్ణా ట్రిబ్యునల్-1 తీర్పులోని క్లాజ్-13లో ఉన్న నిబంధనల ప్రకారం నీటి వినియోగం లెక్కింపు, వాటి ఖాతాల రూపకల్పన బాధ్యత రాష్ట్రాలదేనని స్పష్టం చేసింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ నీటిపారుదలశాఖ ఎలా స్పందిస్తున్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే కెఆర్ఎంబి లేఖపై కేంద్ర జలశక్తిశాఖను సంప్రదించాలని నీటిపారుదలశాఖ భావిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై త్వరలోనే కేంద్రజలశక్తిశాఖకు తెలంగాణ ఈఎన్‌సి లేఖ రాసే అవకాశముంది.



న్యూఢిల్లీలో బుధవారం ఫిన్లాండ్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్ స్టబ్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

## మార్చిలోనే ఎండ మంటలు!

>> సాధారణంగా ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత పెరుగుతుంది. కానీ, ఈసారి మార్చి నెలలోనే 11గంటల నుంచి భానుడు హడలెత్తిస్తున్నాడు. దీంతో ప్రజలు మధ్యాహ్నం వేళలో బయటకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొంటుంది. రాష్ట్రంలో ఈసారి సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ముఖ్యంగా ఉత్తర, దక్షిణ జిల్లాల్లో వేడి తీవ్రత ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే, తెలంగాణలో రెండు, మూడు రోజులుగా ఎండల తీవ్రతతోపాటు ఉక్కపోత కూడా తోడైంది. టెంపరేచర్లు 37 డిగ్రీల మార్క్‌ను దాటేశాయి. సాధారణం కన్నా ఐదు డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో తెలంగాణలో 21 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 37డిగ్రీలకుపైగా నమోదవగా, ఒక్క హైదరాబాద్‌లో మాత్రం పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పరిమితమయ్యాయి. అత్యధికంగా ములుగు జిల్లాలో 37.4 డిగ్రీలమేర గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మరో రెండుమూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కాగా దేశవ్యాప్తంగా ఈసారి మార్చి నెల నుంచి మే వరకు సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ లోని భారత వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే ఏప్రిల్, మే నెలల్లో దక్షిణ, మధ్య భారతంలో హీట్ వేవ్స్ ఎఫెక్ట్ ఎక్కువ ఉంటుందని పేర్కొంది. ఏప్రిల్, మే నెలలో వడగాలుల తీవ్రత అధికంగా ఉండొచ్చని అంచనా వేసింది. ముఖ్యంగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో కూడా మార్చి నుంచి మే వరకు వేడి తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. గతం ఏడాది 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈసారికూడా అదే స్థాయిలో ఎండల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండల తీవ్రత, వేడి గాలులతోపాటు ఉక్కపోతతో ఇబ్బందులు తప్పవని, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## ఐపిఎస్‌లను పెంచండి

>> ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఆయన లొంగిపోయేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని చర్చ నడుస్తోంది.

## అంతరాష్ట్ర జల వివాదాల కేసుల్లో వాదనలకు ప్రత్యేక న్యాయవాదుల నియామకం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** అంతరాష్ట్ర జల వివాదాల కేసుల్లో తెలంగాణ ప్రభుత్వ వాదనలు మరింత సమర్థవంతంగా వినిపించేందుకు కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇరిగేషన్ విభాగం పరిధిలో ప్రభుత్వం జూనియర్ అడ్వొకేట్లను నియమించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం చైతన్య సింగ్, సంచితా ద్వివేది సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. వీరు సుప్రీంకోర్టు, కృష్ణా ట్రిబ్యునల్ ముందు కొనసాగుతున్న అంతర్రాష్ట్ర జల వివాదాల వ్యవహారాల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున వాదనలు వినిపిస్తారు. సంబంధిత అడ్వొకేట్ల ఫీజుల నిర్ణయం, విధుల పరిధిపై ప్రత్యేక ప్రతిపాదనలు సమర్పించాలని ఈఎన్సీకి ఆదేశాలు జారీ అయ్యాయి.

## అందరికి 'ఫ్యామిలీ కార్డు'లు

### - ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కారు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దీనికి అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్(ఎఫ్‌బీఎంఎస్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలోని తన చాంబర్‌లో సమీక్ష జరిపారు. ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నెంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్‌రూరల్ ప్రాపర్టీ వంటి మొత్తం 26 ఆట్రిబ్యూట్స్‌తో ఫ్యామిలీ డేటాబేస్ రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎస్‌జీఎస్‌డబ్ల్యు, డిస్కమ్స్, ఎంఏయూడీ, వెబ్‌ల్యాండ్, వాహన్, హెచ్‌ఆర్ఎంఎస్, సీబీడిటీల, పంచాయతీరాజ్, మార్క్‌ఫెడ్ వంటి శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని ఇందులో పొందుపరచాలని సూచించారు.

# 20 విద్యా సంస్థలపై ఇజ్రాయెల్ దాడులు

## 170 మంది విద్యార్థులు, టీచర్లు మృతి

**టెహ్రాన్, మార్చి 4:** మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఇరాన్‌లోని పలు పాఠశాలలే లక్ష్యంగా జరిగిన వైమానిక దాడుల్లో 170 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరణించారు. దేశవ్యాప్తంగా సుమారు 20 విద్యాసంస్థలపై ఈ దాడులు జరిగాయని, మృతుల సంఖ్యను ఇరాన్ విద్యాశాఖ మంత్రి బుధవారం అధికారికంగా ధ్రువీకరించారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బుధవారం ఉదయం తరగతులు జరుగుతున్న సమయంలో ఈ దాడులు చోటుచేసుకోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. టెహ్రాన్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లోని పాఠశాలల భవనాలు పేలుళ్ల ధాటికి కుప్పకూలాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. చెల్లాచెదురైన పుస్తకాలు, శిథిలాల మధ్య భయంతో చిన్నారులు పరుగులు తీస్తున్న దృశ్యాలు విషాదాన్ని నింపుతున్నాయి. పాఠశాలలపై దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం యుద్ధ నేరం అని ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇది చిన్నారులపై జరిగిన ఊచకోత అని విద్యాశాఖ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సైనిక స్థావరాలను పాఠశాలల ముసుగులో నిర్వహిస్తున్నందువల్లే దాడులు చేయాల్సి వచ్చిందని ప్రత్యర్థి వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి సహా పలు అంతర్జాతీయ సంస్థలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. మరోవైపు, ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది.

# సిపిఎల్‌లో ముగిసిన వార్షిక పెరేడ్

## అలరించిన జవాన్ల కార్యక్రమం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** నగర ప్రత్యేక సాయుధ బలగం (ఎస్ఐఆర్, సిపిఎల్) వార్షిక పరేడ్ అంబర్‌పేట్‌లోని సిపిఎల్ గ్రౌండ్స్‌లో బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సిపిఎల్ కమాండంట్ వెంకటేశ్వర్లు జవాన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సిపిఎల్‌లో రెండు వారాలుగా వార్షిక శిక్షణ తరగతులు జరుగుతుం డడం తెలిసిందే. సిపిఎల్‌కు చెందిన 470 మంది జవాన్లు, జమేదార్లు ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. నగరంలోని చంచల్‌గూడ. చర్లపల్లి జైల్లో వుండే కరుడుగట్టిన నేరగాళ్లను ఇతర ప్రాంతాలకు కోర్టులకు విచారణ నిమిత్తం హాజరు పరచడం సిపిఎల్ సిబ్బంది విధి. ఒక్కోసారి ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి వుంటుంది. ఇందుకోసం ఇక్కడి సిబ్బందికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. ము ఖ్యంగా తీవ్రమైన నేరాలకు పాల్పడ్డ నేరగాళ్లను సుదూర ప్రాంతాలకు తీసుకువెళ్లి మళ్లీ ఇక్కడి జైళ్లకు తరలించడం కోసం ఎలాంటి భద్రత కల్పించా లనే దానిపై ఇక్కడి సిబ్బంది ప్రత్యేకంగా శిక్షణ పొందుతారు. ఇందుకోసం ఆయుధాల వినియోగంలో వీరికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

రెండు వారాల శిక్షణలో సిపిఎల్ సిబ్బంది ఆయుధాల వినియోగం, డ్రిల్, పిటి తదితర అంశాలపై తర్ఫీదు పొందారు. వార్షిక ముగింపు పరేడ్ సందర్భంగా కమా ండంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎల్ సిబ్బంది విధి నిర్వహణ సాధారణ పోలీసుకు భిన్నంగా వుంటుందని తెలిపారు. సాంకేతిక అంశాలపై వీరికి ఇటీవల కాలంలో మరింతగా శిక్షణ ఇస్తున్నామని ఆయన వెల్లడించారు. డ్రగ్స్ కేసులో నింది తులపై ఎలా వ్యవహరించాలనే దాని పైనా శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సిపిఎల్ సిబ్బంది నిరంతరం తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహిం చాలని, క్రమశిక్షణకు ఎక్కువ ప్రాధా న్యత ఇవ్వాలని ఆయన కోరారు. సిటీ పోలీసు విభాగంలో ఒకటిగా వుందని, ఇక్కడి సిబ్బంది పనితీరు నగర పోలీసు విభాగం తలెత్తుకునేలా వుండాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో అదనపు కమాండంట్ త్రిలోక్‌నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సిపిఎల్ సిబ్బంది పరేడ్ ఆహుతు లను అలరించింది.



అంబర్‌పేట్‌లోని సిపిఎల్ గ్రౌండ్స్‌లో వార్షిక పెరేడ్‌లో జవాన్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కమాండెంట్ వెంకటేశ్వర్లు

# ఆర్థిక వ్యవస్థ లక్ష్యంలో పరిశ్రమల పాత్ర కీలకం

## పరిశ్రమలు 'జీరో యాక్సిడెంట్'గా మారాలి: మంత్రి వివేక్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని




జాతీయ భద్రతా అవగాహనపై వాగ్దానం చేయిస్తున్న మంత్రి వివేక్, దానకిషోర్, మోహన్‌బాబు తదితర శాఖాధికారులు

మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ముందుకు సాగుతున్న లక్ష్యంలో పరిశ్రమల పాత్ర అత్యంత కీలకమన్న తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులశాఖ మంత్రి డా. జి.వివేక్ వెంకటస్వామి అందుకు పరిశ్రమలు జీరో యాక్సిడెంట్ ఫ్యాక్టరీలుగా మారాలని, విధిగా ఉత్తమ భద్రతా పద్ధతులను అనుసరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఫ్యాక్టరీస్ డైరెక్టరేట్ మరియు నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి జి.వివేక్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, ఫ్యాక్టరీస్ డైరెక్టర్ మోహన్‌బాబు తదితర అధికారులతో కలిసి పాల్గొని పరిశ్రమల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ భద్రతా దినోత్సవం ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యాన్ని సంతరించుకుందని, భద్రతాను ఎప్పుడూ ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూడాలని హితవుపలికారు. పరిశ్రమల్లో తగిన భద్రత ఉంటేనే ఉత్పాదకత మెరుగవుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఒక ఫ్యాక్టరీలో చిన్నచిన్న భద్రతా చర్యలు చేపట్టని కారణంగా 20లక్షల ఖర్చుకు కోటి రూపాయల ఖర్చుచేసిన వైనాన్ని వివేక్ ఉటంకించారు. ప్రస్తుతం మేనేజ్‌మెంట్లు భద్రతపట్ల తమ దృక్పథాన్ని మార్చుకుని భద్రతకు ఎక్కువ దృష్టిపెడుతున్నారన్నారు. ప్రతీ పరిశ్రమ యాజమాన్యం ఎప్పటికప్పుడు భద్రతా అంశాలను సమీక్షిస్తూ కార్మికులకు భద్రతపై నిరంతరం అవగాహన కల్పించాలని, కార్మికులు సురక్షితంగా ఉంటేనే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. పరిశ్రమల్లో అత్యాధునిక సాంకేతిక మార్పులు శరవేగంగా పుంజుకుంటున్నాయని, తదనుగుణంగా భద్రతా ప్రమాణాలు మరింత బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. కార్మికులు కూడా భద్రతా నిబంధనలను తు.చ తప్పకుండా ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల్లో భద్రతా సంస్కృతిని బలోపేతం చేసేందుకు శాఖాధికారులు సంపూర్ణ కృషిచేయాలని జి.వివేక్ వెంకటస్వామి ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ భద్రత అవగాహనపై వాగ్దానం చేయించారు.

# ఆయకట్టును స్థిరీకరించాలి

## మంత్రి ఉత్తమ్‌కు ఎంపి చామల వినతి

**హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా పరిధిలోని రంగనాయక సాగర్ రిజర్వేయర్ నుంచి డి10 కెనాల్ నుంచి జనగామ నియోజక వర్గంలోని కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి రిజర్వేయర్ డి3 కెనాల్ పరిధిలో ఉన్న ఆయకట్టును స్థిరీకరణ చేయాలని కోరుతూ భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి కోరారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల్ కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకరం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దూల్మిట్ట, చేర్యాల మండలాల పరిధిలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, ఆకునూరు, జాలపల్లి, లింగాపూర్,దూల్మిట్ట గ్రామాల పరిధిలోని సుమారు 7 వేల ఎకరాలకు రంగనాయక సాగర్ డి10 కెనాల్ కింద స్థిరీకరించాలని కోరారు. గతంలో కూడా ఆ ప్రాంత ప్రజల అవసరాల కోసం భువనగిరి ఎంపి చామల వినతిపత్రం సమర్పించగానే వెంటనే స్పందించిన మంత్రివర్యులు టెంపర్వరి జీవోను ఇచ్చే నీళ్లు వచ్చేలా చేశారు.రాబోయే ఎండాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలిసి చెరువులకు నీటిని సరఫరా చేసి సాగునీరు అందించాలని, అలాగే గతంలో ఇచ్చిన టెంపర్వరి జీవో కాకుండా పర్మినెంట్ జీవో ఇవ్వాలని మంత్రిని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. దీనివల్ల భూగర్భ జలమట్టం పెరిగి రైతులకు మేలు జరుగుతుందని అయన వివరించారు. ఈ విషయంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు ఎంపి చామల్ కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

# మాదిగ జాతిపై కాంగ్రెస్‌కు సవతితల్లి ప్రేమ

## రాజ్యసభ సీటు మాదిగలకు కేటాయించాలి

## గాంధీభవన్ ముందు ఎంఆర్‌పిఎస్ నిరసనలు

## రాహుల్‌గాంధీకి లేఖ రాసిన మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాజ్యసభ సీటు కోసం గాంధీభవన్ ముందు ఎంఆర్‌ఎస్ఐఎస్ బుధవారం నిరసన చేపట్టగా మరోవైపు ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ కాంగ్రెస్ పార్టీ మాదిగ జాతిపై చూపేది సవతితల్లి ప్రేమే కానీ తల్లి ప్రేమ కాదని గతంలో గరిష్ఠం గా ముగ్గురు మాదిగ సామాజిక వర్గం నాయకులకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ ప్రస్తుతం పార్టీలో, చట్టసభల్లో అవకాశాలు ఇవ్వకుండా చిన్న చూపు చూస్తోందని ఆరోపిస్తూ ఎఐసిసి అగ్రనేతనేత రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. లోకసభ ఎన్నికలలో ఒక్క టికెట్ కూడా మాదిగలకు ఇవ్వ లేదని విమర్శించారు. 2009లో తెలంగాణ నుంచి రాజ్యసభ లోక్ సభలో కలిపి ముగ్గురు మాదిగలు ప్రాతినిధ్యం వహించేవారని గుర్తుచేశారు. నాగర్ కర్నూల్ నుంచి మంద జగన్నాథం, వరంగల్ నుంచి సిరిసిల్ల రాజయ్య, రాజ్యసభలో నంది ఎల్లయ్య చట్టసభల్లో ఉండేవారని లేఖలో పేర్కొన్నారు. మొన్న శాసనమండలి ఎన్నికలలో ఐదు సీట్లలో ఒక్కటి మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఒక్క మాదిగ కూడా లేకపోవడం వారి పట్ల పార్టీకి ఉన్న వివక్షకు నిదర్శనమని మంద కృష్ణ విమర్శించారు. మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప, పదవుల్లో తగిన వాటా ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజికవర్గాన్ని రాజకీయంగా అణచివేస్తోందని లేఖలో ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి మాదిగలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. మాదిగలకు రాజ్యసభ సీటు కేటా యించాలని డిమాండ్ చేశారు.తెలంగాణకు చెందిన మాదిగ సామాజికవర్గ నేతకు కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా అవ కాశం కల్పించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖ రాశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా మాదిగలకు టికెట్లు ఇవ్వలేదని, ఫలితంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ నుండి మాదిగల గొంతు వినిపించే వారే లేకుండా పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యసభలో ఇప్పటికే ఒక రెడ్డికి అండగా మరో రెడ్డిని తీసుకొచ్చి పెట్టుకోవడం వల్ల కాంగ్రెస్‌కు వచ్చే లాభం ఏమి టని ప్రశ్నించారు. చట్టసభల్లో అసలే ప్రాతినిధ్యం లేని అత్యధిక జనాభా కలిగిన మాదిగ వర్గానికి రాజ్యసభ సీటు ఇవ్వాలని కోరారు




# చైనా నౌకలకు మాత్రమే హార్మూజ్ జలసంధిలో అనుమతి

## ఇతర నౌకలు ప్రయాణిస్తే మిలిటరీ చర్యలు తప్పవు.. ఇరాన్

## హార్మూజ్ నౌకలకు అమెరికా నేవీ రక్షణ: ట్రంప్

**టెహ్రాన్, మార్చి 4:** భీకరపోరులో ఇరాన్ తనకు మద్దతుగా నిలిచిన చైనాదేశపు నౌకలను పంపించేందుకుగాను హార్మూజ్ జలసందిని తెరిచింది. చైనా నౌకలు తప్ప మరే ఇతర దేశం నౌకలను కూడా హార్మోజ్ జలసంధినుంచి అనుమతించబోమని, లేనిపక్షంలో కచ్చితంగా మిలిటరీ చర్యలు ఉంటాయని అమెరికా హెచ్చరించింది. అమెరికా ఇజ్రాయెల్, ఇరాన్‌యుద్ధం ఐదోరోజుకు చేరుకున్న తరుణంలో ఇరాన్ తన మిత్రదేశాలపట్ల కొంత మెతక వైఖరితో ఉంది. చైనా చమురు నౌకలు మాత్రమే ఈ జలసందిగుండా వెళ్లేందుకు అనుమతులు ఇచ్చిందని తేలింది. బీజింగ్ ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతగా ఇరాన్ ఈచర్యలు చేపట్టింది. ఇతర అన్నిదేశాలచైనా గల్ఫ్‌దేశాలనుంచి తమ దేశీయ అవసరాలకు ఈ జలసంధి ద్వారానే చమురు రవాణాచేస్తుంది. నౌకలు ఒక్కసారిగా నిలిచిపోవడంతో చైనా దేశీయ అవసరాలకు విఘాతం కలిగింది. దీనితో చైనా దౌత్యంమేరకు ఇరాన్ ముందుకు వచ్చింది. నౌకలను మాత్రం నిషేధించింది. ఇరాన్ హెచ్చరికలను ఖాతరుచేయకపోవడంతో సుమారు 10 చమురు ట్యాంకర్లున్న నౌకలపై ఇరాన్ దాడులుచేసింది. అయితే హార్మోజ్ జలసంధిగుండా నిలిచిపోయిననౌకలకు అమెరికా నేవీ రక్షణతో ప్రయాణిస్తాయని, ఇరాన్ ప్రతిఘటనకు వస్తే భారీ స్థాయిలో ప్రతిఘటన చర్యలు కూడా ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ హెచ్చరించారు. ప్రపంచానికి చమురు స్వేచ్ఛగా రవాణా చేయాలని అమెరికా లక్ష్యంతో ఉందని, ప్రపంచంలో అమెరికా ఆర్థికంగా, రక్షణపరంగా, మిలిటరీపరంగా కూడా అతిపెద్ద దేశమని, మరిన్ని కార్యాచరణ చర్యలు బయటపడతాయని ఇరాన్‌ను హెచ్చరిస్తూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు.



# రాజ్యసభకు నితీశ్‌కుమార్!

## జాతీయ రాజకీయాల్లోకి బీహార్ సిఎం

## వారసుడికి డిప్యూటీ సిఎం

## ఒక్కసారిగా వేడెక్కిన ఎన్డీయె రాజకీయాలు

**పాట్నా, మార్చి 4:** బీహార్‌లో జెడియు, ఎన్డీయే కూటమి రాజకీయాలు ఒక్కసారిగా మలుపులు తిరిగాయి. ఎన్డీయే సీఎంగా ఉన్న నితీష్‌కుమార్ రాజీనామాచేసి రాజ్యసభకు వెళతారని అంచనాలు పెరిగిపోయాయి. ఇదే నిజమైతే బీహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బీహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. అయితే కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారన్న అంచనాలు పెరిగాయి. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బీహార్ నుంచి జేడీయూ తరఫున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. ౦ండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బీహార్‌లో చేపట్టబోయే మలిదశ సమృద్ధి యాత్ర వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.

దీంతో బీహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనుకోవడం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది. మరోపక్క నితీష్ వారుడు నిశాంత్‌కుమార్ రాజకీయాల్లో చురుకుగా ముందుకురావాలన్న కసరత్తులు మొదలయ్యాయి. రాజ్యసభకు నిశాంత్‌కుమార్ అర్హత కల వ్యక్తి అని చెపుతున్నారు. సీఎంగా ఉన్న తండ్రి రాజ్యసభకు వెళితే ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేస్తారు. ఆ సందర్భంగా బిజెపికే ఈసారి సీఎం పోస్టు దక్కుతుంది. అయితే సీఎం కుమారుడునిశాంత్‌కుమార్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారన్న ఊహాగానాలుపెరిగాయి. అయితే తండ్రి లేదా కుమారుడు రాజ్యసభకు వెళతారన్న వాదన కూడా లేకపోలేదు. జెడియు ప్రతినిధి నీరజ్‌కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులను నిర్ణయించే హక్కు బీహార్‌సీఎం, జెడియు జాతీయ అధ్యక్షుడు నితీష్‌కుమార్‌కే ఉందని స్పష్టంచేసారు.

# మధ్యప్రాచ్యంలోని భారతీయులను రప్పించేందుకు 58 విమానాలు

**న్యూఢిల్లీ, మార్చి 4:** మధ్యప్రాచ్యంలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించేందుకు భారత విమానయాన సంస్థలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. బుధవారం ఒక్కరోజే 58 ప్రత్యేక విమానాలను నడుపుతున్నట్లు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇండిగో 30 విమానాలను, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ కలిసి 23 విమానాలను నడపనున్నాయి. పశ్చిమాసియాలోని చాలా దేశాలు తమ గగనతలాన్ని మూసివేయడం లేదా కఠిన ఆంక్షలు విధించడంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు.



ఈ సంక్షోభ పరిస్థితుల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నారు. ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్ వంటి సంస్థలు దుబాయ్, ఫుజైరా వంటి నగరాల నుంచి ఈ ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నాయి. ఈ విమానాలు న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, కొచ్చి, అహ్మదాబాద్, తిరువనంతపురం విమా నాశ్రయాలకు చేరుకోనున్నాయి. ప్రస్తుతం దుబాయ్ గగనతలం పాక్షికంగా మాత్రమే తెరిచి ఉంది. పరిమిత సంఖ్యలో విమానాలకు అనుమతి నిస్తున్నారు. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థ నుంచి నిర్ధారిత బయలుదేరే సమయం గురించి సమాచారం అందిన తర్వాతే విమానాశ్రయానికి రావాలని అధికారులు ప్రయాణికులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అప్పటివరకు దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం లేదా అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లవద్దని కోరారు. మరోవైపు అబుధాబి నుంచి తమ కార్యకలాపాలను గురువారం (మార్చి 5వ తేదీ) మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఎతిహాద్ ఎయిర్‌వేస్ ప్రకటించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ముఖ్యమని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రిఫండ్‌లు, రీషెడ్యూలింగ్, ఇతర సహాయక చర్యల విషయంలో ప్రయాణికులతో పారదర్శకంగా వ్యవహరించాలని అన్ని విమానయాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్లిష్ట సమయంలో విమాన టికెట్ల ధరలు అదుపు తప్పకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రయాణికులపై అనవసర భారం పడకుండా చూస్తామని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.

# సౌదీ ఆరామ్‌కోపై ఇరాన్ మళ్లీ దాడి!

## ఎగుమతులు నిలిపివేసిన సౌదీ సంస్థ



**దుబాయి, మార్చి 4:** ఇరాన్ తన దాడుల్ని తీవ్రతరం చేసింది. ముఖ్యంగా కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియాలపై ప్రతీకారంతో విరుచుకుపడుతోంది. తాజాగా చమురు దిగ్గజ సంస్థ సౌదీ అరామ్‌కోకు చెందిన రాస్ తనురా రిఫైనరీపై దాడి చేసింది. ఈ రోజు మళ్లీ రిఫైనరీ దాడికి గురైనట్లు సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. ఈ అరామ్‌కో కాంప్లెక్స్ అతిపెద్ద దేశీయ చమురు శుద్ధి కార్మాగారాలకు నిలయంగా ఉంది. ఇది ఆ దేశ ఇంధన రంగానికి కీలకంగా ఉంది. రాస్ తనురా శుద్ధి కర్మాగారాన్ని లక్ష్యంగా చేసుకుని దాడికి ప్రయత్నించారు, ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ దాడి డ్రోన్ ద్వారా జరిగిందని, ఫలితంగా ఎటువంటి నష్టం జరగలేదని ప్రతినిధి చెప్పారు. ఇరాన్ షాహెద్ ఆత్మాహుతి డ్రోన్లతో ఇలాంటి దాడినే చేసింది. ఈ దాడి కారణంగా సౌదీ అరామ్ కో తన రాస్ తనురా రిఫైనరీని మూసేయాల్సి వచ్చింది. సౌదీ అరేబియా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతిదారుగా ఉంది. దీని చమురు క్షేత్రాలు, పెట్రోలియం మౌలిక సదుపాయాలు తూర్పు తీరంలో ఉన్నాయి. ఇవన్నీ ఇరాన్ నుంచి గల్ఫ్ వైపుగా ఉన్నాయి. ఈ వారం ప్రారంభంలో జరిగిన మొదటి డ్రోన్ దాడి తర్వాత, ఎల్‌పీజీ గ్యాస్ ఎగుమతుల్ని నిలిపేసింది. ప్రొపేన్, బ్యూటేన్ ఎగుమతిని నిలిపివేయాలనే అరామ్‌కో నిర్ణయం కొన్ని వారాల పాటు కొనసాగుతుందని కంపెనీ తెలిపింది. గల్ఫ్‌లోని తూర్పుతీరంలో ఇరాన్ దిశగా ఈ చమురుశుద్ధిమౌలికవనరుల కేంద్రాలున్నాయి. తొలిసారి దాడితోనే ఎల్‌పిజి ఎగుమతులు నిలిపివేసింది. ఈ దాడులను అధిగమించేందుకు కొన్ని ఎగుమతులను రెడ్‌సీనుంచి చేయాలనిచూస్తోంది. తమపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించినప్పటి నుంచీ ఇరాన్ అమెరికా మిత్రదేశాల్లో ఉన్న మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులుచేసింది. తదనంతరం వ్యూహం మార్చి గల్ఫ్‌దేశాల మౌలికవనరులపైనా దృష్టిపెట్టింది. ఎయిర్‌పోర్టుల పైనా దాడులుచేస్తుండటంతో గల్ఫ్‌దేశాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.

# ఈ యుద్ధాలతో రాబోయే తరాలకు తీరని శోకం

## మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 4:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. దక్షి ణ ఇరాన్‌లోని మినాబ్ పట్టణంలో ఉన్న 'షజ్రే తయ్యెబా' బాలికల ప్రాథమిక పాఠశాలపై జరిగిన మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మరణించారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా విషాదం కలిగించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల శిథిలాల కింద చిక్కుకుని మరణించిన ఆ 165 మంది బాలికల సామూహిక అంత్య క్రియలకు సంబంధించిన విడియోలు, ఫొటోలను కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం వెనుక కారణాలు ఏవైనా, ఇలాంటి మారణహోమాలు మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు రాబోయే తరాలకు కేవలం తీరని శోకాన్ని, వినాశనాన్ని మాత్రమే మిగుల్చుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

# ఖజానాకు రిజిష్ట్రేషన్ల ద్వారా రూ.1,422 కోట్లు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ఖజానాకు కాసుల పంట పండుతోంది. ప్రధానంగా స్టాంపులు, రిజస్ట్రేషన్ల విభాగం ద్వారా ప్రభుత్వ ఖజానకు ఒక్క ఫిబ్రవరి నెలలోనే 1,422.25 కోట్ల రూపాయల మేర చేరింది. ఆర్థిక శాఖ అధికారుల వెల్లడించిన వివరాల ప్రకారం గత 10 ఏళ్ల కాలంలో భారీగా ఆదాయం రావడం ఇదే తొలిసారి. గత ఏడాది అంటే 2024-25 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి నెలలో 1,212 కోట్ల రూపాయలు రాగా, ఆర్థిక సంవత్సరం చివరి నెల మార్చిలో 1,440 కోట్ల రూపాయలు సమకూరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సంలో 11 నెలల కాలానికి గాను మొత్తం 13,863.22 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చేరింది. ఈ నెలతో కలుపుకొంటే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా మొత్తం 15,500 కోట్ల రూపాయలు దాటుతుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది.

వార్త

ఇతరులలో మీరు ఎత్తి చూపే లోపాన్ని మీలో కూడా లేకుండా చేసుకోవాలి.

-టోట్టింగ్

# ధరల 'విస్ఫోటం'!

పశ్చిమాసియాలో చెలరేగిన యుద్ధజ్వాల ప్రపంచానికే విపత్తు తెచ్చిపెట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కేవలం 'అణు'మానంతోనే ఇరాన్‌పై యుద్ధానికి దిగిందన్నది తేటతెల్లమే. ఎవరూ ఓ మెట్టు దిగేందుకు సిద్ధంగా లేరు. దేశాల మధ్య పోరు ఏర్పడితే అది ఆయా దేశాల పౌరులకూ, సైన్యానికీ మరణ శాసనమేనన్న విషయం తెలియనిది కాదు. ప్రపంచ దేశాల్లో ఎన్నో దేశాలు అటు అగ్ర రాజ్యానికీ, ఎన్నో కొన్ని ఇటు ఇరాన్‌వైపు మద్దతు ప్రకటించారే తప్ప మధ్యవర్తిత్వం వహించేందుకు ముందుకొచ్చేవారే లేరు. ఇరాన్ అణ్వస్త్రాలను తయారు చేస్తోందన్న అనుమానమే అమెరికా అభ్యంతరాలకి కారణం. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకుంటే తమకు ఎప్పటికైనా నష్టమేనన్న ధోరణిలో ఇజ్రాయెల్ అమెరికాను ఎగదోసి యుద్ధం వరకు తీసుకెళ్లింది. ఇప్పుడు ఇరు దేశాల్లోనూ మంటలు మిన్నంటిపోయాయి. కాగా యుద్ధ ప్రభావం దాదాపు అన్ని దేశాలపైనా ఉంది. యుద్ధానికి ఎవరు కాలుదువ్వినా, కారణమేదైనా, దాని పర్యవసానం ఎంతో విస్తృతంగా ఉంటుంది. భారతీయ సమాజానికి ఈ యుద్ధం వల్ల పరోక్షంగా అగచాట్లు తప్పేటట్టు లేవు. గత ఏడాది పాకిస్తాన్‌తో యుద్ధాన్ని చేసినప్పుడు కూడా రాని సమస్యలు భారత్‌కు ఇప్పుడొచ్చాయి. ఇతర దేశాల మధ్య అయినా ఈ యుద్ధం వాటితో వాణిజ్య, వ్యాపార సంబంధాలు దృఢంగా ఉన్న సమయంలో వెల్లువెత్తాయి. ఇలాంటి సందర్భాల్లో ఆర్థిక స్థితిపై భారీగా ప్రభావంచూపుతుంది. ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం పశ్చిమాసియా యుద్ధ ప్రభావమున్న దేశాల్లో ఇరుక్కు పోయిన దాదాపు కోటి మంది భారతీయులపై ప్రత్యక్ష ప్రభావముంటే, భారతదేశ ప్రజలపై పరోక్ష ప్రభావం పడుతోంది. ప్రధాన సమస్య. 'ఆర్థిక' అతలాకుతలం. దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో పురోగమనంలో ఉండి లక్ష్యాలు నిర్దేశించుకున్న వేళ తాజా యుద్ధ ప్రభావాన్ని విశ్లేషించి చూసుకుంటే ఐరోపియన్ దేశాలు, అమెరికా, ఇజ్రాయెల్, తదితర దేశాలతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు ఆలస్యమయ్యే ప్రమాదముంది. ప్రస్తుతం ఆయా దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువుల రవాణా రుసుం అధికమై ధరలు బాగా పెరిగిపోతాయి. ఇండియా నుంచి ఎగుమతులకు ఆటంకాలు ఏర్పడతాయి. యుద్ధ మంటే ఏదో రెండు దేశాల కూటమి సైన్యాల మధ్య జరిగే పోరాటమనుకుంటే అవివేకం. అది మానవ సమాజాన్ని వేధించే సమస్య. కేవలం పరిష్కారం లభించే అంశంపైనే ఏర్పడిన సందేహాల చాటున మొదలైన యుద్ధం కనుక అనివార్యమే. కానీ సామ్రాజ్యవాదం మాటున ప్రేరేపితమైన వ్యవహారం కనుక ఇరు వర్గాలు సంయమనంతో వ్యవహరించకపోవడం వలన ప్రపంచం నెత్తిన ఓ పిడుగులా పరిణమించింది.

ఒకపక్క ఇరాన్ ఏవిధమైన అణ్వాయుధ పరీక్షలు తల పెట్టినట్టు లేదని రష్యా స్పష్టంగా చెప్పింది. మరోపక్క ఇరాన్ సార్వభౌమాధికారాన్ని కాపాడుతామని చైనా నిర్ద్వంద్వంగా చెప్పింది. ఇతర అణ్వాయుధ దేశాలకు సైతం ఎలాంటి అనుమానమూ లేదు. అలాంటిది ఇజ్రాయెల్, అమెరికా మాత్రమే ఆరోపణల నేపథ్యంలో యుద్ధం సాగిస్తోంది. ప్రధానంగా మధ్యప్రాచ్యంలో ఇరాన్ అధీనంలో ఉన్నహార్ముజ్ జలసంధిద్వారాప్రపంచ దేశాలకు 20 శాతం చమురు సరఫరా అవుతుంది. ఈ యుద్ధ సమయాన నిత్యం ఆ జలసంధిలో 700 వాణిజ్య నౌకలున్నాయి. అవన్నీ ఇరాన్ కనుసన్నల్లోంచి బయటికి కదలజాలవు. ఇప్పుడే జరిగింది. వాటి రక్షణకు అమెరికా ప్రత్యామ్నాయ భద్రతా ఏర్పాట్లు చేసేందుకు నడుం బిగించినా అన్నంత తేలికకాదు. ఒకపక్క విధ్వంసకరక్షిపణులు, డ్రోన్లు వంటి అత్యాధునిక ఆయుధాలతో ఉండగా వాటిని ధ్వంసం చేయవచ్చునేమో కానీ ఇరాన్ పరిధి లోంచి అమెరికా బయటికి తీసుకురాలేదు. ఆ నౌకల్నీ అక్కడే కదలనీకుండా నిలిపిపోతే ఆ సరుకు అవసరమైన దేశాలు ప్రజోపకార వినియోగ దినుసుల కోసం ఇబ్బంది పడాల్సిందే. ఈలోగా ఆయా దేశాల్లో ఉన్న వినియోగ వస్తువులు, చమురు నిల్వలు అడుగంటే అవకాశముంది. లిక్విఫైడ్ నైట్రోజన్, పెట్రోలియం, గ్యాస్ లు కూడా బ్లాక్ మార్కెట్‌లోకి తరలివెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇప్పటికే పొద్దుతిరుగుడు ధరలుతీవ్రంగా పెరిగాయి. సోమవారం రాత్రికే ఇండియాలోని ఆయిల్స్ ధరలను బాగా పెంచేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. రేపు జీతాలొచ్చాక వాటిని వివిధ అవసరాలకు సరిపెట్టుకోవడం కష్టతరమే. ఇంధన ఖర్చులు పెరిగి వాహనసౌకర్యాలన్నిటిపైనా ధరలు పెరుగుతాయి. సరుకు రవాణాకు అధిక వ్యయమౌతుంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వాణిజ్యవస్తువుల రవాణా ఖర్చు పెరిగిపోయి టోటల్‌ ధరలు కూడా సామాన్య జనం తట్టుకో లేనంతగా తయారవుతాయి. ఈయుద్ధ పర్యవసానంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెనుమార్పులు వస్తాయి. జీవనవ్యయం పెరుగుతుంది. భారతీయ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ఈ యుద్ధంతో ద్రవ్యోల్బణం, వాణిజ్యలోటు మళ్లుతుంటాయి. దేశంలో పెట్టుబడుల వాతావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. గ్లోబల్ సౌత్ విదేశీ విధానాలపై, ఆయా దేశాల మధ్య వాణిజ్య ఒడంబడికల మీదప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరిగితే భారతదేశంపై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు అంటారు. కొన్ని రంగాల్లో మళ్లీ ఇప్పట్లో కోలుకోలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. యుద్ధం ఆగినా భారతీయ వినియోగదారుల మీద పడిన దెబ్బను తేరుకోవడం ఇప్పట్లో జరిగే పనికాదు.

ఎప్పుడు గొప్పగా చెప్పుకోవాలో, ఎప్పుడు చెప్పకూడదో తెలిసున్న కళనే చాతుర్యం అంటారు.

ఆడిసన్

డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది.

మహాత్మాగాంధీ

# శ్రమ ఆధారిత వేతనం అవసరం!

**మెరుగైన జీవన స్థిరత్వం కావాలని ఉద్యోగంలో చేరేవారు కొందరు. వేతనమనే వలయంలో దాని పరిధి దాటకుండా జీవనం వెళ్లదీస్తూ వస్తున్నారు. అందుకే మేలైన అభ్యర్థుల శ్రమకు తగ్గ ప్రతిఫలం ఆశించే హక్కు ఉంది. వేతన సవరణ ఉద్యోగుల హక్కుగా భావిస్తు న్నారు. ఆర్థిక పరిమితిని బట్టి పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ప్రజల, రాష్ట్రాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రభుత్వంపై ప్రజలతోపాటు ఉద్యోగుల హక్కులను కాపాడే బాధ్యత ఉంది. ప్రభుత్వం, ఉద్యోగులు, ప్రజల పరస్పర సహకారంతోనే రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుంది. రాష్ట్రాల ప్రగతే దేశా ప్రగతి.**

బైరబోయిన వెంకటేశ్వర్లు

ప్రభుత్వ ఉద్యోగ సాకారం ఒక కళ. ప్రభుత్వ ఉద్యోగం ప్రజా సేవ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి ప్రభుత్వ ఉద్యోగులు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సవ్యంగా ప్రజలకు చేరవేయడం అలాగే ప్రభుత్వ సేవలను నిర్వహించడం ప్రభుత్వ ఉద్యోగుల విధి. దీనికి ప్రభుత్వం ప్రభుత్వ ఖజానా నుండి వారికి వేతనం ఇస్తుంది. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ఆరునెలలకు ఒకసారికరువు భత్యం ప్రతిఏడాదికి వార్షిక ఇంక్రిమెంట్ ఉద్యోగులకు అందిస్తుంది. వీటితో పాటు పెరుగుతున్న జీవన వ్యయం ధరల పెరుగుదల ద్రవ్యోల్బణం దృష్టిలో ఉంచుకొని ఉద్యోగుల కొనుగోలు సామర్థ్యం పెంచి ఆర్థిక స్థితి మెరుగుపర్చడానికి ప్రతి 5 లేదా 10సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేస్తారు. ప్రస్తుతం రాష్ట్రం దాదాపు 6000 కోట్లు ప్రతినెల వేతన రూపంలో ఉద్యోగులకు,విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ రూపంలో చెల్లిస్తుంది. ఇటీవల విద్యుత్ శాఖలోని సీనియర్ స్వీపరుకు రెండు లక్షల జీతం అలాగే చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారికి 7లక్షల వరకు జీతం ఉందని16వ ఆర్థిక సంఘం సమావేశంలో జీత భత్యాలపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శివర్యులు చేసిన వాక్యలు దేశమంతటా అన్ని సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారుతుంది. వాస్తవానికివిద్యుత్ శాఖలో ప్రతి నాలుగు ఏళ్లకు ఒకసారి వేతన సవరణ చేస్తారు. అందరూ ఉద్యోగులతో పోలిస్తే విద్యుత్ ఉద్యోగులవిధి నిర్వహణ శైలి భిన్నం. ప్రస్తుత ఆధునిక యుగంలో మనిషి విద్యుత్ లేకుండా ఒక నిమిషం కూడా ఉండలేని పరిస్థితి. మనిషి జీవనంలో సాధారణం నుండి అత్యవసరం వరకు విద్యుత్ ఆధారిత ఉపకరణాలు భాగమయ్యాయి. ప్రభుత్వంలోని అన్ని శాఖల సేవలు రోజు ప్రతి ఇంటిని ప్రతి రంగాన్ని అవసరం ఉంటుందో లేదో కానీ విద్యుత్ సేవలు మాత్రం అందరికీ అవసరం. నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఇలా గృహాల నుండి మొదలుకొని వ్యవసాయ వాణిజ్య పరిశ్రమలలో అన్ని రంగాలకునిరంతర నాణ్యమైన విద్యుత్ను అందిస్తున్నారు. వీరి విధి నిర్వహణ మొత్తం కంటికి కనిపించని శక్తితో పయనం బ్రతుకంతా దిన దిన గండం. చిన్న ఏమరపాటు సైతం ప్రాణాలను బలితీసుకుంటుంది. జోరువానలోనైన ఎముకలు కొరికే చలిలోనైన మండుటెండల్లోనైన అంతరాయం కలుగకుండా విధినిర్వహణ చేయాల్సిందే. ప్రతి వర్షాకాలం తుఫానులతో వరదలు సంభవించినపుడు, వరదలకు ఎదురెళ్లి నడి చెరువులోఉన్న స్తంభాలను సైతం మరమత్తులు చేసి విద్యుత్ పునరుద్ధించిన సంఘటనలు చూసే ఉంటాం. విద్యుత్ ఉద్యోగుల పని స్వభావం వేరు కష్టం వేరు. కార్మికులది చెమట కష్టం ఐతే అధికారులది మెదడు కష్టం. అందుకే విద్యుత్ శాఖను అన్ని శాఖలతో పోల్చి చూడొద్దు అంటారు ఉద్యోగులు. తెలంగాణ అవతరించిన తొలినాళ్ళలో పీక్‌హవర్స్‌లో 14.3శాతం సాధారణ సమయంలో6.2 శాతం విద్యుత్ కొరత ఉండేది. దిన దిన అభివృద్ధి చెందుతూ ఉపకేంద్రాలను, అధిక ఓల్టేజ్ లైన్లను విస్తరిస్తూ ప్రభుత్వ సహకారంతో సమృద్ధిగలరాష్ట్రంగా మార్చారు. గత పదిసంవత్సరాలలో ఉపకేంద్రాలు లైన్ల సామర్థ్యం రెట్టింపు అయింది.అలాగే విద్యుత్ ఉత్పత్తి పంపిణీ సంస్థల్లో సామర్థ్యం రెట్టింపు అయింది. ఇదే నిష్పత్తిలో



ఉద్యోగుల సంఖ్య పెరిగిందా అంటే లేదనే చెప్పాలి. ప్రతి ఏడాది పదవి విరమణ పొందే వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. కొత్త నియామకాలు చేయడం లేదు. విద్యుత్ సరఫరా సంస్థలో 2018 నుండి సంస్థకు మూల స్తంభాలైన ఏఈల నియామకం జరగలేదు.విద్యుత్ సంస్థల సామర్థ్యం పెరుగుతుండగా ఉద్యోగుల సంఖ్య మాత్రం తగ్గుతూ వస్తుంది. దీనిని బట్టి అర్థం అవుతుంది ఉద్యోగులపై పని భారం ఎలా ఉంది అనేది. ఇంతటి పని భారం మోస్తూ కార్మికులు అధికారుల శ్రమ సృష్టించే సంపదే రాష్ట్రంలో నిరంతర విద్యుత్ ప్రసరణకు కారణం. కానీ రాష్ట్ర అత్యున్నత స్థాయిలో ఉన్న ముఖ్య కార్యదర్శి వర్యులు ఉద్యోగుల జీతాలపై చేసిన వాక్యలైతే యాదృచ్ఛికమై ఉండకపోవచ్చని ఎందుకంటే వచ్చే ఏప్రిల్ ఒకటి నుండి విద్యుత్ ఉద్యోగులకు కొత్త వేతన సవరణ అమలు చేయాల్సి ఉందని ఈ నేపథ్యంలోనే వేతనాలపై వాక్యలు చేశారని విద్యుత్ ఉద్యోగుల్లో చర్చ సాగుతోంది. గత ప్రభుత్వం పదవి విరమణ వయసును మూడు సంవత్సరాలు పెంచింది. ఈమూడు సంవత్సరాలలో ఆరు కరవు భత్యాలు మూడు వార్షిక ఇంక్రిమెంట్లు పొందుతారు. అవకాశం ఉంటే పదోన్నతి కూడా వస్తుంది. ఇంకా కలసి వస్తే వేతన సవరణ పొందే అవకాశం ఉంది. ఇప్పుడు తెరమీదికి వచ్చిన పదవి విరమణకు దగ్గర్లో ఉండే చీఫ్ ఇంజనీర్త స్థాయి అధికారి 7లక్షల జీతంలో పైమార్గాల ద్వారా పెరిగిన జీతానికి కారణం ఉద్యోగులా లేక ప్రభుత్వ విధానాలా అనేది ఆలోచన చేయాలి. అలాగే పదుల సంఖ్యలో ఉండే ఉద్యోగుల జీతాలను నొక్కి చెబుతూ వేలా సంఖ్యలో ఉన్న చిన్నపాటి ఉద్యోగులు ఆర్టీసియన్ల ఆర్థిక స్థితిని మరుస్తున్నారని ఉద్యోగులు భావిస్తున్నారు. కానీ సమాజంలో ప్రతి అంశాన్ని అందరు ఒకేలా చూడరు. కొందరు ఒక కోణంలో చూస్తే మరికొందరు మరో కోణంలో చూసేవారున్నారు. ప్రజా పన్నుల నుండి వచ్చిన ఆదాయం రోడ్లు, కాలువలు, విద్య,వైద్యం, మౌలిక వసతుల నిర్మాణానికి ఖర్చు పెట్టాలి. కానీ ప్రస్తుత రాష్ట్ర ఆర్థికపరిస్థితి చూస్తే ఒకవంతు జీతాలకు ఇంకొక వంతు అప్పుల వడ్డీ చెల్లింపు మరొక వంతు పథకాల నిర్వహణ ఇలా ప్రజలనుండి వివిధ పన్నుల రూపంలో వచ్చిన ఆదాయం మొత్తం ఖర్చు అవడంతో పెరుగుతున్న వేతనాలు రాష్ట్రానికి ఆర్థిక భారం అని అలాగే ప్రభుత్వ, ప్రభుత్వ రంగ ఉద్యోగుల వేతనాలురాష్ట్ర ఆయా సంస్థల ఆర్థిక స్థితికి అనుసంధించాలని, రాష్ట్రంలో సగటు మనిషి ఆదాయానికి ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయానికి భారీ వ్యత్యాసం ఉండకూడదని, వేతన ఆధారిత పని చేయకున్నా, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన, సమయ పాలన పాటించక పనివేళలు వృధా చేసిన, వ్యక్తిగత దురాలోచనలతో అవినీతికి పాల్పడే వారు పరోక్షంగా ప్రజాదోపిడీ చేస్తున్నవారేనని విమర్శించే వారు ఉన్నారు. అలాగే ఉద్యోగుల వేతన రూపంలో వచ్చే ప్రతి రూపాయిలో పెద్దోల్లతో పాటు పేదోల్ల కష్టం కూడా ఉంటుందని అది వృధా కాకూడదని విశ్లేషించే వారున్నారు. వాస్తవానికి ఉద్యోగ బంధనం లేకుండా ఉద్యోగులు తమ సొంత మేలు కోసం పాటుపడితే వారు అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంటుంది. వ్యక్తిగతంగా ప్రాముఖ్యత సంపాదించుకోగలరు. ఎందుకంటే లక్షల మంది అభ్యర్థులతో పోటీ పడి వడపోసిన తరువాత పదుల సంఖ్యలో నియామకమవుతున్నారు. తమ వ్యక్తిగత మేలు కోసం కాకుండా ప్రజల మేలు కోసం ప్రజా సేవగా కొందరు భావిస్తే, ప్రభుత్వ ఉద్యోగం సమాజంలో గౌరవంగా భావించేవారు మరికొందరు. మెరుగైన జీవన స్థిరత్వం కావాలని ఉద్యోగంలో చేరేవారు కొందరు. వేతనమనే వలయంలో దాని పరిధి దాటకుండా జీవనం వెళ్లదీస్తూ వస్తున్నారు. అందుకే మేలైన అభ్యర్థుల శ్రమకు తగ్గ ప్రతిఫలం ఆశించే హక్కు ఉంది. వేతన సవరణ ఉద్యోగుల హక్కుగా భావిస్తున్నారు. ఆర్థిక పరిమితిని బట్టి పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ప్రజల, రాష్ట్రాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రభుత్వంపై ప్రజలతో పాటు ఉద్యోగుల హక్కులను కాపాడే బాధ్యత ఉంది. ప్రభుత్వం, ఉద్యోగులు, ప్రజల పరస్పర సహకారంతోనే రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుంది. రాష్ట్రాల ప్రగతే దేశా ప్రగతి. •

# ప్రజల ఓటు విలువ కోల్పోతుందా?

తిప్పర్తి శ్రీనివాస్

ప్రజాస్వామ్యం అనే వ్యవస్థ ప్రజల చైతన్యంపై, స్వతంత్ర ఆలోచనలపై, బాధ్యతాయుత నాయకత్వంపైఆధారపడి ఉంటుంది. కానీ కాలక్రమేణా రాజకీయ వ్యవస్థలో కొన్ని వికృత రూపాలు పుట్టుకొస్తాయి.వాటిలో ఒకటి ప్రాక్సీ రాజకీయాలు లేదా ప్రతినిధి వెనుక మరొకరి అసలుఆధిపత్యం. ఈ విధానం బహిరంగంగా కనిపించేది ఒక నాయకుడు, కానీ నిర్ణయాలు తీసుకునేది మరొకరు. ప్రజల ముందు నిలబడు వ్యక్తి ఒకరైతే, అసలు శక్తి కేంద్రం మరొకచోట ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ప్రాక్సీ రాజకీయాల భావన కొత్తది కాదు. స్థానిక సంస్థల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయివరకు వివిధ రూపాల్లో ఇది కనిపిస్తుంది. ఒక వ్యక్తి అధికారంలో ఉన్నప్పటికీ, అసలు నిర్ణయాధికారం అతని కుటుంబ సభ్యుడు, వ్యాపార భాగస్వామి, లేదా గోప్యంగా ప్రభావం చూపే వర్గం చేతుల్లో ఉండటం ఈ రాజకీయాల లక్షణం. ప్రజలు ఓటు వేయడం ఒకరికి, కానీ పాలన చేయడం మరొకరైతే అది ప్రజాస్వామ్య ఆత్మకు విరుద్ధం. ఇటీవలి కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పెరిగాయి. ఇది సమాన అవకాశాల దిశగా ఒక శుభపరిణామం.అయితే కొన్నిచోట్ల ఈ అవకాశాన్ని నిజమైన సాధికారతకు కాకుండా, ప్రాక్సీ రాజకీయాలకు వేదికగా మార్చడం బాధాకరం. మహిళ పేరుతో గెలిచి, పాలనను భర్త లేదా కుటుంబ సభ్యుడు నిర్వహించడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. ఇది మహిళా సాధికారతకు విరుద్ధంగా ఉండటమే కాకుండా, ఓటర్ల నమ్మకాన్ని కూడా దెబ్బతీస్తుంది. ప్రాక్సీ రాజకీయాలు ఎందుకు పెరుగుతున్నాయి? దీనికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటిగా, అధికారాన్ని వదులుకోవాలనే మనస్తత్వం కొందరిలో లేకపోవడం. రెండవది, రాజకీయాల్లో కుటుంబ ప్రభావం అధికంగా ఉండటం.మూడవది, పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం బలహీనంగా ఉండటం.

నాయకత్వ మార్పు సహజ ప్రక్రియగా కాకుండా,నియంత్రణ కోల్పోతామనే భయంతో కొందరుప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా అధికారాన్ని కొనసాగించాలనుకుంటారు. ఈ ధోరణి సమాజంలో ఆరోగ్యకరమైన రాజకీయ సంస్కృతికి విఘాతం కలిగిస్తుంది. ప్రాక్సీ రాజకీయాల వల్ల కలిగే నష్టాలు స్పష్టంగా కనిపించకపోయినా, దీర్ఘకాలంలో తీవ్రమైన ప్రభావం చూపుతాయి. మొదటగా, బాధ్యతా రాహిత్యం పెరుగుతుంది. అధికారంలో ఉన్నవారు నిర్ణయాలు తీసుకోకపోతే, లేదా తీసుకున్నా వాటికి బాధ్యత వహించకపోతే, పరిపాలనలో పారదర్శకత తగ్గిపోతుంది. రెండవది, ప్రజలలో రాజకీయాలపై నమ్మకం తగ్గుతుంది. ఓటు వేసిన వ్యక్తి నిర్ణయాలు తీసుకోకపోతే, ప్రజాస్వామ్య ప్రక్రియ అర్థహీనమవుతుంది. మూడవది, నైపుణ్యం, సామర్థ్యం కంటే సంబంధాలు ముఖ్యమవుతాయి. ఇది ప్రతిభావంతుల ప్రవేశానికి అడ్డంకిగా మారుతుంది.ప్రాక్సీ రాజకీయాలు కేవలం అధికార నిర్వహణకే పరిమితం కావు. విధానాల రూపకల్పన, కాంట్రాక్టుల కేటాయింపు, పరిపాలనా నిర్ణయాలన్నింటిపై కూడా పరోక్ష ప్రభావం చూపుతాయి. ప్రజల ముందు జవాబుదారీతనం లేని శక్తి కేంద్రాలు ఏర్పడటం ప్రజాస్వామ్యానికి ముప్పు. ఇవి పారదర్శకతను తగ్గించి, అవినీతి అవకాశాలను పెంచుతాయి. అయితే ఈ పరిస్థితిని పూర్తిగా నిరాశాజనకంగా చూడాల్సిన అవసరం లేదు. ప్రజల చైతన్యం పెరుగుతున్న కొద్దీ ప్రాక్సీ రాజకీయాలకు వ్యతిరేకంగా స్పందన కూడా పెరుగుతోంది. సామాజిక మాధ్యమాలు, పౌర సమాజ సంస్థలు, స్వతంత్ర మీడియా వంటి వేదికలు పరోక్ష ఆధిపత్యాలను వెలుగులోకి తీసుకొస్తున్నాయి.ప్రజలు ప్రశ్నించడం ప్రారంభించినప్పుడు ప్రాక్సీ రాజకీయాలకు స్థలం తగ్గుతుంది. ఈ సమస్యకు పరిష్కారం కోసం కొన్ని చర్యలు అవసరం. మొదటిగా, రాజకీయ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి. నాయకత్వ ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. రెండవది, ఎన్నికైన ప్రతినిధుల బాధ్యతను స్పష్టంగా నిర్దేశించే చట్టపరమైన వ్యవస్థ అవసరం. నిర్ణయాధికారం ఎవరిదో స్పష్టంగా ఉండాలి. మూడవది, రాజకీయ విద్యను ప్రోత్సహించాలి. ఓటర్లకు తమ హక్కులు, బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెరగాలి. మహిళలు, యువత, వెనుకబడిన వర్గాలు రాజకీయాల్లో నిజమైన భాగస్వాములుగా ఎదగాలంటే, వారికి స్వతంత్రంగా పనిచేసే అవకాశాలు కల్పించాలి.వారిని కేవలం పేరుకే నాయకులుగా ఉంచి, అసలు నిర్ణయాలు ఇతరులు తీసుకునే విధానం కొనసాగితే సమాజంలో అసమానతలు మరింత బలపడతాయి. నిజమైన సాధికారత అంటే స్వతంత్ర ఆలోచన, నిర్ణయ స్వేచ్ఛ, జవాబుదారీతనం. ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేసే ప్రక్రియ కాదు; అది ప్రజల పాల్గొనిక, పారదర్శకత, సమాన అవకాశాల సమ్మేళనం. ప్రాక్సీ రాజకీయాలు ఈ విలువలను క్రమంగా క్షీణింపజేస్తాయి. అందువల్ల ప్రజలు, రాజకీయనాయకులు, పౌర సమాజం కలిసి ఈ ధోరణిని ప్రశ్నించాలి.అధికారాన్ని పరోక్షంగా వినియోగించే సంస్కృతి బలపడితే, ప్రజాస్వామ్యం రూపంలో మాత్రమే మిగిలి, ఆత్మను కోల్పోయే ప్రమాదం ఉంది. ముగింపుగా చెప్పాలంటే, ప్రాక్సీ రాజకీయాలు తాత్కాలికంగా కొందరికి అనుకూలంగా కనిపించవచ్చు.కానీ దీర్ఘకాలంలో అవి వ్యవస్థనుబలహీనపరుస్తాయి. ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసేది స్వతంత్ర నాయ కత్వం, పారదర్శక పాలన,ప్రజల నమ్మకం. ఆ నమ్మకాన్ని కాపాడుకోవాలంటే ప్రాక్సీ రాజకీయాలకు తావు లేకుండా, నిజమైన ప్రజాప్రతినిధులు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ప్రజల ఓటు విలువను గౌరవించడం ప్రతిరాజకీయ వ్యవస్థ ధర్మం.అదే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేమార్గం. •

# ప్రజావాక్కు

### చట్టానికి ఎవరూ అతీతుల కారు

**టెలిఫోను** ట్యాపింగ్ కేసులో బి.ఆర్.ఎస్ నాయకులని సిట్ అధికారులు విచారించి ప్రశ్నించారు.దీంతో బిఆర్ఎస్ నాయకులు చాలా పెద్ద గొడవ చేసారు. జోలికి వస్తారా! మా నాయకుడిని విచారణ పేరుతో వేధిస్తారా? అంటూ సిట్ అధికారులపై రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు ఆందోళనలు, నిరసనలతో హోరెత్తించారు. అయితే ఒక్క బిఆర్ఎస్ నాయకులనే కాదు తప్పు చేశారని ఫిర్యాదులు అందితే ఇడి, సిబిఐ,సిట్, అధికారులు ఎవరినైనా విచారిస్తారు. ఇలాంటి విచారణలు ఏ ఒక్కరి విషయంలోనో జరిగేవి కావు. గతంలో అవినీతి కేసుల్లో కాంగ్రెస్ అగ్ర నాయకులని ఇతర పార్టీలకి చెందిన జాతీయ నాయకులని ఇలానే విచారించారు.

- రాశి, హైదరాబాద్

### సైబర్ నేరాలను అరికట్టాలి

ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ప్రజలు తమకష్టార్జితాన్ని పొదుపు రూపంలో దాచుకుంటారు. అయితే సైబర్ నేరగాళ్లు ప్రజలకుతెలియకుండానే ఈసొమ్మును దొంగిలిస్తున్నారు. ఇలాంటి మోసాలకు గురైన బాధితులు పోలీసులకు, బ్యాంకులకు, సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదులు చేసినా అవి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటం ఆందోళన కలిగించే విషయం.బ్యాంకులు తమ నిస్సహాయతను వ్యక్తం చేస్తూ, పోగొట్టుకున్న లేదా స్తంభింపజేసిన సొమ్మును తిరిగిపొందడం కేవలంసైబర్ సెక్యూరిటీ సిబ్బంది ద్వారానే సాధ్యమని చెబుతున్నాయి. దీనివల్ల సామాన్య ప్రజలు తమ సొంత డబ్బు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

-కె.రామారావు, నల్గొండ

### మంచి, చెడు

**పచ్చటి** పంట పొలాల మధ్య మనికి ఎన్నోరకాలుగా ఉపయోగపడే మొక్కలమధ్యనే కొన్నికలుపు మొక్కలు కూడా పెరుగుతుంటాయి. పవిత్రమైన తులసివనంలో గంజాయి మొక్కలు ఉంటుంటాయి అలాగని పంటపొలాలను నాశనం చేయకూడదు.తలుసివనాన్ని కాల్చేయకూడదు. కలుపు గంజాయి మొక్కలను పీకి పారేయాలి. అలాగే కొన్ని సంస్థల్లో కార్యాలయాల్లో ఆకతాయిలు. అవినీతి పరులు ఉంటారు. ఇఆంటి వారి మూలంగా ఆ సంస్థ మొత్తానికి చెడ్డపేరు వస్తుంది. అలాంటి వారిని ఏరిపారేయాలి.

- మిథునం, హైదరాబాద్

### నేతల్లో మార్పు రావాలి

**ముఖ్యమంత్రిగా** రేవంత్‌రెడ్డి పగ్గాలు చేపట్టాక తెలంగాణ అభివృద్ధి ఆగిపోయిందని, సంక్షేమ పథకాల అమలు జరగడం లేదని ముఖ్యమంత్రి అసలు పనిచేయడం లేదని తరచు విమర్శలు చేయడమేకాక ఎక్కడైనా అగ్ని ప్రమాదామో మరోటో జరిగితే దాన్ని ముఖ్యమంత్రి చేయించారంటూ మతిస్థితిమితం లేని వారు మానసిక బలహీనులు ఆత్మహత్య చేసుకుని చనిపోతే అందుకు కారణంరేవంత్‌రెడ్డి అంటారు.రౌడీలు రోడ్డుమీద కొట్టుకున్నా దానికీ ముఖ్యమంత్రే కారణం అంటారు.ఈ విధంగా రాష్ట్రంలో ఏమూల ఏ దుర్ఘటన జరిగినా దానికి బాధ్యుడు సిఎం అంటూ ప్రతీదాన్ని ముఖ్యమంత్రి మీదకి నెట్టేస్తున్నారు. ఇది సమంజసమా?

- శాస్త్రి, హైదరాబాద్

### నిరంతర భద్రతా సూచనలు అందించాలి

**పశ్చిమ** ఆసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలు యుద్ధ మేఘాలను కురిపిస్తున్నాయి. ఈ ఘర్షణలు కేవలం ఆ రెండు దేశాలకే పరిమితం కాకుండా, గల్ఫ్ ప్రాంతంలోని భద్రతను అస్థిరపరుస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి కోసం అక్కడ నివసిస్తున్న సుమారు ఎనిమిది మిలియన్ల భారతీయుల జీవితాలు ఇప్పుడు అనిశ్చితిలో పడ్డాయి. కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాల నుండి వెళ్ళిన అనేక కుటుంబాల ఆర్థిక ఆధారం ఈ ప్రాంతంపైనే ఆధారపడి ఉండటంతో, యుద్ధ భయం వారిని తీవ్రఆందోళనకు గురిచేస్తోంది. విమాన మార్గాల మూసివేత, ఆహార కొరత మరియు వేతనాలు నిలిచిపోవడం వంటి సమస్యలు వలన కార్మికులకు ప్రధాన సవాళ్లుగా మారాయి. భారత రాయబార కార్యాలయాలు 24 గంటల నియంత్రణ గదులను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో ఉన్న కార్మికులకు నిరంతరం భద్రతా సూచనలు అందించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పండ్ల పెంపకం చేపట్టాలి

**తెలంగాణలో** పెరిగిన నీటి వసతులు వల్ల తేమకూడా పెరిగింది. దాని వల్ల కొబ్బరి లాంటి తోటలు కూడా పెరిగే అవకాశం ఉండడంతో తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయాలి. ఉపాధి హామీ ప్లానింగ్ చేసేటప్పుడు పండ్ల తోటల పెంపకాన్ని ఒక ప్రాధాన్యాన్ని ఇవ్వాలి. గేట్ల వెంబడి నాటితే రైతులకు ఏ నష్టం కూడా వాటిల్లదు. అందుకని తెలంగాణలో పండ్ల పెంపకం చేపట్టడం వల్ల ఎటువంటి నష్టం ఉండదు.

- భారత అవినాష్, జనగామ

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# కృత్రిమ మేధతో లాభాల పంట!

మేకల కృష్ణ

మానవ జీవితంలోని ఎన్నో అంశాల్లోకి వచ్చిన కృత్రిమ మేధ పరిశ్రమల నుంచి వైద్యరంగం వరకు ప్రతి రంగంలో మార్పు తీసుకొస్తోంది. ఈ నూతన సాంకేతిక శక్తి ఇప్పుడు వ్యవసాయాన్ని కొత్త దిశగా నడిపిస్తోంది. భవిష్యత్ సాగు వాతావరణ అంచనాలపై ఆధారపడే సంప్రదాయ విధానాన్ని దాటి, సమాచార ఆధారిత నిర్ణయాల దిశగా పయనిస్తోంది. రైతు చేతిలోని గొడ్డలి, గొయ్యి పక్కనే ఇప్పుడు డేటా విశ్లేషణ, ఉపగ్రహ చిత్రాలు, నేల సెన్సర్లు చోటు దక్కించుకుంటున్నాయి. భారతదేశంలో వ్యవసాయం కేవలం వృత్తి కాదు. ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం. దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలు నేరుగా లేదా పరోక్షంగా ఈ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అయినప్పటికీ, వాతావరణ మార్పులు, నీటి కొరత, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, మార్కెట్ ధరల అస్థిరత రైతును అనిశ్చిత భవిష్యత్తు వైపు నెడుతున్నాయి. ఈ సవాళ్ల మధ్య కృత్రిమ మేధ రైతుకు భరోసా కలిగించే శక్తిగా అవతరిస్తోంది. ఆధునిక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. వ్యవసాయ ఉత్పాదకతలో సగానికి పైగా ప్రభావం నేల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుందని. అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థఅధ్యయనాల ప్రకారం సమతుల్య పోషకాల వినియోగం ద్వారా 20నుంచి 35 శాతం వరకు దిగుబడి పెరుగుదల సాధ్యమవుతుందని వెల్లడైంది. కృత్రిమ మేధ ఆధారిత వ్యవస్థలు నేల, తేమ, ఆమ్లత్వం, నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి మూలకాలను విశ్లేషించి పంటకు సరైన సిఫార్సులు ఇస్తాయి. అవసరమైన ఎరువులను మాత్రమే సూచించడంవల్ల ఖర్చు తగ్గడమే కాకుండా నేల దెబ్బతినే ప్రమాదం కూడా తగ్గుతుంది. దీర్ఘకాలికంగా ఇది సుస్థిర సాగుకు దారి తీస్తుంది. ఇటీవలి సంవత్సరాల్లో వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. భారత వాతావరణ పరిశోధనా సంస్థల అధ్యయనాల ప్రకారం గత రెండు దశాబ్దాల్లో అనిశ్చిత వర్షపాతం ఘటనలు గణనీయంగా పెరిగాయి. ఉపగ్రహ చిత్రాలు, చారిత్రక వాతావరణ గణాంకాలు, ప్రస్తుత ఉష్ణోగ్రత నమూనాలను విశ్లేషించే కృత్రిమ మేధ పద్ధతులు 80నుంచి 90 శాతం వరకు ఖచ్చితత్వంతో స్వల్పకాలిక అంచనాలు ఇవ్వగలవని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముందస్తుహెచ్చరికలతో రైతు పంటను రక్షించుకోవచ్చు. విపత్తుల తర్వాత నష్టాన్ని అంచనా వేయడంలో కూడా ఈ సాంకేతికత ప్రభుత్వాలకు సహకరిస్తోంది. నీటి యాజమాన్యంలో ఇజ్రాయిల్



ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అక్కడ తేమ సెన్సర్లు, నియంత్రిత నీటి సరఫరా విధానాలు నీటి వినియోగాన్ని 40శాతం వరకు తగ్గించాయి. భారతదేశంలో కూడా తక్కువ ఖర్చుతో పనిచేసే సెన్సర్లు నేల తేమను కొలిచి అవసరమైనప్పుడు మాత్రమే నీరు అందించే విధంగా పనిచేస్తున్నాయి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల పరిశోధనల ప్రకారం ఇలాంటి సాంకేతిక పద్ధతులు నీటి వినియోగాన్ని 25నుంచి 30శాతం వరకు తగ్గించగలవు. ఇది నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే దిశగా కీలకఅడుగు.చిత్ర విశ్లేషణ ఆధారంగా పనిచేసే కృత్రిమ మేధ పద్ధతులు మొక్కల ఆకుల రంగు, ఆకృతి మార్పులను గుర్తించి తెగుళ్లను ముందుగానే గుర్తించగలవు. అంతర్జాతీయ పరిశోధనలు తెలిపినదేమిటంటే, ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించడం వల్ల 30 నుంచి 50 శాతం వరకు నష్టం తగ్గించవచ్చని. రసాయనాల వినియోగం నియంత్రితంగా ఉండడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. నేల సూక్ష్మజీవాల సమతుల్యత కాపాడబడుతుంది. రైతు ఖర్చు కూడా తగ్గుతుంది. పంటకు సరైనధర లభించకపోవడం రైతు ప్రధాన సమస్య. గణాంక విశ్లేషణ ఆధారంగా పనిచేసే కృత్రిమ మేధ పద్ధతులు గిరాకీ, సరఫరా, అంతర్జాతీయ ధోరణులను విశ్లేషించి ధరల అంచనాలు ఇస్తున్నాయి. యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, చైనా వంటి దేశాల్లో రైతులు ఈ సమాచారాన్ని ఆధారంగా తీసుకుని సాగు నిర్ణయాలు తీసుకుంటున్నారు. భారతదేశంలో మైక్రోసాఫ్ట్, యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ సంయుక్తంగా నిర్వహించిన రిసెర్చ్‌లో మహారాష్ట్రలోని బారామతిలో చెరకు దిగుబడి గణనీయంగా పెరిగినట్లు వెల్లడైంది. ఇది సాంకేతికత సరైన విధంగా అమలుచేస్తే లాభాలు ఎలా సాధ్యమవుతాయో చూపిస్తుంది. సాంకేతికతను రైతు గడపకు చేర్చడం ప్రభుత్వ బాధ్యత. శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, సబ్సిడీలు అవసరం. సుస్థిర సాగు కోసం జాతీయ కార్యక్రమం, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు పునాది వేశాయి. కానీ వీటిని గ్రామ స్థాయిలో అమలు చేయడంలో మరింత వేగం అవసరం. ఏఐ వ్యవస్థల భద్రతా అంశాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. రైతు డేటా రక్షణ,సమాచార భద్రత వంటి అంశాలు కీలకం.సరైన విధానాలు రూపొందిస్తేనే ఈ మార్పు సుస్థిరంగా నిలుస్తుంది. కృత్రిమ మేధ వ్యవసాయానికి కేవలం ఒక సాంకేతిక సాధనం మాత్రమే కాదు రైతు భవిష్యత్తుకు భరోసా.పెట్టుబడి తగ్గి, దిగుబడి పెరిగి, ఆదాయం స్థిరపడే మార్గం ఇది. ప్రకృతి అనిశ్చితిని ఎదుర్కొనే శక్తి రైతుకు లభిస్తుంది. భారత వ్యవసాయం సమాచార ఆధారిత దిశగా అడుగులు వేస్తేనే దేశ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది పడుతుంది. కృత్రిమ మేధతో సమృద్ధమైన భారత వ్యవసాయం. ఇది కలకాదు, కార్యరూపం దాల్చాల్సిన అవసరం. లాభాలు పండించే కృత్రిమ మేధ అన్నదాతకు ఆదాయ భరోసా, దేశానికి స్థిరాభివృద్ధి దిశ. •

# అమెరికా ఆయుధ సంపద ఆవిరి!



**మరో 10 రోజులు దాడులు కొనసాగితే ఆయుధ కొరత అనివార్యం**

**ఇరాన్‌తో పోరుకోసం క్షిపణుల సంఖ్యభారీగా పెంచిన అమెరికా**

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం రోజురోజుకూ ముదురుతోంది. యుద్ధం కొనసాగుతున్న ఈ పరిస్థితుల్లో పెంటగాన్ నుంచి వచ్చిన హెచ్చరిక చర్చనీయాంశంగా మారింది. అమెరికా వద్ద రోజురోజుకూ క్షిపణి నిల్వలు తగ్గిపోతున్నట్లు పెంటగాన్ నివేదిక లీక్ అయింది. మరో 10 రోజులు ఇలాగే దాడులు కొనసాగిస్తే కీలకమైన క్షిపణుల నిల్వలు తగ్గిపోవచ్చని ఈ నివేదిక హెచ్చరించింది. ముఖ్యంగా ఇంటర్‌సెప్టర్ క్షిపణులు, గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ఎదుర్కోవడంలో ప్రస్తుతం ఇవి కీలక పాత్రను పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పది రోజులు దాడులు కొనసాగితే పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని నివేదికలు చెబుతున్నాయి. ఆయుధ, క్షిపణి సంపత్తిని తిరిగి పెంచుకునేందుకు అధిక ఖర్చులు భరించాల్సి ఉంటుందని ఈ నివేదిక పేర్కొంది. కీలకమైన ఆయుధాల కొరత వల్ల ఇరాన్ దాడులను తిప్పికొట్టడం అసాధ్యంగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. గత కొన్నేళ్లుగా మిత్రదేశాలైన ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌లకు ఆయుధ సంపత్తిని అందిస్తుండటంతో నిల్వలు తగ్గిపోతున్నట్లు తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటన మాత్రం మరోలా ఉంది. తమ వద్ద లెక్కలేనన్ని ఆయుధాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇరాన్‌తో పోరాడటానికి కావాల్సిన ఆయుధాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక ఆయుధాలను ఇతర దేశాల్లోనూ నిల్వచేశామని వెల్లడించారు. ఇరాన్‌పై దాడులు మరో ఐదు వారాలు లేదా అంతకంటే ఎక్కువగా కొనసాగవచ్చునని తెలిపారు.

ఇరాన్ సుమారు 20,000 డాలర్ల విలువైన షా136 డ్రోన్లు ప్రయోగించింది. వీటిని ఎదుర్కొనేందుకు అమెరికా ఎఐఎం104, పేట్రియాట్ క్షిపణులు ఉపయోగిస్తోంది. దీని విలువ ఒక్కొక్కటి సుమారు 4 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతోంది.

ఇరాన్ మాత్రం తక్కువ ఖర్చుతో కూడిన భారీ సంఖ్యలో డ్రోన్లు ప్రయోగించి అమెరికా నుంచి ఖరీదైన క్షిపణి నిల్వలను ఖాళీ చేయిస్తోంది. ఇప్పటికే అమెరికా క్షిపణులు 90 శాతం కంటే ఎక్కువ ముప్పులను విజయవంతంగా అడ్డుకుంది. అందుకోసం అమెరికా చాలా ఎక్కువ ఖర్చు చేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక ఇరాన్‌కు చెందిన షాహెద్136 డ్రోన్లు దూర ప్రయాణ సామర్థంతో లక్ష్యాన్ని ఢీకొని పేలే విధంగా రూపొందించబడ్డాయి. ఈ డ్రోన్లు అమెరికా సైనిక స్థావరాలు, చమురు మౌలిక సదుపాయాలు, భవనాలను లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. తక్కువ ఖర్చు ఆయుధాలతో అధిక ఖర్చు రక్షణ వ్యవస్థలను సవాలు చేయడం అనే ఈ విధానాన్ని అసమాన యుద్ధ వ్యూహంగా రక్షణ నిపుణులు పేర్కొం టున్నారు. టెహ్రాన్‌పై తొలిసారి చేసిన దాడి కోసం అమెరికా అక్షరాల 779 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు సమాచారం. భారత కరెన్సీలో అక్షరాల రూ.6,900 కోట్లు ఖర్చు చేసినట్లు అంచనా. యుద్ధం ఇలానే కొనసాగితే ట్రంప్ మరిన్ని కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఖతార్ దగ్గర ఉన్న పేట్రియట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నిల్వలు నాలుగు రోజులు మాత్రమే సరిపోతాయని తెలిపింది. గత ఏడాది ఇజ్రాయెల్‌తో జరిగిన ఘర్షణల తర్వాత ఇరాన్ దగ్గర సుమారు 2,000 బాలిస్టిక్ క్షిపణులు ఉన్నట్లు అంచనా. షాహీద్ డ్రోన్ల సంఖ్య మాత్రం మరింత ఎక్కువగా ఉండే అవకాశముంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు భద్రతా కేబినెట్ సభ్యుడు ఎలి కోహెన్ ప్రకారం ఇరాన్ వందలాది క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించకుండా అమెరికాఇజ్రాయెల్ దాడులు అడ్డుకున్నాయని ఇప్పటివరకు 150 క్షిపణి లాంచర్లను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ వెల్ల డించింది. ప్రస్తుత దాడుల తీవ్రత ఇదే విధంగా కొనసాగితే ప్రాంతీయంగా పేట్రియట్ క్షిపణుల నిల్వలు కొద్ది రోజుల్లో ప్రమాదకర స్థాయికి చేరవచ్చని రక్షణ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

## ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మరణించిన ఖమేనీ

**టెహ్రాన్, మార్చి 4:** ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మరణంపై కొనసాగుతున్న సందిగ్ధతకు తెరపడింది. అమెరికాఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో ఆయన వెంటనే మరణించలేదని, తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరుసటి రోజు కన్నుమూశారని ఆయన సన్నిహిత అనుచరుడు అబ్దుల్ మజిద్ హాకీమ్ ఎలాహి వెల్లడించారు. ఈ ప్రకటనతో ఖమేనీ మరణంపై నెలకొన్న అనుమానాలు తొలగిపోయాయి. దాడి సమయంలో ఖమేనీ కార్యాలయం పూర్తిగా ధ్వంసమైందని, ఆయన కుమార్తె, అల్లుడు అక్కడికక్కడే మరణించారని మజిద్ తెలిపారు. దాడి తర్వాత ఖమేనీని వెంటనే ఆసుపత్రికి తరలించాం. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చికిత్స పొందుతూ ఆయన మరుసటి రోజు తుదిశ్వాస విడిచారని మజిద్ వివరించారు.

**అంత్యక్రియలకు సర్వంసిద్ధం:** ఖమేనీ అంత్యక్రియలకు ఇరాన్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. దేశవ్యాప్తంగా సంతాప దినాలు ప్రకటించగా, ఆయనకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖమేనీ అంత్యక్రియలకు సంబంధించిన సమయం, ప్లేస్, తేదీలను ప్రకటించారు. ఖమేనీని ఇరాన్‌లోని పవిత్ర నగరమైన మషద్‌లో ఖననం చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆయన జన్మస్థలం కూడా మషద్‌నే. ప్రపంచ ప్రసిద్ధిగాంచినపాంగణంలోనే ఖననం చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ స్థలం షియా ముస్లింలకు అత్యంత పవిత్ర యాత్రా కేంద్రంగా గుర్తింపు పొందింది. ఖమేనీకి ముందుగా రాజధాని టెహ్రాన్‌లో ప్రజలు నివాళులర్పించేలా భారీ వీడ్కోలు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గౌరవాలతో ఈ కార్యక్రమం జరుగుతోంది. ఇరాన్ కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 10:00 గంటలకు ప్రధాన అంత్యక్రియలు ప్రారంభమవుతాయని స్థానిక మీడియా నివేదించింది. మూడు రోజుల పాటు ప్రజలు వచ్చి నివాళులు అర్పించేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం మషద్‌కు భౌతిక కాయాన్ని తరలించి ఖననం చేయనున్నారు. 1979 ఇస్లామిక్ విప్లవం అనంతరం ఇరాన్ రెండవ సుప్రీం నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన ఖమేనీ దాదాపు మూడు దశాబ్దాలకుపైగా దేశాన్ని నడిపించారు. రక్షణ, విదేశాంగ, ఆర్థిక విధానాల్లో కీలక పాత్ర పోషించారు. మధ్యప్రాచ్య రాజకీయాల్లో కూడా ఆయన ప్రభావం గణనీయంగా నిలిచింది.



## ప్రజల సందర్శనార్థం ఖమేనీ భౌతికకాయం

**టెహ్రాన్, మార్చి 4:** ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో హత్యకు గురైన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతదేహాన్ని ఇవాళ బుధవారం రాత్రి నుంచి ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ప్రజా సందర్శనకు ఉంచనున్నారు. అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభానికి సంకేతంగా ఖమేనీ భౌతికకాయాన్ని బయటికి తీస్తున్నారు. ప్రజల సందర్శనార్థం ఖమేనీ భౌతికకాయాన్ని మూడు రోజులపాటు ప్రదర్శనకు పెట్టనున్నట్లు ఇరాన్ అధికార టీవీ తెలిపింది. ఖమేనీ తరచుగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడమేగాక, ప్రార్థనలు నిర్వహించిన సెంట్రల్ టెహ్రాన్‌లోని ఒక పెద్ద ప్రాంగణంలో ఆయన భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు వెల్లడించింది. మూడు రోజుల ప్రజా సందర్శన అనంతరం ఇరాన్ ఖమేనీ అంత్యక్రియలు నిర్వహించనుంది. మరోపక్క ఇజ్రాయెల్‌పైన, పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ఇరాన్ ప్రతీకార దాడులను తీవ్రతరం చేసింది.

## పాక్,అఫ్ఘాన్‌ల మధ్య వార్ ఉధృతం



### నిలిచిపోయిన ఆహార సరఫరా

**కాబూల్, మార్చి 4:** పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్ మధ్య గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పుడు మరింత తీవ్ర రూపం దాల్చి, పెను విషాదాన్ని నింపుతున్నాయి. ఇరు దేశాల మధ్య జరుగుతున్న ఈ భీకర పోరు కారణంగా సరిహద్దు ప్రాంతాల్లోని వేలాది కుటుంబాలు చెల్లాచెదురై రోడ్డున పడ్డాయి. గత గురువారం నుంచి ప్రారంభమైన ఈ ఘర్షణలు ఇరు దేశాల సైనిక చర్యలతో మరింత దారుణంగా మారాయి. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం, ఆఫ్ఘనిస్థాన్‌లోని పలు ప్రాంతాల నుండి సుమారు 20 వేల కుటుంబాలు ప్రాణభయంతో తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. ఈ హింసాత్మక ఘటనల్లో ఇప్పటివరకు కనీసం 42 మంది పౌరులు మరణించగా, వందకు పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల్లో చిన్నారులు కూడా ఉండటం తీవ్రంగా కలచివేస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం నెలకొనడంతో మానవతా సంక్షోభం ఏర్పడింది. ఇప్పటికే ఈ ప్రాంతాల్లోని ప్రజలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో, ఈ ప్రాంతాల్లో అత్యవసర ఆహార సరఫరా నిలిచిపోవడంతో సుమారు 1.6 లక్షల మంది ఆకలితో అలమటించే ప్రమాదం ఉందని ప్రపంచ ఆహార కార్యక్రమం హెచ్చరించింది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులకు ప్రతిగా తాము దాడులు ప్రారంభించినట్లు ఆఫ్ఘన్ ప్రకటించగా, ఇస్లామాబాద్ సైతం వెనక్కి తగ్గకుండా కాబూల్, కాందహార్, వ్యూహాత్మక బాగ్రామ్ ఎయిర్ బేస్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడింది. ముఖ్యంగా కునార్ ప్రాంతంలో క్షిపణి దాడులు, భారీ ఆయుధాల మోతతో ప్రజలు భీతావహ స్థితిలో కాలం గడుపుతున్నారు. సైనిక పరంగా కూడా ఇరు దేశాలకు భారీ నష్టం వాటిల్లింది. అఫ్ఘన్ తన వైపు 25 మంది సైనికులు మరణించారని చెబుతూనే, సుమారు 150 మంది పాక్ సైనికులను మట్టుబెట్టినట్లు ప్రకటించింది.

## ఇరాన్ రహస్య అణుస్థావరం ధ్వంసం చేశాం: ఇజ్రాయెల్

**జెరూసలెం, మార్చి 4:** ఇరాన్‌లోని రహస్య భూగర్భ అణుప్రాజెక్టును ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) ప్రకటించింది. రాజధాని టెహ్రాన్ సరిహద్దుల్లోని మింజాదేహైలో రహస్యంగా ఏర్పాటు చేసిన ఈ అణు ప్రాజెక్టుపై దాడి చేసినట్లు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డెఫ్రిన్ వెల్లడించారు. ఇక్కడ శాస్త్రవేత్తలు రహస్యంగా పనిచేస్తున్నట్లు సమా చారం అందిందని, దీనితో దాడి జరిపినట్లు ఐడీఎఫ్ తెలిపారు. 2025లో అమెరికా దాడుల తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని ఇక్కడకు మళ్లించిందని వెల్లడించారు. గత ఏడాది జూన్ నెలలో ఇరాన్‌పై ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో 12రోజుల పాటు దాడులు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

## ఇరాన్ తదుపరి నేతనూ మట్టుబెట్టేస్తాం: ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్

**జెరూసలెం, మార్చి 4:** ఇరాన్ తదుపరి సుప్రీం లీడర్‌గా ఎంపికయ్యే వ్యక్తిని కూడా నిర్మూలించడమే లక్ష్యంగా పెట్టుకుంటామని ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ సంచలన ప్రకటన చేశారు. ఇజ్రా యెల్, అమెరికా సంయుక్తంగా జరిపిన దాడిలో సుప్రీంలీడర్ అలీ ఖమేనీ మృతి చెందిన విషయం తెలిసిందే. ఖమేనీ మృతి చెంది నాలుగు రోజులైనా అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ఆపడంలేదు. ఈతరుణంలో ఇజ్రా యెల్ మంత్రి నుంచి ఈకీలక ప్రకటనవచ్చింది. ఇజ్రాయెల్‌ను నాశనం చేయాలనుకునే వారిని, అమెరికాను బెదిరించే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.



## బిజెపి రాజ్యసభ అభ్యర్థిగా రాందాస్ అథవాలే పోటీ

### నలుగురి పేర్లతో రెండో జాబితా విడుదల

**న్యూఢిల్లీ, మార్చి 4:** రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ మరో నలుగురు పేర్లతో రెండో జాబితా విడుదల చేసింది. మహారాష్ట్ర నుంచి కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే, మాజీ కేంద్రమంత్రి వినోద్ తవ్డే, నాగ్‌పూర్ మాజీ మేయర్ మాయా చింతమాన్ ఇవ్నేట్, మాజీ ఎమ్మెల్సీ రాంరావు వాడ్‌కుటేని బరిలోకి దించింది. మహారాష్ట్ర నుంచి పెద్దల సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడుగురి పదవీ కాలం ఏప్రిల్‌తో ముగియనుంది. ఇందులో ఆర్‌పిఐ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న రాందాస్ అథవాలే, ఈసారి బిజెపి తరఫున రాజ్యసభకు పోటీ చేస్తున్నారు. బుధవారం ఉదయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ను రాందాస్ అథవాలే సమావేశమే, తాజా రాజకీయ పరిణామాలపై చర్చలు జరిపారు.

## ఇరాన్ కొత్త సుప్రీంనేతగా మొజ్తాబా హుసేన్ ఖమేనీ



**టెహ్రాన్, మార్చి 4:** ఇరాన్ కొత్త సుప్రీం నేతగా అయతుల్లా ఖమేనీ కుమారుడు మొజ్తాబా హుసేన్ ఖమేనీ ఎన్నికయ్యారు. ఇజ్రాయిలీ మీడియా బయటపెట్టింది. ఇరాన్‌కు చెందిన నిపుణుల అసెంబ్లీ మొజ్తాబాను ఎన్నుకున్నది. అయతుల్లా అలీ ఖమేనీ వారసుడిగా మొజ్తాబా కొనసాగనున్నారు. 36 ఏళ్ల పాటు ఇరాన్ సుప్రీం నేతగా కొనసాగిన ఖమేనీ గత శనివారం అమెరికాఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ దాడిలో ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనువరాలు మృతిచెందారు. గాయపడ్డ ఖమేనీ భార్య మన్సూరే ఖోజసేత్ భగేర్జదే రెండు రోజుల తర్వాత ప్రాణాలు విడిచింది. మొజ్తాబా వయసు 56 ఏళ్లు. తన తండ్రి ఖమేనీ అడుగుజాడల్లో రాజకీయ, మతపరమైన వ్యవస్థలను ఆయన నడిచారు. 1969లో మషాద్‌లో మొజ్తాబా జన్మించారు. అలీ ఖమేనీ రెండో కుమా రుడు ఆయన. ఆయనకు అయిదుగురు సోదరులు ఉన్నారు. టెహ్రాన్‌లో ఉన్న అలావి ఉన్నత పాఠ శాలలో ఆయన చదు వుకున్నారు. ఆ తర్వా త ఖోమ్‌లో మొజ్తాబా మతపరమైన విద్య నేర్చుకు న్నారు. మతపర మైన శిక్షణలో ఆయన చాన్నాళ్లుగా కొనసాగుతున్నా అయతుల్లా ర్యాంక్‌కు మాత్రం ఇంకా చేరుకోలేదు. ఇరాన్‌ఇరాక్ మధ్య యుద్ధంసమయంలో హబీబ్ బెటాలియన్‌లో మొజ్తాబా విధులు నిర్వర్తించారు. ఇరాన్ సెక్యూర్టీ, ఇంటెలిజెన్స్‌లో ఉన్న ప్రముఖులతో ఆయనకు సంబంధాలు ఉన్నాయి. అంతేకాకుండా మొజ్తాబాను ఎంపికచేయాలని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ముగ్గురు సభ్యుల మండలిపై ఒత్తిడితెచ్చినట్లు అంచనా.

## టివికెను అడ్డుకునేందుకు డిఎంకె, అన్నాడిఎంకె కుట్రలు: విజయ్



**తంజావూరు, మార్చి 4:** తమిళనాడులో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు కొందరికి మాత్రమే ఎలక్షన్స్, మాకు ఆత్మగౌరవం లాంటివి అని, అందుకే ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నా అని తమిళగ వెట్రీ కజగం (టివికె) వ్యవస్థాపకుడు, నటుడు విజయ్ పిలుపునిచ్చారు. బుధవారం తంజావూరు సమీపంలోని సెంగిపట్టులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో విజయ్ మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టివికె అధికారంలోకి వస్తే రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు, భూమిలేని కార్మికుల పిల్లల విద్యా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు సహకార పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు. డిఎంకె – ఎఐఎడిఎంకెలు ప్రత్యామ్నాయంగా అధికారాన్ని చేజిక్కించుకోవడానికి రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాయని, తమను అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు కుట్రపన్నాయని ఆరోపణలు గుప్పించారు. 'రాజకీయాలు అంటే సేకరణ కాదు; ప్రజల కోసం పనిచేయడం అవసరం. ప్రజలకు సేవ చేయడానికి తాము రాజకీయాల్లోకి వచ్చాము. మన శత్రువులకు ఇది బాగా తెలుసు. అందుకే మన చుట్టూ చాలా కుట్రలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది డిఎంకె– ఎఐఎడిఎంకె మధ్య ఒప్పందం. అయితే బాహ్యంగా, వారు ఒకరితో ఒకరు విభేదిస్తున్నట్లు డ్రామాలాడుతున్నారు. తాను రాజకీయాల్లోకి రావడం వల్ల వారి ప్రణాళిక పనిచేయదని వారు గ్రహించారు. కాబట్టి, వారిలో ఒకరు తర్వాత మరొకరు తనపై బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారు' అని విజయ్ ఆరోపించారు.

## డిఎంకె, కాంగ్రెస్ సీట్ల పంపకాలు కొలిక్కి

### కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ, ఒక రాజ్యసభ సీటు: అధిష్ఠానం ఓకే



**చెన్నై, మార్చి 4:** తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి డిఎంకె– కాంగ్రెస్ పార్టీల మధ్య సీట్ల పంపకాల ఒప్పందం కుదిరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గత కొంతకాలంగా డిఎంకె అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్‌తో సీనియర్ కాంగ్రెస్ నేత పి.చిదంబరం చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. మంగళవారం కూడా చెన్నై శివారులోని ఓ రిసార్టులో కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకాలపై సుదీర్ఘ మంతనాలు సాగాయి. ఎట్టకేలకు కాంగ్రెస్‌కు 28 అసెం బ్లీ సీట్లు కేటాయించడంతో పాటు ఒక రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డిఎంకె అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఇదే విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానానికి తెలియజేయగా, డిఎంకెతో సీట్ల పంపకాల ఒప్పందాన్ని ఖరారు చేయడం అంశంపై కాంగ్రెస్ హైకమాండ్ పార్టీ సీనియర్ నాయకుడు పి. చిదం బరానికి అధికారం ఇచ్చింది. వర్గాల ప్రకారం, పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ, ఈ ఒప్పందంతో ముందుకు సాగడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు తన ఆమోదాన్ని తెలియజేసారు. దీంతో అధికార ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె)తో ఒప్పందంపై సంతకం చేయాలని చిదంబరానికి ఖర్గే సూచించారు. దీంతో రెండు మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకం కుదిరింది.

# మంటల్లో పశ్చిమాసియా

## హార్ముజ్‌లో చమురు నౌకలకు అమెరికా నేవీ రక్షణ: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 4:** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధిని మూసివేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. దీంతో ఇంధన రవాణాకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. హార్మూజ్ మీదుగా వెళ్లే చమురు ట్యాంకర్లకు అవసరమైతే అమెరికా నేవీ రక్షణ కల్పిస్తుందని వెల్లడించారు. వీలైనంత త్వరంగా దీనిపై నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ పేర్కొన్నారు. ప్రపంచానికి ఇంధన సరఫరాలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అమెరికా తప్పకుండా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు తన ట్రూత్ ఖాతా పోస్టులో రాసుకొచ్చారు. ఇక, గల్ఫ్ మీదుగా సముద్ర మార్గాల్లో జరిపే వాణిజ్యానికి ఆర్థిక భద్రత, అందుబాటు ధరల్లో బీమా, ఇతర గ్యారెంటీలన్నీ తక్షణమే అందించాలని యుఎస్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఆదేశించినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటన తర్వాత చమురు మార్కెట్లు స్వల్పంగా కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 73 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇటీవల ఇది 80 డాలర్లకుపైనే ట్రేడ్ అయిన సంగతి తెలిసిందే. హార్మూజ్ జలసంధిని మూసివేస్తున్నామని, ఆ దిశగా నౌకలు వస్తే నిప్పు పెడతామని ఇరాన్ మంగళవారం హెచ్చరించింది. దీంతో ఈ మార్గంలో చమురు రవాణా స్తంభించింది. హార్మూజ్‌కు అటూఇటూ వందల సంఖ్యలో నౌకలు నిలిచిపోయినట్లు మారిటైమ్ అనలిటిక్స్ సంస్థల గణాంకాల వెల్లడించాయి. ఈ క్రమంలోనే ట్రంప్ నుంచి ప్రకటన వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇరాన్‌లో ప్రజా తిరుగుబాటుకు అమెరికా ప్రణాళిక



**వాషింగ్టన్, మార్చి 4:** ఇరాన్‌లో ప్రజా తిరుగుబాటును ప్రోత్సహించేందుకు అమెరికా యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం ఇరాన్–ఇరాక్ సరిహద్దుల్లో చురుగ్గా ఉన్న కుర్దులకు ఆయుధాలు ఇవ్వాలని అమెరికా నిఘా సంస్థ సిఐఎ ప్లాన్ చేస్తోందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ మేరకు ఇరాన్ విపక్ష గ్రూపులు, కుర్దిష్ లీడర్లతో ట్రంప్ అధికారులు చర్చలు జరుపుతున్నారని వెల్లడించాయి. డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇరానియన్ కుర్దిస్థాన్ (కెడిపిఐ) అధ్యక్షుడితో ట్రంప్ మాట్లాడారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పశ్చిమ ఇరాన్‌లో రానున్న రోజుల్లో జరిగే గ్రౌండ్ ఆపరేషన్‌లో ఇరానియన్ కుర్దిష్ బలగాలు పాల్గొనాలని చూస్తున్నాయి. దాన్ని ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నాయి. అలాగే ఇజ్రాయెల్, అమెరికా మద్దతు ఉంటుందని ఆశిస్తున్నాయి. ఇరాన్, ఇరాక్, సిరియా, తుర్కియేలో విస్తరించిన కుర్దుజాతి.. తమకు స్వతంత్ర దేశం కావాలని దశాబ్దాలుగా పోరాడుతుంది. ఇరాన్–ఇరాక్ సరిహద్దులో ఇరానియన్ కుర్దిష్ సాయుధ గ్రూప్‌లకు వేల సంఖ్యలో బలగాలు ఉన్నాయి. ఇవి పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన వెంటనే ఇరాన్ సైనిక దళాలు వెనక్కి తగ్గాలంటూ ప్రకటనలు చేశాయి. మరోవైపు.. ఈ గ్రూప్‌లపై ఇరాన్ సైన్యం దాడులు చేయడంతో పాటు కెడిపిఐను కూడా టార్గెట్ చేసింది.

**ఇరాన్ దాడులకు స్పందిస్తాం..**

ఇరాన్ దాడులపై స్పందించేందుకు సౌదీ అరేబియా సిద్ధమవుతోంది. తమ ప్రజల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆ దేశం వెల్లడించింది. ఈ మేరకు సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీలో మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఇరాన్ దాడులతో ఇబ్బంది పడుతున్న దేశాలకు సంఫీభావం తెలియజేస్తున్నాం. ప్రాంతీయ భద్రత, స్థిరత్వాన్ని దెబ్బతీసే దాడులకు ప్రతిస్పందనగా ఆ దేశాలు తీసుకునే చర్యలకు మా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని సౌదీ ప్రకటించింది.

## ఆ దేశాలపై అమెరికా యుద్ధం: రూ.లక్షల కోట్ల ఖర్చు




**వాషింగ్టన్, మార్చి 4:** విదేశీ యుద్ధాల్లో జోక్యాన్ని తగ్గించుకుంటామని అమెరికా పలు సందర్భాల్లో పేర్కొన్నప్పటికీ తాజాగా ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై భీకర దాడులు కొనసాగిస్తోంది. మాజీ అధ్యక్షుల మాదిరిగానే డొనాల్డ్ ట్రంప్ కూడా పశ్చిమాసియాలో తన వ్యూహాలను అమలు చేస్తున్నారు. 2001 సెప్టెంబరు 11 నాటి దాడుల తర్వాత మూడు దేశాలపై పూర్తిస్థాయి యుద్ధం చేసిన అమెరికా, రెండున్నర దశాబ్దాల్లో మొత్తంగా పది దేశాలపై సైనిక చర్య చేపట్టింది. ఇందుకోసం భారీగా ఖర్చు చేసింది. 2001 సెప్టెంబరు తర్వాత 'ఉగ్రవాదంపై పోరు'కు సిద్ధమని ప్రకటించిన నాటి అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యు బుష్ అఫ్ఘానిస్థాన్‌పై యుద్ధం మొదలుపెట్టారు. 'ఆపరేషన్ ఎండ్యూరింగ్ ఫ్రీడమ్'తో మొదలైన ఆ సైనిక చర్య దాదాపు 20 యేళ్లు కొనసాగింది. అమెరికా చరిత్రలోనే సుదీర్ఘ యుద్ధంగా నిలిచింది. ఇరాక్‌పైనా దాడి చేసింది. 2001–2023 మధ్యకాలంలో బుష్, ఒబామా, ట్రంప్, బైడెన్‌ల హయాంలో సిరియా, యెమెన్, సోమాలియా, లిబియా, నైజీరియాలపై వైమానిక దాడులు జరిపింది. ఇటీవల వెనిజులాపై సైనిక చర్య చేపట్టిన అగ్రరాజ్యం, తాజాగా ఇరాన్‌పైనా మరోసారి భీకర దాడులు చేస్తోంది. బ్రౌన్ యూనివర్సిటీ వాట్సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ అండ్ పబ్లిక్ అఫైర్స్ ప్రకారం రెండున్న దశాబ్దాల్లో అమెరికా యుద్ధాల కారణంగా దాదాపు తొమ్మిది లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వీరిలో దాదాపు సగం మంది సామాన్యులేనని చెప్పింది. ఆహారం, వైద్యం, యుద్ధ సంబంధిత వ్యాధులతో అనేకమంది మరణించినట్లు తెలిపింది. ఇలా రెండు దశాబ్దాలకుపైగా సైనిక చర్యల కోసం అమెరికా దాదాపు 5.8 ట్రిలియన్ డాలర్లు ఖర్చు పెట్టినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వీటితోపాటు రానున్న రోజుల్లో మాజీ సైనికుల ఆరోగ్య సంరక్షణ కోసం మరో 2.2 ట్రిలియన్ డాలర్లు అవసరం అవుతాయని తెలుస్తోంది. మొత్తంగా 2001 నుంచి యుద్ధాలపై అమెరికా పెట్టే ఖర్చు సుమారు 8 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.

## యుద్ధానికి ఫ్రాన్స్ సన్నద్ధం



**పారిస్, మార్చి 4:** పశ్చిమాసియా సమరంలోకి ఫ్రాన్స్ కూడా అడుగుపెట్టేందుకు సిద్ధం అవుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడులను తిప్పికొట్టేందుకు విచక్షణరహితంగా ఇరాన్ తన ఆయుధాలను వాడుతున్నది. ఈ నేపథ్యంలో యురోపియన్ దేశమైన ఫ్రాన్స్ తన ఆస్తులను కాపాడుకునేందుకు ముందుకు కదులుతోంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రన్ కీలక ఆదేశాలు చేశారు. అణ్వాయుధ సామర్థం కలిగిన యుద్ధ నౌకను మధ్యధరా ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు. బాల్టిక్ సముద్రం నుంచి మెడిటెరేనియన్ దిశగా యుద్ధనౌక చార్లెస్ డీ గల్లే దూసుకెళ్తున్నది. ఆ యుద్ధ నౌకకు ఎస్కార్ట్‌గా వాయుసేన, ఫ్రిగేట్స్ ఉంటాయి. రఫేల్ యుద్ధ విమానాలు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎయిర్‌బార్న్ రేడర్ వ్యవస్థలను ఇప్పటికే పశ్చిమాసియాలో ఫ్రాన్స్ మోహరించినట్లు తెలుస్తోంది. బ్రిట్టనీ పట్టణంలోని బాలిస్టిక్ మిస్సైల్ సబ్‌మెరైన్ బేస్ నుంచి మాక్రన్ ప్రసంగించారు. దేశానికి చెందిన కీలక ఆస్తులను కాపాడుకునేందుకు తాము వెనుకడుగు వేయబోమన్నారు. యురోప్ మిత్ర దేశాలతో కలిసి ముందుకు సాగనున్నట్లు చెప్పారు. దేశ కీలక ప్రయోజనాలకు ఆటంకం ఎదురైతే సహించేదిలేదన్నారు. అమ్ములపొదిలో న్యూక్లియర్ వార్‌హెడ్స్ సంఖ్యను పెంచుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. తమ వద్ద ఎంత సంఖ్యలో న్యూక్లియర్ వార్‌హెడ్స్ ఉన్నాయో చెప్పబోమన్నారు. ఫ్రాన్స్ వద్ద సుమారు 290 న్యూక్లియర్ వార్‌హెడ్స్ ఉన్నట్లు భావిస్తున్నారు. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం ఈ అంచనా వేశారు. బ్రిటన్, జర్మనీ, పోలాండ్, నెదర్లాండ్స్, బెల్జియం, గ్రీస్, స్వీడన్, డెన్మార్క్ దేశాలు కూడా అణు నిరాయుధీకరణ ఆకాంక్షిస్తున్నట్లు మాక్రన్ తెలిపారు. యురోపియన్ యూనియన్ దేశాల్లో ఒక్క ఫ్రాన్స్ దగ్గరే అణ్వాయుధాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా న్యూక్లియర్ వెపన్స్ 9 దేశాల వద్ద ఉన్నాయి. రష్యా, అమెరికా, ఫ్రాన్స్, యూకే, చైనా, ఇండియా, పాకిస్థాన్, ఇజ్రాయెల్, నార్త్ కొరియా ఆ జాబితాలో ఉన్నాయి. అణ్వాయుధ ఒప్పందం ప్రకారం మాత్రం మొదటి 5 దేశాలనే న్యూక్లియర్ వెపన్ స్టేట్స్‌గా గుర్తిస్తున్నారు.

## యుద్ధంలోకి లాగొద్దు: స్పెయిన్ ప్రధాని



**మ్యాడ్రిడ్, మార్చి 4:** మధ్యప్రాచ్యయుద్ధంలోకి తమను లాగవద్దని, తాను అలాంటి చర్యను కోరుకో లేదని స్పెయిన్‌ప్రధాని పెడ్రోసాంచెజ్ అన్నారు. ఇరాన్‌పై యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నందుకు స్పెయిన్‌ను తమతో వాణిజ్య కార్యకలాపాల నుంచి తొలగిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన మరుసటి రోజే స్పెయిన్ ప్రధాని ఈ కామెంట్ చేశారు. బుధ వారం జాతిని ఉద్దేశించి ప్రసంగించిన స్పెయిన్ ప్రధాని ఇరాన్‌పై యుద్ధం మొద లు పెట్టిన వారి లక్ష్యాలు ఏమిటో స్పష్టత లేదు. స్పె యిన్ మరో మధ్యప్రాచ్య యుద్ధంలోకి లాగబ డాలని తాను ఎన్నడూ కోరుకోలేదు. పలు దేశాల తీర్మానం తర్వాతనే తాము అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు యుద్ధం ఆపాలనే డిమాండ్‌ను వినిపిం చాం. మీ చట్టవిరుద్ధమైన చర్యలపై చట్టవిరుద్ధంగా స్పందించడం సబబుకాదు. అలాంటి చర్యల వల్లనే మానవాళి భారీ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. స్పెయిన్‌ను వాణి జ్యం నుంచి తొలగిస్తామన్న ట్రంప్ వ్యాఖ్యలకు ప్రతిగానే పెడ్రోసాంచెజ్ ఈవిధంగా స్పందించారని తెలుస్తోంది. కాగా ఇరాన్‌పై, ఇజ్రాయెల్, అమెరికా తీవ్రంగా దాడులు చేస్తోంది. ఈ క్రమంలో స్పెయిన్ సహా పలుదేశాలు మరింత ఆలస్యం చేయకుండా యుద్ధాన్ని ఆపాలని ఆ మూడు దేశాలను డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో స్పెయిన్‌కు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.

వార్త, నిజామాబాద్, గురువారం 5, మార్చి 2026

# దేశానికి గ్రహణం పట్టించిందెవరో జనానికి తెలుసు

## కేంద్రమంత్రి బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ఆగ్రహం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** దేశ సార్వభౌమాధికారం అమెరికాకు తాకట్టుపెట్టి దేశానికి గ్రహణం పట్టించింది ఎవరో ప్రజలకు తెలుసని రాష్ట్ర రవాణాశాక మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని ఆశించడం ఒక రాజకీయ పార్టీగా మా హక్కు అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాయకత్వం ఎవరికి దక్కాలో నిర్ణయించేది బండి సంజయ్ కాదనీ ఇంకా మరో వ్యక్తి కానీ ప్రజలే న్యాయ నిర్ణేతలనీ గుర్తుంచు కోవాలని హితవు చెప్పారు. ప్రజాస్వామ్యంలో పదవులు శాశ్వతం కావు అవి ప్రజల విశ్వాసంపై ఆధారపడి ఉంటాయనీ అన్నారు. ప్రజలు గత 12 ఏళ్లుగా ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారనీ ఈ దేశానికి పట్టిన గ్రహణం ఎవరో ప్రజలకు తెలుసు అని బండిని పొన్నం ఎద్దేవా చేశారు. దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి తమాషా చూస్తున్నారనీ ఆవేదన చెందారు. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన మీరా మాట్లాడేది..?మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన వ్యవస్థలు అస్తవ్యస్థంగా మారిందనీ గుర్తుచేశారు.ప్రభుత్వ రంగ సంస్థలు తెగనమ్ముతున్నారనీ ఆరోపించారు.
ధరలు విపరీతంగా పెరుగుతున్నాయనీ, పేదలను ఆదుకునే ప్రయత్నం చేయలేదనీ దుయ్యబట్టారు. విద్వేషాన్ని రెచ్చగొట్టి మైనార్టీ లను అణగారిన వర్గాలను బూచిగా చూపి మీరు అధికారాన్ని చెలాయిస్తున్నారనీ విమర్శించారు. నిత్యం మతవిద్వేశాలు రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారనీ కేంద్ర ప్రభుత్వంపై అభియోగం మోపారు.కేంద్ర దర్యాప్తు సంస్థలను ఇడి సిబిఐ కేసులతో విపక్ష ప్రభుత్వాలను కూలుస్తు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న రాజకీయం మీది అంటూ నిందించారు.దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశ ప్రజలకు ఐక్యతను చాటి మీ ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేస్తున్న రాహుల్ గాంధీ గారిని విమర్శించడం తగదని అన్నారు.
ఆకాశం మీద ఉమ్మేస్తే మీ ముఖం మీదే పడుతుంది ఆ వాస్తవాన్ని బండి సంజయ్ తెలుసుకోవాలనీ కోరారు. రెండు సార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయి తెలంగాణ కు ప్రత్యేక నిధులు తీసుకురాని దద్దమ్మ బండి సంజయ్ మీ వ్యవహారశైలి మార్చుకోవాలనీ హితువు చెప్పారు.



బుధవారం లక్ష్మారెడ్డి నివాసంలో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 16 మంది ఎంబిబిఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేసిన మాజీ మంత్రి కెటిఆర్

## ఎంబిబిఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేసిన మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 4:** ఉప్పల్ నియోజకవర్గపరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. 16 మంది ఎంబిబిఎస్ విద్యార్థులకు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డిని కేటీఆర్ అభినందించారు.
బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినంద నీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 46 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి రంగం సిద్ధం



**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం**

**టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు**

**4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు: మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి4:** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రెటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ప్లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళి కను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు.ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియం త్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. మే 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.

## రేషన్‌షాపుల్లో దొడ్డు బియ్యం

# నిల్వలు ఉన్నట్టేనా?

**10 నెలలుగా నిల్వలపై తనిఖీలు చేపట్టని పౌర సరఫరాల శాఖ**

**ఎప్పడో దొడ్డు బియ్యాన్ని రేషన్ డీలర్లు విక్రయించారన్న ఆరోపణలు**

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** పౌరసరఫరాల శాఖ అధికారుల పర్యావేక్షణలోపం కారణంగా రేషన్‌దుకాణాల్లో మిగిలిపోయిన దొడ్డు బియ్యాన్ని డీలర్లు ఇప్పటికే విక్రయించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు 10 నెలలుగా దొడ్డు బియ్యం నిల్వలపై అధికారులు తనిఖీలు చేపట్టకపోవడంతో చాలామంది డీలర్లు ఇప్పటికే విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది. గతేడాది అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు నిల్వచేసిన బియ్యం వరదలో కొట్టుకుపోయిందని, ఎలుకలు, పందికొక్కుల పాలైందని నమ్మించేందుకు డీలర్లు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని సమాచారం. రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ కేంద్రాల్లో ముక్కిపోతున్న దొడ్డు బియ్యాన్ని కిలో రూ.21.60 చొప్పున విక్రయించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో టెండర్లు ఆహ్వానించేందుకు పౌరసరఫరాలవాఖ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చాలా రేషన్ దుకాణాల్లో నిల్వ ఉండాల్సిన మేరకు దొడ్డు బియ్యం లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో వెలుగులోకి వస్తోంది.గతేడాది ఏప్రిల్ నుంచి ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అప్పటివరకు రేషన్ దుకాణాల్లో నిల్వఉన్న దొడ్డు బియ్యాన్ని జిల్లాలోని ఎంఎల్ఎస్ కేంద్రాలకు తరలించారు. నిల్వ చేసినచోటు సరిగా లేకపోవడంతో చాలా వరకు పురుగులుపట్టి ముక్కిపోయే దశలో ఉన్నాయి. గత ఏప్రిల్ నుంచి రేషన్ దుకాణాల్లో నిల్వఉన్న దొడ్డు బియ్యంతోపాటు అదనంగా ఎంఎల్ఎస్ కేంద్రాలు, బఫర్ గోదాములోనూ టన్నుల కొద్దీ దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్‌దుకణాలు, ఎంఎల్ఎస్ (మండలస్థాయి స్టాక్) పాయింట్లు, బఫర్ గోదాముల్లో సుమారు 1.40లక్షల టన్నుల దొడ్డు బియ్యం మిగిలిపోయినట్లు పౌరసరఫరాలశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఒక కిలో దొడ్డు బియ్యం తయారీకి పౌరసరఫరాలశాఖ రూ.38 వరకు ఖర్చు చేసింది. కాగా... రేషన్‌షాపుల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యంలో 50 నుంచి 60శాతం బియ్యం పురుగులు పట్టి పారబోసే స్థితిలో ఉన్నట్టు రేషన్‌డీలర్ల సంఘం ప్రతినిధులు చెబుతున్నారు.

## ఐఎఎస్, ఐపిఎస్‌లను బెదరిస్తున్నారు

**సిఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు సంచలన ఆరోపణలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 4:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఎఎస్, ఐపిఎస్‌లను బెదరిస్తున్నారంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. కలెక్టర్ల సదస్సులో ఆయన బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శించారు. ఐఎఎస్, ఐపీఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు.రెండున్నరేళ్లలోనే ఐదుసార్లు భారీ ఎత్తున అధికారులను బదిలీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ బదలీలతో పాలన కుంటుపడుతోందని అన్నారు. పరిస్థితులను అర్థంచేసుకునే లోపే అధికారులను బదిలీ చేస్తున్నారని విమర్శించారు.జిహెచ్ఎంసీ కమిషనర్లు కూడా రెండున్నరేళ్లలో నలుగురు మారారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులకు నచ్చకపోతే ఆ అధికారులను వెంటనే బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. కొందరికి పోస్టింగులు ఇచ్చి జాయిన్ చేసుకోవడం లేదని విమర్శించారు. త్వరలో కాంగ్రెస్ నేతల అవినీతిని, బినామీలను బయటపెడతామని హెచ్చరించారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు

**వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా డైరెక్టర్ బలరాం**

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** నేలలోని భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పంటల దిగుబడి పెరగడంతోపాటు నేల ఆరోగ్యం దీర్ఘకాలికంగా మెరుగుపడుతుందని అన్నదాతలకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధనా డైరెక్టర్ డాక్టర్ ఎ. బలరాం సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల ప్రాము ఖ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొం దించడం ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు.
ఈమేరకు నేల పరీక్షలు, స్థానిక వాతావరణ ప్రభావాలు, పంటల వ్యవస్థలు, సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బుధవారం సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్(సిహెచ్ఆర్‌డి)లో ప్రారంభమైంది.
ఈ రకమైన శిక్షణ ద్వారా సొంతంగా లాబరేటరీని ఏర్పాటు చేసుకునే నైపుణ్యం పొందవచ్చని తెలిపారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్ట్ అధికారి డా. ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పరిజ్ఞానం చేరేలా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయో గకరమని చెప్పారు. పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేసిన సాంకేతికతలను రైతులకు చేరవేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచవచ్చని తెలిపారు. సిహెచ్ఆర్‌డీ డైరెక్టర్ డా. ఎం. జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను పరిచయం చేయ డంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఈ శిక్షణలో నేల నమూనాల సేకరణ, నేల పరీక్ష విధానాలు, నేల పరీక్ష ఫలితాల విశ్లేషణ, వాతావరణ ప్రభావాల అవగాహన, పంటల ప్రణాళిక, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి అం శాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేల ఆరోగ్య విభాగం ప్రధాన శాస్త్రవేత్తలు డా. శ్రీదేవి, డా. సుకృతకుమార్, డా. ఎం. శంకర్, డా. రెడ్డిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మీ నీతిపాఠాలు మా కొద్దు.. మాది ఫామ్‌హౌజ్ పాలన కాదు

**ఏ సబ్జెక్టు లేక ఐఎఎస్‌ల బదలీ వివాదం చేస్తున్న హరీశ్‌రావు**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** మీ నీతి పాఠాలు మాకొద్దు మాది ఫామ్ హౌస్ పాలన కాదు సెక్ర టేరియట్ పాలన మాది అధికారులను గౌరవిస్తూ, బాధ్యతను గుర్తుచేస్తూ ముందుకు వెళ్తున్నాం అధికారులను ఎలా గౌరవించాలో మా ముఖ్యమంత్రికి తెలుసు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.
బుధవారం సిఎల్‌పిలో ఆయ న మాట్లాడుతూ హరీశ్‌రావు దగ్గర ఏమీ సబ్జెక్ట్ లేక చివరికి ఐఎఎస్‌లను ఎందుకు బదలీ చేస్తు న్నారని అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నాడనీ విమ ర్శించారు. ఐఎఎస్‌ల పని తీరు పైన ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు వస్తాయనీ,వాటి ఆధారంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్ణయం తీసుకుంటారనీ చెప్పారు. ఐఎఎస్‌ల సమావేశంలో బాగా పని చేయాలని మాత్రమే ముఖ్యమంత్రి కోరారనీ, హరీశ్‌రావు తన చిట్ చాట్ ద్వంద వైఖరి తో మాట్లాడాడనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వంలో ఏ చిన్న అధికారి పొరపాటు చేసినా సిఎంకు పాలనపైన పట్టు లేదని ఇదే హరీశ్‌రావు గగ్గోలు పెడతాడనీ, అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించాలని సూచిస్తే బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అంటున్నాడనీ ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. హరీశ్‌రావు ఐఎఎస్ లతో కాళ్లు మొక్కించుకున్న చరిత్ర మీదనీ,మహిళా కలెక్టర్లను అసభ్యంగా తాకి వార్తల్లోకి ఎక్కిన చరిత్ర అప్పటి మీ ఎమ్మెల్యేలదనీ విమర్శించారు.
మీ అవినీతి వల్ల ఐఎఎస్ అధికారి అర్విండ్‌కుమార్ సస్పెండ్ అయ్యాడనీ అన్నారు. భవిష్యత్తులో ఆయన ఎక్కడికిపోతాడో అందరికి తెలుసనీ అన్నారు. కొందరు ఐఎఎస్‌లపైన కేసులు నమోదు అవుతున్నాయనీ అన్నారు. అధికారాలను ఎలా గౌరవించాలో మాకు తెలుసు, ప్రతిదానికి రాజకీయరంగు పులమొద్దు హరీశ్‌రావు అని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**మరో ఇద్దరికి తీవ్రగాయాలు**

**మునగాల, మార్చి 4, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, ఇద్దరికీ తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని ఆకుపాముల శివారులో చోటుచేసుకుంది. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి హైదరాబాద్ వెళుతున్న షిఫ్ట్ డిజైర్ కార్ ఆకు పాముల వద్దకు రాగానే అదుపుతప్పి పక్కనే ఉన్నటువంటి మైలు రాయికి ఢీకొట్టడంతో కారు నడుపుతున్న డ్రైవర్ కిన్నెర దావీదు ( 26) అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనతోపాటు కారులో ప్రయాణిస్తున్న కొండ్రు వంశీ (28) అక్కడికక్కడే మృతి చెందారు. తోపాటు కార్‌లో ఉన్న వీధితో పాటు కారులో ఉన్న వీరితోపాటు కారులో ఉన్న మరో ఇద్దరికి తీవ్ర గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరు అనంతగిరి మండలం మొగలాయి కోటలో అనారోగ్యంతో మృతి చెందిన కిన్నెర పుల్లయ్య దహన సంస్కారాలకు వెడుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన ఇరువురు మొగలాయకోటకు చెందిన వారిని మీరు హైదరాబాదులో ప్రైవేటు మెకానికల్ వర్కులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## బిసి బడ్జెట్‌కు రూ. 25 వేల కోట్లు కేటాయించాలి: సిఎంకు ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ మార్చి 4, ప్రభాతవార్త:** వచ్చే ఆర్థిక సంవత్సరంలో బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ. 25 వేల కోట్లు కేటాయిం చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాశారు.



రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయిం చడంలో ప్రభుత్వం విఫలమైందని, గత రెండేళ్లుగా బీసీ సంక్షేమం కుంటుపడిందని ఆయన ధ్వజమెత్తారు. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం రూ. 4 వేల కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ. 2 వేల కోట్లు, కుల ఫెడరేషన్లకు రూ. 2 వేల కోట్లు కేటాయించాలి, అద్దె భవనాల్లో కొనసాగుతున్న 290 బీసీ గురుకులాలు, 325 కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. దీనికోసం కేంద్ర నిధులను వినియోగించుకుంటూ రాష్ట్ర వాటాగా రూ. 900 కోట్లు కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగానే బీసీ, ఈబీసీ విద్యార్థులకు కూడా ఇంజనీరింగ్, పీజీ తదితర కోర్సులకు పూర్తి ఫీజులు చెల్లించాలి. ఐఐటీ, ఎన్ఐటీ విద్యార్థులకు కూడా ఈ సదుపాయం కల్పించాలని, విదేశీ విద్యానిధి బడ్జెట్‌ను రూ. 300 కోట్లకు పెంచాలి. బీసీ అడ్వకేట్ల స్టైఫండ్‌ను నెలకు రూ. 10 వేలకు పెంచాలి, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. అదే విధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అదనంగా ఒక బీసీ గురుకులాన్ని మంజూరు చేయాలి. బీసీ స్టడీ సర్కిళ్లకు రూ. 200 కోట్లు కేటాయించి అన్ని పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వాలి. కులాంతర వివాహాల ప్రోత్సాహకాన్ని రూ. 2.50 లక్షలకు పెంచాలని కోరారు. బీసీల పట్ల ప్రభుత్వం తన వ్యతిరేక వైఖరిని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున తిరుగుబాటు తప్పదని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు.

# మోడీ, అమిత్‌షా దేశాన్ని భ్రష్టు పట్టించారు

**భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్ షాలు ఇద్దరు బిల్లా రంగాలు వ్యవ హరిస్తూ దేశాన్ని భ్రష్టుపట్టించారని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీ భవన్‌లో విలేఖరుల బుధవారం మాట్లా డుతూ రాహుల్‌గాంధీ ప్రధాని అవడం అంటే దేశానికి గ్రహ ణం పట్టినట్లు అని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని అధికారం ఎవ్వరి సొంతం కాదని ప్రజాభీష్టం మేరకు పదవులు ఉంటాయని ఎంపీ చామల కౌంటర్ ఇచ్చా రు. గతంలో గుజరాత్‌లో నరేంద్ర మోడీ పారాచూట్ నాయకుడిగా వచ్చి సిఎం అయ్యారని విమ ర్శించారు. రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా చేసుకొని మోడీ అమిత్‌షాలు పరిపాలిస్తున్నారనీ విమ ర్శించారు ఎన్నికల్లో మీకు పాస్ మార్కులు మాత్రమే వచ్చాయనీ అన్నారు. నితీష్, చంద్రబాబు లాంటి వారి వల్ల మీ ప్రభుత్వం కొనసాగుతుందనీ ఆయన చెప్పారు. 2009 లో రాహుల్ ప్రధాని కావాలని మన్మోహన్ లాంటివారు కోరారు.
మోడీ లాగా ఎన్నికల్లో గెలవకునా సిఎం అయినట్లు, రాహుల్ కు అవకాశం వచ్చినా పిఎం కాలేదనీ అన్నారు.బ్రిటిష్ పాలన తర్వాత దేశంలో కాంగ్రెస్ ఎన్నో సంస్కరణలు తెచ్చిందనీ కాంగ్రెస్ తీసుకొచ్చిన రాజ్యాంగం వల్లే ఈరోజు సామాన్యులకు పదవులు వచ్చాయని అన్నారు. బండి సంజయ్ కి కూడా పదవి రావడానికి రాజ్యాంగమే కారణం అన్నారు. మీరు కొంతమంది కోసమే పనిచేస్తున్నారనీ అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు ఎలా దోచుకున్నారో కిషన్ రెడ్డికి తెలియంది కాదు అని అన్నారు. రాష్ట్రాన్ని పదేళ్లు లూటీ జరగకుండా ఎందుకు ఆపలేదు ? అని అడిగారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎందుకు ఒక్కసారి కూడా మీరు పట్టించుకోలేదు ? అని ప్రశ్నించారు. గుజరాత్ లో సబర్మతి నదిని అభివృద్ధి చేసినప్పుడు మేయర్ గా కాంగ్రెస్ ఉన్నా.. మంచి పనికి మేము మద్దతు ఇచ్చామని ఆయన తెలిపారు. మేము మూసీని డెవలప్ చేస్తమంటే ఎందుకు అడ్డుకుంటున్నారనీ నిలదీశారు.




బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



టింబర్ డిపోలో కలప దుంగలను కట్ చేస్తే శ్రీవారి పాదాల నమూనా ప్రత్యక్షం కావడంతో వాటికి నమస్కరిస్తున్న డిపో యజమాని

## కలప దుంగలను కట్ చేస్తే శ్రీవారి పాదాల నమూనా ప్రత్యక్షం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** నగర శివార్లలోని కొల్లూరులో గల ఓ కలప టింబర్ డిపోలో భారీగా వున్న రెండు కలప దుంగలను యంత్ర ంతో కట్ చేస్తే శ్రీవారి పాదాల నమూనాతో పోలిన దృశ్యం కానవచ్చింది. సాధారణంగా కలప దుంగలను కోస్తే నెర్రలు పారినట్లు పలు రకాలుగా కనిపిస్తుంటాయి. కానీ దీనికి భిన్నంగా కొల్లూరు కలప డిపోలో రెండు దుంగలను కోస్తే అచ్చం శ్రీవారి పాదాలు వున్నట్లుగా కనిపించడంతో అక్కడి సిబ్బంది ఆశ్చర్యపోయారు. దీనిపై వెంటనే వారు యజమాని శ్రీనివాసరావుకు తెలిపారు. ఆయన వెంటనే ఇక్కడకు వచ్చి రెండు దుంగలకు నమస్కరించి తమ కులదైవం వెంకటేశ్వర స్వామి ప్రత్యక్షం అయినట్లుగా వుందని తెలిపారు. ఈ ఘటన కొల్లూరు గ్రామంతో పాటు చుట్టుపక్కన గ్రామా లలో సంచలనం రేపింది. కాగా శ్రీనివాసరావు టాలీవుడ్‌లో నిర్మాత కావడం గమనార్హం.

## ఇక్రిశాట్‌ను సందర్శించిన రైతు కమిషన్ బృందం

**సాగుచేస్తున్న ఆరుతడి పంటల పరిశీలన**

**శాస్త్రవేత్తలతో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చలు**

**రాష్ట్రంలో వాటిని ప్రోత్సహించాలని సూచన**

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ప్రముఖ మెట్ట పంటల పరిశోధనా కేంద్రం ఇక్రిశాట్‌ను తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి నేతృత్వంలోని సభ్యుల బృందం సందర్శించింది. ఇక్రిశాట్‌లో సాగుచేస్తున్న ఆరుతడి పంటలను పరిశీ లించింది. తక్కువ నీటితో, తక్కువ కాలంలో సాగుచేస్తున్న జొన్న, పల్లి, శనగ, కంది, ఇతర తృణధాన్య పంటల గురించి అక్కడి శాస్త్రవేత్తలను అడిగి తెలు సుకుంది. కొత్త రకం పచ్చి మేత పంటను కూడా సాగుచేస్తున్న విషయన్ని కమిషన్ పరిశీలించింది. అనంతరం ఇక్రిశాట్ మీటింగ్ హాల్‌లో అక్కడి అధికారులు, శాస్త్రవేత్తలతో కమిషన్ బృందం సమావేశమైంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. త్వరలో కమిషన్ జిల్లాల పర్యటన నేపథ్యంలో తమకు ఇక్రిశాట్ విజిట్ కీలకమని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంటల మార్పిడి, ఆరుతడి పంటలు, నీటి సంరక్షణ, సుస్థిర వ్యవసాయం, రైతుల ఆదాయం పెంపు వంటి అంశా లపై చర్చించారు. అదేవిధంగా చీడ, పీడా బెడద లేకుండా సాగు చేసే విధానంపై అక్కడి శాస్త వేత్తలను అడిగి తెలుసుకున్నారు.
తెలంగాణ రైతులు ప్రధానంగా సాగుచేస్తున్న వరి, పత్తి, మొక్క జొన్న పంటలపై చర్చించారు. పంటల మార్పిడిలో భాగంగా తెలంగాణలో వరి ఆధారిత సాగు విధానానికి ప్రత్యామ్నాయంగా శనగ, మిల్లెట్లు, వేరుశెనగ వంటి పంటల మార్పిడిని ప్రోత్సహించాలనే అంశంపై కూడా చర్చించారు. మాజీప్రధాని ఇందిరాగాంధీ దూరదృష్టితో తెలం గాణ ప్రాంతంలో ఇక్రిశాట్ ను ఏర్పాటు చేసి నట్లు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి గుర్తుచేశారు.
భారత దేశంతోపాటు ఇతర దేశాలకు ఆహార ధాన్యాల కొరత రాకుండా ఇక్రిశాట్ సేవలు అంది స్తుందని కొనియాడారు. కమిషన్ బృందం ఇక్రిశాట్ విజిట్ లో తెలుసుకున్న అంశాలపై త్వరలో రాష్ట్ర ప్రభు త్వానికి ఓ నివేదిక అందిస్తామని తెలిపారు. తెలం గాణ రైతాంగం సైతం పంటల మార్పిడి విధానం అవలం బించాలని తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఇచ్చే ఆరుతడి పంటలు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.
ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డితోపాటు రైతు కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, గడుగు గంగా ధర్, భవానీరెడ్డి, మెంబర్ సెక్రటరీ గోపాల్, కమిషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో వరి ఆధారిత సాగు విధానానికి ప్రత్యామ్నాయంగా శనగ, మిల్లెట్లు, వేరుశెనగ వంటి పంటల మార్పిడిని ప్రోత్సహించాలనే అంశంపై చర్చించారు.

# డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీసులకు రూ.6 కోట్లు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయాల కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్థిక శాఖ పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. రాష్ట్రంలోని జిల్లా కేంద్రం ఖమ్మంలో కొత్త క్యాంపు కార్యాలయం నిర్మాణం, మధిరలోని క్యాంపు కార్యాలయంలో మరమ్మతులకు అవసరమైన రూ.6 కోట్లకు పరిపాలనా అనుమతులు విడివిడిగా మంజూరు చేసింది. ఖమ్మంలోని ఎన్నెస్పీ క్వార్టర్స్ లైన్‌లో ఇప్పటికే ఉన్న క్యాంపు కార్యాలయం స్థలంలో కొత్తది నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.4.50 కోట్లకు అనుమతి వచ్చింది. అలాగే డిప్యూటీ సీఎం సొంత నియోజకవర్గమైన మధిరలోని క్యాంపు కార్యాలయంలో మరమ్మతుల కోసం రూ.1.50కోట్ల నిధులకు కూడా ఆర్థిక శాఖ పాలనా అనుమతినిచ్చింది.

## మత్స్యకారులకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మత్స్యకారులకు చేపలను విక్రయించేందుకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత 2025-26 సంవత్సరానికి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద తొలుత హైదరాబాద్ జిల్లాలోని అర్హులైన మత్స్యకారులకు మత్స్య శాఖ ఐస్ బాక్స్‌లతో కూడిన 16 సబ్సిడీ ద్విచక్ర వాహనాలను మంజూరు చేసింది. చేపల అమ్మకానికి మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడిన ఈ పథకం కింద ద్విచక్ర వాహనాలకు సంబంధించి ప్రతి యూనిట్ ధర 75 వేల రూపాయలు కాగా, జనరల్ కేటగిరీ లబ్ధిదారులకు 30 వేల రూపాయలు, మహిళలకు 45 వేల రూపాయలను రాష్ట్ర మత్స్య శాఖ అధికారులు మంజూరు చేయనున్నారు. అయితే దరఖాస్తుదారులు చేపల అమ్మకాలలో ముందస్తు అనుభవం కలిగి ఉండాలని అధికారులు నిబంధన విధించారు. అంతేకాకుండా సంబంధిత లబ్దిదారునికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం తప్పనిసరి. అంతేకాకుండా గతంలో ఇటువంటి పథకాల కింద ఇప్పటికే ప్రయోజనాలను పొందిన వారు మాత్రం ఈ ద్విచక్ర వాహన పథకానికి అర్హులు కారని స్పష్టం చేశారు.

## ఒబిసి జాబితాలో మరో 40 కులాలను చేర్చాల్సిందే

### ఆ తర్వాతే రాష్ట్రంలో జనగణన ప్రారంభించాలి

### ఆ దిశగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ బిసి కమిషన్ లేఖ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణకు చెందిన మరో 40 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాకనే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జనగణనను రాష్ట్రంలో చేపట్టాలని తెలంగాణ బిసి (వెనకబడిన తరగతుల ) కమిషన్ స్పష్టం చేసింది. ఈ విషయమై బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు కమిషన్ లేఖ రాసింది. తెలంగాణ రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా గుర్తించడం జరిగిందని, కానీ కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను చేర్చడం జరగలేదని గుర్తు చేసింది. ఈ పరిస్థితుల్లో జనగణన చేపడితే తెలంగాణలో బీసీల సంఖ్య తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని లేఖలో కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరింది. లేనిపక్షంలో తెలంగాణలో ఉన్న బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం ఉందని పేర్కొంది.

## కెజిబివి, యుఆర్ఎస్, సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలపై మూడు దశల పోరాటం

### 20న చలో అసెంబ్లీ.. టిఎస్‌యుటిఎఫ్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో మరియు పట్టణ గురుకులాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తాత్సార వైఖరికి నిరసనగా దశలవారీగా పోరాటం చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకటి ఆందోళన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నా వేతనాలు అరకొరగానే ఉన్నాయన్నారు. గతంలో చేసిన అనేక పోరాటాల సందర్భంలో సర్వీసు కండీషన్లకు సంబంధించి అధికారులు ఇచ్చిన హామీలు అమలు జరగకపోగా గత సంవత్సరం 29 రోజులు సమ్మెచేసిన సమయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో జరిగిన చర్చల సందర్భంగా అంగీకరించిన అంశాలు కూడా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు.

## ఒక్క చుక్క చాలు... ప్రాణం ఖతం

### పారాక్వాట్ గడ్డిమందు దుష్ప్రభావంపై వైద్యుల ఆందోళన

### పిచికారీ సమయంలో జాగ్రత్తగా ఉండాలని రైతులకు హెచ్చరిక

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** పారాక్వాట్ పాయిజనింగ్ (గడ్డిమందు) దుష్ప్రభావంపై దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ రసాయన మందు ఒక్క చుక్కతో మనిషి ప్రాణాలు పోతాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారాక్వాట్‌ని బ్యాన్ చేయాలని వైద్యులతోపాటు ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే పలు దేశాల్లో బ్యాన్ చేసిన ఈ పారాక్వాట్ మనకెందుకన్న ప్రశ్న వినిపిస్తోంది. ఏటా వేలాది మంది పారాక్వాట్ పాయిజనింగ్‌తో ఆసుపత్రి పాలవుతుండగా ఒకరిద్దరు కూడా కోలుకోటవం కష్టమేనని తెలుస్తోంది. గడ్డి మందులో పారాక్వాట్ డైక్లోరైడ్ అనే పాయిజన్ ఉంటుంది. పంటలపై పిచికారి సమయంలో, ఇంకేదైనా సందర్భంలో ఇది మనిషి శరీరంలోకి వెళ్లినప్పుడు వెంటనే ఊపిరితిత్తులు, లివర్, కిడ్నీల్లోకి వెళుతుంది. తక్కువ మోతాదులో శరీరంలోకి ప్రవేశించినా వెంటనే అవయవాలు విష ప్రభావానికి గురై మనిషి ప్రాణాలు కోల్పోతారు. అయితే పారాక్వాట్‌కు యాంటీడోస్ లేకపోవడం వల్ల ప్రజలను కాపాడలేకపోతున్నామని, కొన్ని పాయిజనింగ్‌కు యాంటీడోట్ ఉన్నందునే ప్రాణాలు కాపాడగలుగుతున్నామని వైద్యులు వివరిస్తున్నారు. వాస్తవానికి ఏదైనా కెమికల్‌కు అనుమతి ఇవ్వడానికి అగ్రికల్చర్ కింద ఎక్స్ పర్ట్ కమిటీ ఉంటుందని, వాళ్లు రివ్యూ చేసినప్పుడు ఈ గడ్డి మందును ఆత్మహత్యకు ఉపయోగిస్తారనే ఇన్ఫర్మేషన్ వాళ్ల దగ్గర లేదని చెబుతున్నారు.

ఇక పారాక్వాట్ గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు యత్నిస్తున్న వాళ్లలో కేవలం ఒక్క శాతం మాత్రమే బతికే అవకాశం ఉందని, పారాక్వాట్‌కు యాంటీడోస్ లేకపోవడం వల్ల రక్షి ంచలేక పోతున్నామని ప్రముఖ వైద్యులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో ఈ గడ్డి మందును పిచికారి చేసేటప్పుడు రైతులు, కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతుండడంతో చర్మం ద్వారా, శ్వాస తీసుకునేటప్పుడు శరీరంలోకే ప్రవేశిస్తోంది. తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల పలువురు రైతులు ఆసుపత్రిపాలవుతున్నారు.

# 99 రోజులపాటు ప్రజాపాలన

### ప్రగతి ప్రణాళిక విజయవంతంపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి టెలికాన్ఫరెన్స్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి.కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జ్ మంత్రితో సన్నాహక సమా వేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియో జక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగిన మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందన్నారు.

## పూడికతీతలో భాగంగానే అన్నారం బ్యారేజీ వద్ద ఇసుక తవ్వకం

### స్పష్టం చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం (సరస్వతి) బ్యారేజీ వద్ద ఇసుకతవ్వకం వెనక వాణిజ్యపరమైన అంశాలు ఏవీ లేవని తెలంగాణ నీటిపారుదలశాఖతోపాటు రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్పష్టం చేసింది. ఇది వాణిజ్యపరంగా ఇసుకను అమ్ముకోవడానికి చేస్తున్న తవ్వకం కాదని, కేవలం బ్యారేజ్ భద్రతను పరీక్షి ంచడానికి చేపట్టిన పూడికతీత అని తేల్చిచెబుతోంది.

గత రెండు సీజన్లలో సుమారు 10 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో బ్యారేజ్ పిల్లర్ల చుట్టూ సుమారు 15 అడుగుల (5 మీటర్లు) ఎత్తు వరకు ఇసుక పేరుకుపోయిందని అధికారులు వెల్లడించారు. దీంతో గేట్లను కిందకు దించడం అసాధ్యంగా మారిందని చెప్పారు. మేడిగడ్డ తరహాలో ఇక్కడ కూడా లీకేజీలు ఉన్నాయన్న అనుమానంతో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగిందని, బ్యారేజ్ పటిష్టతను తెలుసుకోవడానికి జియోటెక్నికల్, జియోఫిజికల్ వంటి 9 రకాల కీలక పరీక్షలు నిర్వహించాలని సూచించిందన్నారు.

ఈ నేపథ్యంలో బ్యారేజ్ పునా దులు ఎంత లోతులో ఉన్నాయి?, పిల్లర్ల కింద సిమెంట్ బ్లాకులు సురక్షితంగా ఉన్నాయా? అనే విషయాలు తెలుసుకోవాలంటే భూమి లోపలికి రంధ్రాలు చేసి పరీక్షలు చేయాల్సి ఉంటుందని గుర్తు చేస్తున్నారు.

అయితే అక్కడ 15 అడుగుల మేర ఉన్న ఇసుక అడ్డంకిగా మారడంతో ఆ ఇసుకను తొలగిస్తేనే శాస్త్రవేత్తల బృందం పరీక్షలు చేయగలదని స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రభుత్వం ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి, సుమారు 9 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను తొలగించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఇసుక తీసే సమయంలో బ్యారేజ్ నిర్మాణానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇరిగేషన్ ఇంజనీర్ల బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని ఉన్నతాధికారులు వెల్లడించారు. పిల్లర్ల చుట్టూ ఇప్పటికే గ్రౌటింగ్ పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.

ఇక్కడి నుంచి తీసిన ఇసుకను ఆన్‌లైన్ బుకింగ్ ప్రాసెస్‌లో నిబంధనల ప్రకారమే విక్రయి స్తున్నామని, ఇందులో ఎటువంటి అక్రమాలు లేవని అధికారులు పేర్కొంటున్నారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో వెనుకబడిన సింగరేణి

### 19.98 మిలియన్ టన్నులు లోటు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో సింగరేణి వెనుకబడిపోయింది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో మరో 25 రోజుల్లో ముగియనుండగా, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునే అవకాశాలు కనిపించడం లేదు. ఈ నెలాఖరుకు 19.30 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఒక నెలలో 4.5 నుంచి 5మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసేందుకు ప్రయాస పడుతున్న సింగరేణి, 19.5మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడం అసాధ్యమవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం 72 మిలియన్ టన్నుల వార్షిక లక్ష్యాన్ని ఎంచుకున్న సింగరేణి 2025 ఏప్రిల్ నుండి గత నెలాఖరు వరకూ 19.98 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిలో వెనుకంజలో ఉంది. 64.68 మిలియన్ టన్నులు చేయాల్సి ఉండగా, 52.70 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసింది.

ఈ లెక్కన ఫిబ్రవరి వరకు 81శాతం మాత్రమే ఉత్పత్తిని సాధించింది. దీంతో ఒక్క ఈ నెలలోనే సుమారు 20 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉంది. అంటే రోజు 6.5లక్షల టన్నుల బొగ్గును సింగరేణి ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. కానీ 1.5 లక్షల టన్నులు మాత్రమే సింగరేణిలో ఉత్పత్తి జరుగు తున్నది. ఈ లెక్కన మార్చి 31వరకు 4 నుంచి 5 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి చేసే అవ కాశాలున్నాయి. అలాగే ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకు నుంచి కూడా సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది.

కానీ రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడంలో సింగరేణి వైఫల్యంతో నైనీ బొగ్గు బ్లాకు నుంచి బొగ్గు ఉత్పత్తిని నిలిపివేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా నైనీ బ్లాక్ నుంచి రావాల్సిన 4 మిలియన్ టన్నుల బొగ్గు కూడా ఉత్పత్తి చేయలేకపోయింది.

## టిజిఎస్‌ఆర్టీసీలో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

### ఉద్యోగుల భద్రతకే తొలి ప్రాధాన్యత

### ఆర్టీసీ ఎండి వై.నాగిరెడ్డి



**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, వర్క్‌షాప్‌లు మరియు ఉత్పత్తి యూనిట్లలో భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ సంస్థ ఎండీ వై. నాగిరెడ్డి తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా బుధవారం అన్ని యూనిట్లలో భద్రతా దినోత్సవాన్ని నిర్వహించి, సిబ్బందికి భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించామని వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

కార్పొరేషన్‌లో పనిచేసే ప్రతి ఉద్యోగి, సూపర్వైజర్‌ల భద్రత సంబంధిత అధికారులు తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల భద్రతే తమ ప్రధాన ధ్యేయమని, బస్ డిపోలు , వర్క్‌షాప్‌లలో భారీ యంత్రాలు, వెల్డింగ్ పరికరాలు, ఇంధన నిర్వహణ వంటి క్లిష్టమైన పనులు చేసేటప్పుడు కార్మికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

ప్రతి సంవత్సరం మార్చి 4న జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఈ ఏడాది వారం రోజుల పాటు అట్టడుగు స్థాయి వరకు అవగాహన కల్పించేలా భద్రతా వారోత్సవాలు నిర్వహించేలా అన్ని గ్యారేజీలు, జోనల్ వర్క్‌షాప్‌లు మరియు బాడీ బిల్డింగ్ యూనిట్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సురక్షి తమైన పని వాతావరణం వల్ల ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ లభించడమే కాకుండా సంస్థ ప్రతిష్ట కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు సిహెచ్ వెంకన్నతోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొని భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

## మహిళా సంఘాలకు ప్రమాద బీమాతో అద్భుత ప్రయోజనాలు

### ఇప్పటి వరకు 231 మంది బాధితులకు ప్రమాద బీమా చెల్లింపు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక బీమా పథకాలు వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్న క్రమంలో వారికి సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ఈ పథకాల అమలును వేగవంతం చేశారు. సాధారణంగా మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండి బ్యాంకు రుణాలు పొందిన వారు అకస్మాత్తుగా మరణిస్తే ఆ రుణ భారం వారి కుటుంబంపై పడటమే కాకుండా.. మిగిలిన సంఘ సభ్యులపై కూడా ఆర్థిక ఒత్తిడి ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకులు సదరు సంఘాలను బ్లాక్ లిస్టులో పెట్టడం వల్ల కొత్త రుణాలు అందక అనేక సంఘాలు మూతపడే పరిస్థితి ఏర్పడేది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తూ సభ్యురాలు మరణించినా ఆమె కుటుంబం రోడ్డున పడకుండా ఉండేలా ప్రభుత్వం రుణ బీమా, ప్రమాద బీమా సౌకర్యాలను కల్పిస్తోంది.ప్రమాదవశాత్తు మహిళా సంఘంలో సభ్యురాలు ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబానికి పది లక్షల రూపాయల భారీ బీమా పరిహారాన్ని అందజేస్తున్నారు. 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 231 మంది బాధితుల కుటుంబాలకు 23 కోట్ల రూపాయలకు పైగా నగదును పంపిణీ చేయడం విశేషం. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు రక్షణ కల్పించే రుణ బీమా పథకం ద్వారా ఇప్పటివరకు దాదాపు 3 వేల క్లెయిమ్స్ పరిష్కారమయ్యాయి. దీనికోసం ప్రభుత్వం 223 కోట్ల రూపాయలకు పైగా నిధులను బ్యాంకులకు చెల్లించింది. ఈ మొత్తం ప్రక్రియ వల్ల లబ్ధిదారుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడమే కాకుండా బ్యాంకులకి మహిళా సంఘాలపై నమ్మకం పెరిగి తిరిగి పెద్ద మొత్తంలో రుణాలు ఇచ్చేందుకు మార్గం సుగమమైంది.

## కాంగ్రెస్ సర్కారుకు విజన్ లేదు.. మిషన్ లేదు

### కమీషన్లతో పాలన నడిపిస్తున్నారు

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సర్కారుకు విజన్ లేదు, మిషన్ లేదు, కేవలం కమీషన్లతో పాలన నడిపిస్తూ, అధికారాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా మారిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఘాటుగా విమర్శించారు. బుధవారం బిజెపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిందని, అదే సమయంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కూడా రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకుంటున్నారు.

ఈ రెండు సంవత్సరాల వ్యవధిలో జరిగిన పరిణామాలను చూస్తే, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇలాంటి పరిస్థితి కనిపించలేదేమో అన్న భావన కలుగుతుంద`న్నారు. గత రెండేళ్లలో సుమారు 60 సార్లు రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల బదిలీలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఇతర ఉన్నతాధికారుల బదిలీలు కూడా దాదాపు 60 సార్లకు పైగానే జరిగాయని తెలిపారు. పరిపాలనలో స్థిరత్వం లేకపోవడం, ఒక స్పష్టమైన దిశా నిర్దేశం లేకపోవడం వల్లే ఇంత భారీ స్థాయిలో బదిలీలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇక ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనల విషయానికొస్తే, తన పదవిని పదిలం చేసుకోవడానికే 60 సార్లకుపైగా ఢిల్లీకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఇది రాష్ట్ర ప్రయోజనాల కంటే వ్యక్తిగత రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని సూచిస్తుందని అన్నారు. మొత్తానికి, ఇది ఒక దశ, దిశలేని ప్రభుత్వం లాగా పనిచేస్తుందని, దూరదృష్టి లోపించిందని, పాలనపై పట్టులేకపోవడమే ఇన్నిసార్లు ఉన్నతాధికారుల బదిలీలకు కారణమని భారతీయ జనతా పార్టీ అభిప్రాయపడుతుందని ప్రభాకర్ స్పష్టం చేశారు. కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించి, అన్ని కలెక్టర్లు కనీసం 10 రోజులు గ్రామాల్లోనే ఉండి ప్రజల్లో తిరగాలని ఆదేశించడం గమనార్హమని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ వ్యాఖ్యానించారు. అంటే గత రెండు సంవత్సరాలుగా అధికారులు గ్రామాల్లో తిరగలేదా? ప్రజలను నేరుగా కలవలేదా? అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతుందని అన్నారు.

ఇదే విషయాన్ని ఇంతకుముందు జరిగిన సిఎల్‌పి సమావేశంలో కూడా ఎమ్మెల్యేలకు జనాల్లోకి వెళ్లాలి, ప్రజల సమస్యలు పట్టించుకోవాలి అని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. రాజ్యసభ ఎన్నికలు బిఆర్ఎస్‌కు ఒక ఆయుధంగా, ఒక అవకాశంగా మారాయని ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ ఫిరాయింపుల అంశం పతాక స్థాయికి చేరుకున్న ఈ తరుణంలో అసలు ఏ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడన్నది తేల్చుకునే అవకాశం వచ్చినప్పటికీ బిఆర్ఎస్ మాత్రం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామా లేదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వకుండా ఉండటం ప్రజల్లో అనుమానాలకు తావిస్తుందన్నారు.

అందుకే బిఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య జరుగుతున్నది స్ట్రీట్ ఫైట్ కాదు, స్ట్రెయిట్ ఫైట్ కాదు కేవలం దూప్ ఫైట్ మాత్రమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు.



## శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి

### 80 మంది వరకూ గల్లంతు..

### 78 మందికిపైగా తీవ్రగాయాలు

**కొలంబో, మార్చి 4:** ఇరాన్ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం తీవ్ర రూపందాల్చింది. గల్ఫ్ కంట్రీస్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేస్తుంటే ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడి చేస్తున్నాయి. ఈ క్రమంలో శ్రీలంక తీరంలోని ఐరిస్ డేనా అనే ఇరాన్ యుద్ధ నౌకపై బుధవారం అమెరికన్ సబ్‌మెరైన్ దాడి చేసింది. ఈ దాడిలో నౌకలోని 101 మంది వరకు గల్లంతైనట్లు సమాచారం. అలాగే 78 మందికిపైగా గాయపడ్డట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన సమయంలో నౌకలో 180 మంది వరకు ఉన్నట్లు అంచనా. ఈ విషయాన్ని శ్రీలంక నేవీ, రక్షణ శాఖ ధృవీకరించాయి. ఈ దాడి నేపథ్యంలో బాధితుల్ని రక్షించేందుకు శ్రీలంక నావికాదళం సహాయక చర్యలు ప్రారంభించింది. దాడికి గురైన నౌక నుంచి అందిన ఎమర్జెన్సీ కాల్‌తో శ్రీలంక నేవీ రంగంలోకి దిగింది. శ్రీలంక దక్షిణ తీరానికి 40 నాటికల్ మైళ్ల దూరంలో, గాలె ప్రాంతంలో ఉదయం 5.00 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు శ్రీలంక నేవీ 32 మందిని రక్షించినట్లు ప్రాథమిక సమాచారం. బాధితుల్ని తీర ప్రాంతంలోని ఆస్పత్రికి తరలించారు. శ్రీలంక విదేశాంగ మంత్రి హెరాత్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేపడతామని ఆయన ప్రకటించారు. ఈ ప్రమాదం నేపథ్యంలో తీర ప్రాంతంలో భద్రతను మరింత పెంచినట్లు హెరాత్ తెలిపారు. ఈ ఘటనపై మరింత సమాచారం రావాల్సి ఉంది. మరోవైపు ఇరాన్ ఇజ్రాయెల్, యూఎస్ యుద్ధాన్ని ఆపాలని శ్రీలంక కోరింది.

## టీచర్ల జీతాలు తగ్గవు

### విద్యా కమిషన్ నివేదికపై త్వరలో చర్యలు: కె.కేశవరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి4:** విద్యా కమిషన్‌పై తెలిసి తెలియప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అన్నారు. చాలా మందిని కన్సల్ట్ అయ్యాకే కమిషన్ రిపోర్టు తయారు చేసిందని అన్నారు. విద్యాకమిషన్ కమిషన్ ఇచ్చిన నివేదికను అమల్లోకి తీసుకొస్తామన్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, విద్యా కమిషన్ నివేదికపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. టీచర్ల జీతాల వివాదంపై స్పందిస్తూ సమాజంలోని విద్యార్థులు దారిప్పిపోకుండా వారిని ప్రయోజకులను చేస్తున్న ఉపాధ్యాయుల సేవలకు విలువ కట్టలేమని అన్నారు. ఉపాధ్యాయుల జీతాల అంశాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని చెప్పారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఉన్నారా? స్కూల్, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఒక్కరైనా ఉన్నారని చెప్పగలరా? అని ప్రతిపక్షాలు చేసిన విమర్శలను కేశవరావు ఖండించారు. కమిషన్ లో విద్యావేత్తలు ఎందుకు లేరని ప్రశ్నించారు. ఆకునూరి మురళీ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించి సిఫార్సుల్లో టీచర్లు, అధ్యాపకుల జీతాల అంశం వివాదాస్పదం అయింది. టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు అధికంగా ఉన్నాయని, వీటిని రాబోయే రోజుల్లో హేతుబద్ధీకరించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సిఫార్సుపై ప్రతిపక్షాలు, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ అంశంలో ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం స్పందించిన కేశవరావు జీతాల అంశాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### రెసిడెన్షియల్ సొసైటీ కార్యదర్శి బోయి విజయేందిర

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 100శాతం ఉత్తీర్ణతను సాధించాలని సిబ్బందిని రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి బోయి విజయేందిర ఆదేశించారు. పదో తరగతి గుర్తించిన 3శాతం విద్యార్థులు, ఇంటర్‌లో 14శాతం స్టార్ కెటగిరి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జీవితంలో విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలనే లక్ష్యంతో అధ్యాపకులు, సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ మేరకు హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని ప్రధాన కార్యాలయం నుండి జిల్లా కో-ఆర్డినేటింగ్ అధికారులు, జోనల్ అధికారులు, మల్టీ జోనల్ అధికారులతో బుధవారం జూమ్ ద్వారా సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కార్యదర్శి గీత, సంయుక్త కార్యదర్శి సాక్రు నాయక్, సంయుక్త కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో విద్యా ప్రగతి, విద్యార్థుల సంక్షేమం, సంస్థల నిర్వహణ, పరిపాలనా ప్రమాణాలపై సమీక్ష నిర్వహించిన కార్యదర్శి విజయేందిర పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా ఫోన్ మిత్ర సదుపాయాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. కుటుంబసభ్యులు, స్నేహితులతో స్వేచ్ఛగా మాట్లాడుకునేలా ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఆందోళన లేదా మానసిక ఒత్తిడితో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి తక్షణ సహాయం అందించాలని ఆమె ఆదేశించారు. నెగెటివ్ ఆలోచనల నుండి బయటపడేందుకు లైఫ్ సేవింగ్ గ్రూపులను చురుకుగా భాగస్వామ్యం చేయాలని సూచించారు. పరీక్షల ముందు ఆందోళనకు గురయ్యే విద్యార్థులకు కౌన్సిలర్ల ద్వారా ప్రత్యేక సహాయం అందించాలన్నారు. ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించాలని గురుకులాల ఉన్నతాధికారులను ఆదేశించారు.

## ప్రేగ్ చెస్ ఫెస్టివల్‌లో గుకేష్ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు 2026 ప్రేగ్ చెస్ ఫెస్టివల్‌లో తన పోరాటాన్ని ఓటమితో కొనసాగించాడు. చెకియాలో జరిగిన తన చివరి నాలుగు ఆటలలో మూడవ ఓటమిని చవిచూశాడు. తెల్లటి పావులతో ఆడుతున్న గుకేష్, ఎండ్‌గేమ్‌లో జరిగిన పెద్ద పొరపాటు కారణంగా 48 కదలికలలో తన దేశస్థుడు అరవింద్ చితంబరంకు తలవంచాడు. ఉజెబికిస్తాన్‌కు చెందిఇన నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ చేతిలో 5వ రౌండ్ ఓటమి తర్వాత ఇది అతని వరుస రెండవ ఓటమి. దీంతో అతను ఇప్పుడు 6 ఆటలలో కేవలం 1.5 పాయింట్లతో చివరి స్థానానికి పడిపోయాడు. మరోపక్క డిఫెండింగ్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ అరవింద్ చితంబరం తన రెండు మ్యాచ్‌ల పరాజయాల పరంపరను ముగించాడు. తాజాగా గుకేష్‌పై గెలుపుతో 2.5 పాయింట్లతో సంయుక్తంగా 6వ స్థానంలో ఉన్నాడు. అతను ప్రస్తుత నాయకుడు నెదర్లాండ్స్‌కు చెందిన జోర్డెన్ వాన్ ఫారెస్ట్ కంటే రెండు పాయింట్లు వెనుకబడి ఉన్నాడు. అతని టైటిల్‌ను కాపాడుకోవడం అతనికి ఇంకా 3 ఆటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఏడో రౌండ్‌లో అతను ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ యాకుబ్బోవ్‌తో తలపడనుండగా, గుకేష్ ఇరానియన్ గ్రాండ్ మాస్టర్ పర్హామ్ మగ్సూద్లూతో తలపడనున్నాడు. ప్రేగ్‌లో 19.5 రేటింగ్ పాయింట్లను కోల్పోయి, లైవ్ నీఃదిని క్లాసికల్ రేటింగ్స్‌లో 20వ స్థానానికి పడిపోయిన గుకేష్ తిరిగి తన ఆధిక్యాన్ని సంపాదించాలనే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇక ఛాలెంజర్స్ విభాగంలో, గ్రాండ్‌మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్, గ్రాండ్‌మాస్టర్ సూర్య శేఖర్ గంగూలీ ఇద్దరూ తమ తమ ఆరో రౌండ్ ఆటలలో డ్రాగా ముగిసారు.

## బిల్లీ జీన్ కింగ్ కప్: ఐదుగురు సభ్యుల జట్టు ఎంపిక



వైష్ణవి అరంగేట్రం

**న్యూఢిల్లీ:** బిల్లీ జీన్ కింగ్ కప్-2026 కోసం భారత్ జట్టు ఖరారైంది. ఏప్రిల్ 7వ తేదీ నుండి 11 వరకు డిఎల్‌టిఎ స్టేడియంలో జరిగే బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓషియానియా గ్రూప్ టోర్నమెంట్ కోసం ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ (ఎఐటిఎ) ఐదుగురు సభ్యుల జట్టును ప్రకటించింది. వైదేహీ చౌదరి రిజర్వ్ ప్లేయర్‌గా ఉన్న జట్టులో సహజ యమలపల్లి, వైష్ణవి అడ్కర్, శ్రీవల్లి భమిడిపాటి, రుతుజా భోసాలే, అంకిత రైనాలకు చోటు దక్కింది. వైషాన్వి బిజెకె కప్‌లో అరంగేట్రం చేయనుంది. సానియా మీర్జా తర్వాత డబ్ల్యూ100 ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ మహిళల సింగిల్స్ క్రీడాకారిణిగా 21 ఏళ్ల ఆమె రికార్డు పుస్తకాల్లో తన పేరును లిఖించుకుంది.

అయితే, ఆమె బెంగళూరు ఓపెన్ 2026లో రన్నరప్‌గా నిలిచింది. ఇక విశాల్ ఉప్పల్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. మరియు రాధిక కనిత్కర్ కోచ్‌గా ఎంపికయ్యారు. ప్రొఫెషనల్ సెలక్షన్ కమిటీ సమావేశంలో ఈ జట్టును ఖరారు చేశారు. ఈ టోర్నమెంట్‌లో ఇండోనేషియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, న్యూజిలాండ్, థాయిలాండ్, మంగోలియా పాల్గొంటాయి. అన్ని జట్లు ఒకదానితో ఒకటి రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఆడతాయి. ప్రతి టై బెస్ట్ ఆఫ్ త్రీ మ్యాచ్‌గా ఉంటుంది. ఇందులో రెండు సింగిల్స్, ఒక డబుల్స్ మ్యాచ్ ఉంటాయి. ఈ ఏడాది చివర్లో జరగనున్న బిల్లీ జీన్ కింగ్ కప్ ప్లేఆఫ్‌లకు అగ్ర రెండు జట్లు అర్హత సాధిస్తాయి. గత సంవత్సరం, ఆతిథ్య భారత్ బిల్లీ జీన్ కింగ్ కప్ ప్లేఆఫ్‌లకు అర్హత సాధించింది. కానీ నెదర్లాండ్స్, స్లోవేనియా చేతిలో ఓడిపోయిన తర్వాత ప్లే ఆఫ్‌లను ముగించింది.



### ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్‌లో

## సాత్విక్-చిరాగ్ నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్‌లో భారత్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ నిరాశపరచింది. బర్మింగ్‌హామ్‌లో బుధవారం జరిగిన ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్-2026 లో బుధవారం భారత పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ మలేషియాకు చెందిన ఆరోన్ తాయ్-ఖై జింగ్ కాంగ్ చేతిలో జరిగిన 32వ రౌండ్ మ్యాచ్‌లో ఓడిపోయారు. ప్రపంచ నంబరు 4 జంట అయిన ఈ భారత్ డబుల్స్ జోడీ 42 నిమిషాల్లో 23-21, 21-12 తేడాతో ఓడిపోయి పోటీ నుంచి నిష్క్రమించింది. రెండు గేమ్ పాయింట్లను కాపాడుకుని స్కోరును 20-20తో సమం చేసే వరకు భారత జట్టు తొలి ఆటలో ఎక్కువ భాగం వెనుకబడి ఉంది. కానీ మలేషియా జంట ఓపెనర్‌ను కైవసం చేసుకోవడానికి నిర్ణయాత్మక పాయింట్లు సాధించింది. ఇక రెండో గేమ్ ఏకపక్షంగా సాగింది. ఒక దశలో రాంకిరెడ్డి మరియు శెట్టి ఏడు పాయింట్లతో వెనుకబడి ఉన్నారు.

# నేడే రసవత్తర పోరు

### క్లైమాక్స్‌కు టి20 వరల్డ్ కప్

### సెమీ ఫైనల్లో భారత్, ఇంగ్లండ్ ఢీ




**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు వచ్చేసింది. ఈ నెల 5న ముంబైలోని వాంఖడే స్టేడియం సాక్షిగా భారత్, ఇంగ్లాండ్ జట్లు రెండో సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య టీ20 పోరు ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. అయితే ఈ మెగా ఫైట్‌కు ముందు అభిమానులను ఒకే ఒక ప్రశ్న వేధిస్తోంది. వాతావరణ శాఖ చెబుతున్నట్లుగా ఒకవేళ వరుణుడు కన్నెర్ర చేసి మ్యాచ్‌ను అడ్డుకుంటే పరిస్థితి ఏంటి, గెలుపోటములు ఎలా నిర్ణయిస్తారు, ఏ జట్టు నేరుగా ఫైనల్‌కు వెళ్తుంది అనేది పెద్ద ప్రశ్న అయింది. నౌకౌట్ మ్యాచ్‌ల కోసం ఐసీసీ ప్రత్యేకంగా రిజర్వ్ డే సౌకర్యాన్ని కల్పించింది. అంటే, ఈ నె 5న వర్షం పడి మ్యాచ్ జరగకపోతే, మరుసటి రోజు 6న ఆ మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ఒకవేళ 5 న మ్యాచ్ మొదలై, మధ్యలో వర్షం వస్తే ఎక్కడైతే ఆట ఆగిపోయిందో అక్కడి నుంచే రిజర్వ్ డే రోజున కొనసాగిస్తారు. ఫలితం మైదానంలోనే తేలాలన్నది ఐసీసీ ముఖ్య ఉద్దేశం. కానీ ఒకవేళ దురదృష్టవశాత్తూ మార్చి 5, 6 తేదీల్లో కూడా వర్షం తగ్గకుండా, ఒక్క బంతి కూడా పడకుండా మ్యాచ్ రద్దయితే మాత్రం టీమిండియాకు భారీ షాక్ తగిలే అవకాశం ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం రెండు రోజులూ వర్షం వల్ల మ్యాచ్ సాధ్యం కాకపోతే, సూపర్ 8 దశలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జట్టుకే ఫైనల్ టికెట్ దక్కుతుంది. ఇక్కడే భారత్‌కు చిక్కు వచ్చి పడింది. సూపర్ 8లో ఇంగ్లాండ్ ఆడిన మూడు మ్యాచుల్లోనూ గెలిచి అజేయంగా నిలిచింది. కానీ, భారత్ రెండు మ్యాచుల్లో గెలిచి, ఒక మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఈ లెక్కన చూస్తే, వర్షం వల్ల మ్యాచ్ పూర్తిగా రద్దయితే ఇంగ్లాండ్ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. అందుకే భారత అభిమానులు ఇప్పుడు ఆకాశం వైపు చూస్తూ వర్షం పడకూడదని కోరుకుంటున్నారు. ఇక ఇప్పటివరకు ఈ రెండు జట్లు 29 సార్లు తలపడగా భారత్ 17 సార్లు, ఇంగ్లాండ్ 12 సార్లు విజయం సాధించాయి. వరల్డ్ కప్ చరిత్ర చూస్తే 2022 సెమీఫైనల్లో ఇంగ్లాండ్ భారత్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది. 2024 సెమీఫైనల్లో భారత్ ప్రతీకారం తీర్చుకుని ఇంగ్లాండ్‌ను ఇంటికి పంపింది. ఇప్పుడు మూడోసారి సెమీఫైనల్ సమరానికి రంగం సిద్ధమైంది. అదృష్టం ఎవరిని వరిస్తుందో, వరుణుడు ఎవరికి సహకరిస్తాడో చూడాలి.



## ఐటిఎఫ్ 35లో రెండో రౌండ్‌కు అంకిత, జీల్

### భారత్‌కు మిశ్రమ ఫలితాలు

**న్యూఢిల్లీ:** ఐటీఎఫ్ డబ్ల్యూ35 లో భారత స్టార్లు అంకిత రైనా-జీల్ దేశాయ్ రెండవ రౌండ్‌కు దూసుకెళ్లారు, అయితే కర్ణాటకకు చెందిన సోహా-సాదిక్ తొలి దశలోనే నిష్క్రమించారు. బుధవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఎనిమిదో సీడ్ అంకిత రైనా అద్భుతమైన ప్రదర్శన చేసి తన తోటి భారత క్రీడాకారిణి సోనాల్ పాటిల్‌ను 6-1, 6-3 తేడాతో ఓడించింది. పాటిల్ తొలి గేమ్‌లో సర్వీస్‌ను పట్టుకోవడం ద్వారా ఆటను ప్రారంభించింది. కానీ రైనా త్వరగా నియంత్రణ సాధించి, తదుపరి ఆరు గేమ్‌లను గెలుచుకుని మొదటి సెట్‌ను ఆధిక్యంలో ముగించింది. రెండవ సెట్ ప్రారంభంలోనే ఇదే తరహాలో సాగింది, రైనా 3-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రైనా 5-2కి చేరుకుని మ్యాచ్‌ను ముగించే అవకాశం ఉన్నట్లు కనిపించినప్పటికీ, పాటిల్ తిరిగి పోరాడి 5-3తో స్కోరును సాధించాడు. అయితే, తరువాతి ఆటలో రైనా తదుపరి రౌండ్‌లో ఆధిక్యంతో మ్యాచ్‌ను ముగించింది. ఐదవ సీడ్ జీల్ దేశాయ్ కూడా తన తోటి భారత క్రీడాకారిణి జెన్నిఫర్ లుయిఖమ్‌పై పురోగతి సాధించింది. దేశాయ్ స్థిరమైన బేస్‌లైన్ ఆటతో 6-2తో ప్రారంభ సెట్‌ను గెలుచుకుంది. రెండవ సెట్‌లో ఆమె 2-1 ఆధిక్యాన్ని సాధించి చివరి రౌండ్‌లో తన స్థానాన్ని భద్రపరచుకుంది. టాప్ సీడ్ జాస్మిజ్న్ గింబ్రేరే 6-2, 6-1 తేడాతో ఐశ్వర్య జాదవ్ పై విజయం సాధించగా, ఆరో సీడ్ థాసపోర్న్ నక్లో కూడా వలేరియా సావినిఖ్ పై 6-3, 6-2 తేడాతో విజయం సాధించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.

# ఆర్థిక వృద్ధిలో మహిళలు


అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..

**మహిళా సాధికారత లేకుండా దేశ శ్రేయస్సుని ఊహించలేం అది సాధించాలంటే.. విధానాల్లో మార్పులతో పాటు సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం ఎంతో అవసరం.**

ప్రపంచ జనాభాలో సగం మంది మహిళలే. అదే మన దేశానికి వస్తే ప్రతి 100 మంది పురుషులకు 1020 మంది మహిళలు ఉన్నారంటోంది తాజా ఆర్థిక సర్వే. అందుకని దేశ జిడిపిలోనూ వీరి వాటా ఎక్కువే అనుకుంటే మాత్రం మీరు పొరపడినట్లే. ఎలాగంటారా? ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 9 శాతంగా ఉన్న మహిళా అక్షరాస్యత ఇప్పుడు 77 శాతానికి చేరింది. ఎంతోమంది ఆడపిల్లలు ఉన్నతంగా చదివినా.. సంప్రదాయాలు, కట్టుబాట్లు.. వంటి వాటి కారణంగా ఉపాధికోసం గడప దాటడం లేదు. దీనికి పని వాతావరణంలో సమస్యలు, వేతనాల్లో వ్యత్యాసాలు, లైంగిక వేధింపులు.. వంటి మరెన్నో అంశాలు తోడై వారిని ఆర్థిక సాధికారత దిశగా అడుగు వేయనీయడం లేదు. అలాగని వారు ఏ పనీ చేయరనుకునేరు.. ఇంటి పట్టునే ఉండి ఇల్లాళ్లు చేసే శ్రమకి లెక్క కట్టడం, విలువ చెప్పడం కష్టమే. దీంతో పడ్డ కష్టానికి ప్రతిఫలంగా ఆదాయం అందుకోలేకపోవడం, ఇతరత్రా మరెన్నో కారణాలు.. దేశ జిడిపిలో మహిళల భాగస్వామ్యాన్ని తక్కువగా చూపిస్తున్నాయి. మరో పక్క అభివృద్ధి చెందిన దేశాల జీడిపిలో మగువల వాటా చాలా ఎక్కువగా ఉంది. 2015 నాటి లెక్కల్నే పోల్చి చూసుకుంటే చైనా, తూర్పు ఐరోపా, మధ్య ఆసియాలో అత్యధికంగా జీడిపిల్లో స్త్రీల వాటా 41 శాతం ఉంటే, ఉత్తర అమెరికాలో 40 శతం వాటా వీరిదే. మొత్తంగా ప్రపంచ జిడిపి సగటుని లెక్కించినా 37 శాతం మహిళల నుంచే వస్తోంది. కానీ, భారత్ విషయానికి వస్తే అది 17-18 శాతంగానే ఉంది.

**అది సరిపోదు...** గతంతో పోలిస్తే కార్పొరేట్ బోర్డు రూముల్లో లింగ వైవిధ్యాన్ని సాధించగలిగాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌ల పరంగా భారతదేశం మూడో అతిపెద్ద ఎకోసిస్టమ్‌ని కలిగి ఉంది. వీటిల్లో పదిశాతం స్టార్టప్‌లకు మహిళలే యవస్థాపకులుగా ఉన్నారు. ప్రస్తుతం, భారతదేశంలో ఉత్పాదక శక్తి ఉన్న స్త్రీలు 43.2 కోట్లు ఉండగా, వీరిలో 34.3. కోట్ల మంది అసంఘటిత రంగంలో ఉపాధి పొందు తున్నారు. వ్యవసాయేతర ప్రతి ఐదు వ్యాపారాల్లో ఒకటి ఆడవారే నడుపుతున్నారు. స్వయం ఉపాధికోసం తీసుకునే ముద్రా రుణ గ్రహీతల్లో 70 శాతం మంది మహిళలే. ఆ మధ్య 250 భారతీయ కంపెనీల్లో చేసిన అధ్యయనం ప్రకారం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ హోదాల్లో నిలదొక్కుకుం టోన్న మహిళల వాటా 55 శాతం పెరిగిందట. అయినప్పటికీ ఈ వాటా ఇంకా పెరగాలి. స్త్రీలఆర్థిక భాగస్వామ్యం,అవకాశాలకు సంబం ధించి వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఓ నివేదిక ఇచ్చింది. అందులో 146 దేశాలకు ర్యాంకులు ఇవ్వగా భారత్‌ది 142వ స్థానం. దీన్ని బట్టి మన దేశ మహిళలు ఆర్థిక పురోగతి సాధించడంలో ఇంకా వెనుకబడే ఉన్నారని తెలుస్తోంది.

**ప్రోత్సాహమిస్తేనే...**

మహిళలకు ఆర్థిక స్థిరత్వం చేకూరి నప్పుడే వారు తమ హక్కులు, సౌకర్యాలను సాధించుకోగలరు. ఆరోగ్యం, పౌష్టికా హారం, మాతృత్వం, పిల్లల చదువు వంటి అంశాల పై ఎక్కువ పట్టు నిలుపు కోగలుగుతారు. మహిళలకు సమానావ కాశాలు లభిస్తే 2025కల్లా భారత జిడిపికి అదనంగా రూ.63.8లక్షల కోట్ల సంపద చేకూరు తుందంటోంది మెకిన్సే గ్లోబల్ ఇన్స్టిట్యూట్-2021 నివేది. మెంటార్‌షిప్, లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను నిర్వహించడం, నెట్‌వర్కింగ్, సపోర్టింగ్ గ్రూపుల ఏర్పాటు, ఫ్లెక్సిబుల్ వర్క్‌పాలసీలను అమలుచేయడం వంటివాటి ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో స్త్రీల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచగలం.

## వ్యథ

# మౌన వ్రతం పాటిస్తే రుగ్మతలు తగ్గవు !


**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**


ప్రశ్న:
నా వయస్సు 50 ఏళ్లు. ఐదు అడుగుల మూడు అంగుళాల పొడవు, 70 కిలోల బరువు ఉన్నాను. మధుమేహం, రక్తపోటుకు మందులు వాడుతున్నాను. కొంతకాలంగా కీళ్ల నొప్పులు, అలసట, కోపం, నిరాశ ఎక్కువగా ఉన్నాయి. మా అబ్బాయికి పెళ్లై మూడేళ్లు అవుతోంది. ఇంకా పిల్లలు పుట్టకపోవడంతో మానసిక ఒత్తిడి పెరిగింది. ఒక గురువు 28 రోజులు మౌన వ్రతం పాటిస్తే నా సమస్యలు తగ్గి, మా అబ్బాయికి సంతానం కలుగుతుందని చెప్పారు. కానీ నా స్నేహితురాలు ఇది నిజం కాదంటోంది. నాకు సరైన పరిష్కార మార్గం చెప్పండి. **ఒక సోదరి, విజయవాడ**

**జవాబు:** అమ్మా, మీపై శారీరక సమస్యలు, కుటుంబ ఆందోళనలు, మానసిక ఒత్తిడి కలిసి ప్రభావం చూపుతున్నాయి. ముందుగా ఒక విషయం గుర్తుంచుకోవాలి. మీ బాడీ మాస్ ఇండెక్స్ 27కి పైగా ఉంది. అంటే కొద్దిగా అధిక బరువు పరిధిలో ఉన్నారు. మధుమేహం, రక్తపోటు



ఉన్నవారిలో కీళ్ల నొప్పులు, అలసట, నీరసం సాధారణంగా కనిపిస్తాయి. ఒత్తిడి పెరిగితే ఇవి మరింత ఎక్కువ అవుతాయి.మీ అబ్బాయికి పిల్లలు ఆలస్యం కావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. దంపతుల ఆరోగ్య పరిస్థితి, హార్మోన్ల అసమతుల్యత, జీవనశైలి, వయస్సు లేదా ఇతర వైద్య కారణాలు. ఇవి పరీక్షల ద్వారానే తెలుస్తాయి. తల్లి మౌనం పాటిస్తే కొడుకుకు సంతానం కలుగుతుందనే నమ్మకానికి వైద్య ఆధారం లేదు. మౌన వ్రతం వల్ల మనసుకు ప్రశాంతత, ఆలోచనల స్పష్టత, కోపం తగ్గడం లాంటి ప్రయోజనాలు కలగొచ్చు. అయితే అది మధుమేహం, రక్తపోటు లేదా కీళ్ల నొప్పులను నయం చేయదు. అలాగే ఎవరికైనా సంతానం కలగడంలో ప్రభావం చూపదు. అంటే మౌనం ఆధ్యాత్మిక సాధన మాత్రమే. వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు.మీ ఆరోగ్యం మెరుగుపడేందుకు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక చేయండి. షుగర్, బీపీ నియంత్రణ కోసం రెగ్యులర్ చెకప్స్ చేయించుకోండి. ఐదు నుంచి ఏడు కిలోల బరువు తగ్గడం మంచిది. ధ్యానం, ప్రాణాయామం, సరిపడ నిద్ర, భావోద్వేగాలను నమ్మకమైన వారితో పంచుకోవడం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మీ అబ్బాయి, కోడలు ఇద్దరూ కలిసి ఫర్టిలిటీ స్పెషలిస్ట్‌ను సంప్రదించడం ఉత్తమం. సమస్య ఉంటే చికిత్స తీసుకోవాలి. మీరు ప్రశాంతంగా ఉంటేనే కుటుంబం ప్రశాంతంగా ఉంటుంది. ముందుగా మీ ఆరోగ్యం మీద దృష్టి పెట్టండి.

# ఒకసారి శరణు వేడిన చాలును!




నల్ల మస్తాన్ గారు గుంటూరుకు వచ్చిన తొలి దినాలలో ఒక రోజు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వాన కురవసాగింది. విశేషమేమిటంటే ధ్యానం చేస్తున్న మస్తాన్ గారి ఇంటిపై ఒక వర్షపుచుక్క కూడ పడకపోవటం. ఇంతలో పిడుగు పడి ఒక మేక పిల్ల. ఒక మనిషి మరణించారు. వర్షం తగ్గింది. మస్తాన్ గారు సమాధి నుండి లేవగానే మరణించిన మేకపిల్ల కనిపించింది. ఆయన దానివద్ద కూర్చొని, భగవద్ధ్యానం చేసి, దాని చుట్టూ ముమ్మారు తిరిగి 'ఉఠో' అన్నారు. ఆ మేకపిల్ల లేచి మస్తాన్ గారి పాదాల సందునుండి దూరి వెళ్లి పోయింది. ఈ వార్త ఊరంతా వ్యాపించగా పిడుగుపాటుతో మరణించిన వ్యక్తి తల్లి వచ్చి, మస్తాన్ గారి పాదాలను పట్టుకుని వల, వల దుఃఖించింది. కరుణా సముద్రుడు ఆ తల్లి దుఃఖం చూడలేకపోయాడు. శవం వద్దకు పోయి దైవ ధ్యానం చేసి, శరీరాన్ని తాకాడు. వెంటనే విగత జీవికి ప్రాణం వచ్చింది. లేచి కూర్చున్నాడు. సంగతి గ్రహించి మస్తాన్ గారి పాదాలపై పడ్డాడు. మహనీయుల కరుణకు పాత్రమైన ఏ జీవి అయినా అదృష్టవంతులే, జంతువు కావచ్చు, మనిషి కావచ్చు. షిరిడీలోని ద్వారాకామాయిలో కొలువై ఉన్న సాయి ఇందుకు భిన్నుడు కాదు. అది 1917వ సంవత్సరం. వైశాఖ మాసం (మే నెల). ఎండలు మండిపోతాయని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఒక పిచ్చి కుక్కచే కరవబడిన ఒక చిన్ని కుక్క వెంటబడ్డారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే నానుడి జంతువులకు కూడా వర్తిస్తుంది. అది ద్వారకా మాయిలోనికి పరుగు తీసింది. గ్రామస్తులందరు అది బయటకు వస్తే చంపటానికి బయట నిలబడి 'బాబా! ఆ కుక్క పిచ్చిది. వెలుపలకు తరమండి, దానిని చంపెదము అనగా, సాయిబాబా పిచ్చివారలారా! దూరంగా పొండు. దిక్కులేని ఈ చిన్న జీవిని చంపదలచినారా. అన్నాడు. ఆ జీవి రక్షణ పొందింది. అంతియే కాదు దాని పిచ్చి కూడా మటుమాయమైంది. సాయినాథుని పాదధూళితో పరమ పావనమైన ద్వారకామాయిని శరణు వేడిన వారికి ఆపదలు ఆమడ దూరం పోతాయి. సాయి రక్షణ పొందిన చాలు - భీతికి తావు ఉండదు. **- యం.పి.సాయినాథ్**

# ముత్యం-పగడం జోడీ అందం





అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేసేవాటిల్లో నగలు ముందుంటాయి. అయితే, వాటిల్లో కొన్నింటితో మనకి భావోద్వేగ అనుబంధమూ ఎక్కువే. ముఖ్యంగా ముత్యాలు, పగడాలతో చాలామందికి అలాంటి భావనే ఉంటుంది. అందుకే, అమ్మమ్మల తరం నుంచీ వీటిని కేవలం నగల్లానే చూడట్లేదు. వారసత్వంగానూ భావిస్తున్నారు. దీంతో కాలమెంత మారినా సాగర గర్భంలో పుట్టిన ఈ రెండు రత్నాలకు ఆదరణ తగ్గట్లేదు. ఇన్నాళ్లూ విడివిడిగా మెప్పించిన ఇవి.. ఇప్పుడు కలిసి కనికట్టు చేస్తున్నాయి. ముత్యాలు మృదుత్వానికి చిహ్నమైతే. పగడాలు ఉత్సాహానికి నిదర్శనం. ఈ రెండింటి కలయికతో తయారైన ఆభరణాలివి. అచ్చంగా కనకాండరాలు మల్లెలతో జత కట్టినట్లుగా గొలుసులు, గాజులు, హారాల డిజైన్లలో చేరి ఆకట్టుకుంటున్నాయి. బ్రైడల్ ఫ్యాషన్‌గానూ, సంప్రదాయ దుస్తులకు కాంబినేషన్‌గానూ వీటినే ఎంచుకుంటున్నారు. పుత్తడి ధరలు పైపైకి ఎగబాకుతున్న తరుణంలో ఇవి అందరినీ మెప్పించడం సహజమే! వీటిని ధరించిన యువతులకు ఫ్రెష్‌లుక్‌ని ఇస్తే.. మహిళలకు హుందాతనాన్ని తెచ్చిపెడుతున్నాయి. వాటినోసారి మీరూ చేసేయండి.

# 'మెన్షన్ హౌస్ మల్లేష్' ఫ్యామిలీ ఎంటర్టైనర్



'మెన్షన్ హౌస్ మల్లేష్'మంచి కామెడీ, ఫ్యామిలీ ఎంటర్టైనర్. హీరో శ్రీనాథ్ మాగంటి ఈ చిత్రం మార్చి 6న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీనాథ్ మాగంటి విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాకి`మాన్షన్ హౌస్ మల్లేష్ అనే టైటిల్ పెట్టడానికి కారణం?**
మా టైటిల్ మెన్షన్ హౌస్ మల్లేష్.. అయితే ఓవర్ లుక్ లో టైటిల్ ని అలా అనిపిస్తోంది. ఇందులో నా క్యారెక్టర్ తప్పుగా ఆ పేరు రాస్తాడు. కానీ జనాలు రైట్ గా చదువుతున్నారు.
**మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**
ఒక పొగరుబోతు, దారితప్పి లేనిపోనీ అలవాట్లుతో వున్న ఓ క్యారెక్టర్ ని అతని తల్లి, భార్య ఎలా దారిలోకి తీసుకోస్తారనేది చాలా సరదాగా చెప్పాం. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్టైనింగ్ కామెడీ జానర్ ఫిల్మ్. ఫ్యామిలీ అంతా కలసి నవ్వుకునే సినిమా.
**మీరు చాలా క్లాస్ గా కనిపిస్తారు ఫస్ట్ టైం ఇంత మాస్ క్యారెక్టర్ చేయడం ఎలా అనిపించింది?**
హిట్ లో నీట్ గా ఉంటాను, అలాగే యానిమల్ లో కూడా నా క్యారెక్టర్ క్లాస్ గా ఉంటుంది. లక్కీ భాస్కర్ లో స్టైల్ మార్చుకుని వింటేజ్ లుక్ లో కనిపిస్తాను.
**సందీప్ రెడ్డి వంగా గారు. ట్రైలర్ లాంచ్ చేశారు కదా.. ఆయన రియాక్షన్ ఏంటి?**
ఆయనకు చాలా నచ్చింది. ట్రైలర్ చూసినంత సేపు నవ్వుకుంటున్నారు.
**డైరెక్టర్ బాల సతీష్ గురించి?**
సతీష్ గారికి ఇది ఫస్ట్ సినిమా. ఆయన చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. బాడీ లాంగ్వేజ్, డైలాగ్ ఇలా అన్ని విషయాల్లోనూ చాలా కేర్ తీసుకున్నారు.
**నిర్మాత రాజేష్ గురించి?**
రాజేష్ గారు అమెరికా నుంచి సినిమా అంటే చాలా పాషన్‌తో వచ్చారు. సినిమా విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. అంత జాగ్రత్తగా చేసాం.

## తెర

# కొత్త కోడలు వచ్చింది

**విజయ్ దేవరకొండ**



విజయ్ దేవరకొండ రష్మిక జోడీ తెలుగు మీడియాను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలకు కొత్త కోడలు వచ్చిందని, మంచిగా చూసుకోండి అంటూ నవ్వులు పూయించారు మా ప్రయాణంలో మీరు ఓ భాగం. పెళ్లి చేసుకుని జంటగా ఇప్పుడు మీ ముందుకొచ్చాం. ఇదో విభిన్న అనుభూతి. కాలం గడిచిపోతోంది. మేం పెద్దవాళ్లం అయిపోతున్నాం, కొత్త విషయాలు నేర్చుకుంటున్నాం. కానీ, మిమ్మల్ని మర్చిపోం. మీరు మా హృదయాల్లో ఎప్పటికీ ఉంటారు. మీ ఆశీస్సులు మాకు కావాలి" అని విజయ్ ఖచ్చితంగా. "మేం కలిసి జీవితంలో కొత్త అధ్యాయం మొదలుపెట్టాం. " అని రష్మిక సూచించింది. అభిమానులతోనూ విరోష్ జోడీ తమ వివాహ వేడుకలను సెలబ్రేట్ చేసుకున్న సంగతి తెలిసిందే. మార్చి 1న పలు నగరాల్లో స్వీట్ల పంపిణీ, కొన్ని ఆలయాల్లో అన్నదానం చేసిన ఈ జంట.. మంగళవారం హైదరాబాద్‌లో ఫ్యాన్స్‌కు ప్రత్యేక విందు ఇచ్చింది.

# 'సరస్వతి' అందరికీ కనెక్ట్ అయ్యే గ్రిప్పింగ్ థ్రిల్లర్.

**- పూజా శరత్ కుమార్**



వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్‌కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హైకాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.
**సరస్వతి ఎలా ఉండబోతుంది?**
సరస్వతి మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్టులు ఉన్న వన్ ప్యాకేజ్ పటాక. మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. రెండు గంటల సినిమాని ఎంత గ్రిప్పింగా చేయాలో అంత అద్భుతంగా సినిమాని తీర్చిదిద్దాం.
**ప్రియమణి క్యారెక్టర్ గురించి?**
ఆ క్యారెక్టర్ గురించి ఇప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు.
**మీ బ్యానర్ దోశ డైరీస్ గురించి ?**
బ్యానర్ కి ఏదైనా మంచి పేరు పెట్టాలి అనుకున్నప్పుడు ఫుడ్‌తో కనెక్షన్ నా పేరు అయితే అందరికీ కనెక్ట్ గా ఉంటుందని అనుకున్నాం. ఫేవరెట్. దోస డైరీస్ ఐడియా అందరికీ నచ్చింది.
**మీకు ముందు నుంచి ప్రొడక్షన్ అంటే ఆసక్తి ఉందా?**
నాకు ప్రొడక్షన్ పై ఆసక్తి ఉంది. చాలా మ్యూజిక్ షోలు చేశాను. అందులో రహమాన్ గారివి కూడా ఉన్నాయి.
**సరస్వతి సినిమాకి ఇన్స్పిరేషన్ ఏంటి?**
ఇదొక క్రైమ్ థ్రిల్లర్. చాలా మంచి సోషల్ మెసేజ్ ఉంది.
**ఇందులో కోర్టు సీన్స్ ఎలా ఉంటాయి?**
ఇందులో కోర్ట్ సీన్స్ చాలా ఇంపార్టెంట్. దాదాపు 7 నిమిషాల సింగిల్ షాట్ ఒకటి ఉంది. అది చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది.
**ఈ సినిమాని తెలుగులోనే తీయడానికి కారణం?**
వరలక్ష్మి ఇప్పుడు హైదరాబాద్ అమ్మాయి అయిపోయింది. తన డైరెక్షన్ చేస్తున్న తొలి సినిమా తెలుగులోనే ఉండాలని తన బలంగా కోరుకుంది.

# 'కాక్రోచ్'లో మన సొసైటీలోని డార్క్ సైడ్ చూపిస్తున్నాం: పి. సునీల్ కుమార్ రెడ్డి, బి. బాపిరాజు..



ఈ నెల 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న రియలెస్టిక్ వయలెంట్ లవ్ స్టోరీ మూవీ.. సొంత ఊరు, గంగపుత్రులు, ఒక రొమాంటిక్ క్రైమ్ కథ, గల్ఫ్, వలస వంటి చిత్రాలతో అవార్డులు, ప్రేక్షకుల రివార్డులు అందుకున్న డైరెక్టర్ పి. సునీల్ కుమార్ రెడ్డి రూపొందిస్తున్న తాజా చిత్రం 'కాక్రోచ్'. ఈ చిత్రంలో అభిలాష్ సుంకర, ప్రేమసన్, నవీన్, తీర్థ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. "కాక్రోచ్" సినిమాను శ్రీ లక్ష్మి ్మ పిక్చర్స్ బ్యానర్ పై బి.బాపిరాజు, ముతుకి నాగసత్య నారాయణ నిర్మిస్తున్నారు.ఈ సినిమా మార్చి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. నిర్మాత బి.బాపిరాజు మాట్లాడుతూ.. నేను 70వ దశకంలో డిస్ట్రిబ్యూటర్ గా కెరీర్ స్టార్ట్ చేశాను. తమిళ సినిమాలను కొని తెలుగులో రిలీజ్ చేసేవాళ్లం. అప్పుడు డబ్బింగ్ ద్వారానే ఇతర చిత్రాలను ప్రేక్షకులు చూడగలిగేవారు. అలా చాలా సినిమాలు డిస్ట్రిబ్యూషన్ చేశాను. కొన్నాళ్లకు పి.సునీల్ కుమార్ రెడ్డి గారితో పరిచయం ఏర్పడింది. స్వర్గీయ రవీంద్రబాబు గారితో కలిసి సునీల్ కుమార్ రెడ్డి గారి కాంబినేషన్ లో వరుసగా చిత్రాలు చేస్తూ వచ్చాం. ఈ సినిమాలన్నీ మాకు నిర్మాతలుగా మంచి పేరు తీసుకొచ్చాయి.

# సువర్ణ టెక్స్టైల్స్ టీజర్ విడుదల



శివకుమార్ రామచంద్రవరపు, డిబోరా డోరిస్ ఫెల్, రాజశేఖర్ అనింగి, విక్రమాదిత్య డాంబర్ ప్రధాన పాత్ర దారులుగా ప్రశాంత్ నామిని రచన దర్శకత్వంలో తెరకెక్కుతున్న "సువర్ణ టెక్స్టైల్స్ " ఈ చిత్రం టీజర్ ను ఇటీవలే విడుదల చేశారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఎ.వై.వి.ప్రొడక్షన్స్, సనాతన క్రియేషన్స్ బ్యానర్స్ పై నిర్మాత అనిల్ ఈరుగుదిండ్ల నిర్మిస్తున్నారు. ఆదివారం ప్రసాద్ ల్యాబ్ లో దర్శకుడు వేణు ఉడుగుల ఈ చిత్రం టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా... హీరో శివకుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఎన్టీఆర్ తో కలిసి ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డ్రాగన్ లో చేస్తున్నా... కచ్చితంగా 2 వేల కోట్లు కలెక్ట్ చేస్తాడు.. చూసారుగా తారక్ గారు ఎలా సన్నబడి ఎడారి లో కళ్లజోడు పెట్టుకొని నడుస్తుంటే తారక్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటాడు.. ఈ సినిమా విషయానికి వస్తే.. హైటెక్ సిటీ వీధుల్లో నైటీ వేసుకుని పరిగెత్తిం చాడు. మంచి జీల్ ఉన్న దర్శకుడు ప్రశాంత్ నామిని. ఎంతో ప్యాషన్ తో సినిమా తీశాడు. కచ్చితంగా నచ్చుతుంది. యూత్ కు బాగా నచ్చుతుంది. టీజర్ చూసారుగా ఎవరిని డిజప్పాయింట్ అయితే చేయదు అన్నారుదర్శకుడు వేణు ఉడుగుల మాట్లాడుతూ... టీజర్ చాలా బాగుంది. టీజర్ ఎలా ఉందో సినిమా కూడా అలానే తీస్తే మాత్రం అందరూ మాట్లాడుకునే సినిమా అవుతుంది. ఈ సినిమాతో ప్రశాంత్నామిని ఓ మంచి దర్శకుడు అవుతాడు అన్నారు.

# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ప్రీరిలీజ్ వేడుక



మిస్సమ్మ, 'అదిరిందయ్యా చంద్రం' 'టాటా బిర్లా మధ్యలో లైలా' లాంటి క్లాసిక్ ఎంటర్‌టైనర్స్ తర్వాత శివాజీ, లయ జంటగా నటించిన సినిమా`సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని. 'లిటిల్ హార్ట్స్', రాజు వెడ్స్ రాంబాయి లాంటి విజయాల తర్వాత ఈటీవీ విన్‌తో కలిసి ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్న సినిమా ఇది. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేసింది. క్రైమ్‌కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్‌గా వస్తున్న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని సినిమాను ఈటీవీ విన్ అసోసియేషన్‌తో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిక్కి సమర్పణలో హీరో శివాజీ స్వయంగా నిర్మిస్తుండగా.. సుధీర్ శ్రీరామ్ తెరకెక్కించారు. మార్చి 6న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుక ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, బండ్ల గణేష్ అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా హాస్య బ్రహ్మ బ్రహ్మానందం మాట్లాడుతూ తమ్ముడు శివాజీ నాకు అత్యంత ఆప్తుడైన వ్యక్తి. యంగ్ బ్యాచ్ అంతా కలిసి ఓ మంచి సినిమాను చేశారు. అలీ అన్న శివాజీ సినిమా ఫంక్షన్‌కు వెళదాం రా అన్నాడు. వెంటనే ఆలోచించకుడా వచ్చాను. బండ్ల గణేష్ మాట్లాడుతూ ఈటీవీవిన్ సంస్థ ఎంతో మంది నూతన ప్రతిభను ప్రోత్సాహిస్తున్నారు. శివాజీ నా ఆత్మబంధువు, సోదరుడు. శివాజీ ఎప్పుడూ బాగుండాలని కోరుకునే వ్యక్తి. ఈ సినిమా ఓటీటీ అనగానే డిజప్పాయింట్ అయ్యాను. ఈ టీవీ విన్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ ఈ సినిమాను శివాజీ, లయ గారు ఎంతో బాధ్యతగా, ప్రేమగా తీశారు. ఈ సినిమను అందరూ ఫ్యామిలీతో రండి. ఈసినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్‌కు చేరువ కావాలని ఫ్యామిలీ టికెట్ కాంబోను ప్రకటించాం. శివాజీ మాట్లాడుతూ ఈటీవీ విన్ నుంచి వస్తున్న సినిమా అంటే ఆడియన్స్‌లో క్యూరియాసిటీ ఉంటుది. ఇప్పుడు సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని చిత్రం విషయంలో కూడా అలాంటి ఆసక్తి ఉంది.

ఆట



## ప్రేగ్ చెస్ ఫెస్టివల్‌లో గుకేష్ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు 2026 ప్రేగ్ చెస్ ఫెస్టివల్‌లో తన పోరాటాన్ని ఓటమితో కొనసాగించాడు. చెకియాలో జరిగిన తన చివరి నాలుగు ఆటలలో మూడవ ఓటమిని చవిచూశాడు. తెల్లటి పావులతో ఆడుతున్న గుకేష్, ఎండ్‌గేమ్‌లో జరిగిన పెద్ద పొరపాటు కారణంగా 48 కదలికలలో తన దేశస్థుడు అరవింద్ చితంబరంకు తలవంచాడు. ఉజెబికిస్తాన్‌కు చెందిఇన నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ చేతిలో 5వ రౌండ్ ఓటమి తర్వాత ఇది అతని వరుస రెండవ ఓటమి. దీంతో అతను ఇప్పుడు 6 ఆటలలో కేవలం 1.5 పాయింట్లతో చివరి స్థానానికి పడిపోయాడు. మరోపక్క డిఫెండింగ్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ అరవింద్ చితంబరం తన రెండు మ్యాచ్‌ల పరాజయాల పరంపరను ముగించాడు. తాజాగా గుకేష్‌పై గెలుపుతో 2.5 పాయింట్లతో సంయుక్తంగా 6వ స్థానంలో ఉన్నాడు. అతను ప్రస్తుత నాయకుడు నెదర్లాండ్స్‌కు చెందిన జోర్డెన్ వాన్ ఫారెస్ట్ కంటే రెండు పాయింట్లు వెనుకబడి ఉన్నాడు. అతని టైటిల్‌ను కాపాడుకోవడం అతనికి ఇంకా 3 ఆటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఏడో రౌండ్‌లో అతను ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ యాకుబ్బోవ్‌తో తలపడనుండగా, గుకేష్ ఇరానియన్ గ్రాండ్ మాస్టర్ పర్హామ్ మగ్సూదులూతో తలపడనున్నాడు. ప్రేగ్‌లో 19.5 రేటింగ్ పాయింట్లను కోల్పోయి, లైవ్ నీ:దీని క్లాసికల్ రేటింగ్స్‌లో 20వ స్థానానికి పడిపోయిన గుకేష్ తిరిగి తన ఆధిక్యాన్ని సంపాదించాలనే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇక ఛాలెంజర్స్ విభాగంలో, గ్రాండ్‌మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్, గ్రాండ్‌మాస్టర్ సూర్య శేఖర్ గంగూలీ ఇద్దరూ తమ తమ ఆరో రౌండ్ ఆటలలో డ్రాగా ముగిసారు.



వైష్ణవి అరంగేట్రం

## బిల్లీ జీన్ కింగ్ కప్: ఐదుగురు సభ్యుల జట్టు ఎంపిక

**న్యూఢిల్లీ:** బిల్లీ జీన్ కింగ్ కప్-2026 కోసం భారత్ జట్టు ఖరారైంది. ఏప్రిల్ 7వ తేదీ నుండి 11 వరకు డిఎల్‌టిఎ స్టేడియంలో జరిగే బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓషియానియా గ్రూప్ టోర్నమెంట్ కోసం ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ (ఎఐటిఎ) ఐదుగురు సభ్యుల జట్టును ప్రకటించింది. వైదేహీ చౌదరి రిజర్వ్ ప్లేయర్‌గా ఉన్న జట్టులో సహజ యమలపల్లి, వైష్ణవి అడ్కర్, శ్రీవల్లి భమిడిపాటి, రుతుజా భోసాలే, అంకిత రైనాలకు చోటు దక్కింది. వైషాన్వి బిజెకె కప్‌లో అరంగేట్రం చేయనుంది. సానియా మీర్జా తర్వాత డబ్ల్యూ100 ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ మహిళల సింగిల్స్ క్రీడాకారిణిగా 21 ఏళ్ల ఆమె రికార్డు పుస్తకాల్లో తన పేరును లిఖించుకుంది.

అయితే, ఆమె బెంగళూరు ఓపెన్ 2026లో రన్నరప్‌గా నిలిచింది. ఇక విశాల్ ఉప్పల్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. మరియు రాధిక కనిత్కర్ కోచ్‌గా ఎంపికయ్యారు. ప్రొఫెషనల్ సెలక్షన్ కమిటీ సమావేశంలో ఈ జట్టును ఖరారు చేశారు. ఈ టోర్నమెంట్‌లో ఇండోనేషియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, న్యూజిలాండ్, థాయిలాండ్, మంగోలియా పాల్గొంటాయి. అన్ని జట్లు ఒకదానితో ఒకటి రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఆడతాయి. ప్రతి టై బెస్ట్ ఆఫ్ త్రీ మ్యాచ్‌గా ఉంటుంది. ఇందులో రెండు సింగిల్స్, ఒక డబుల్స్ మ్యాచ్ ఉంటాయి. ఈ ఏడాది చివర్లో జరగనున్న బిల్లీ జీన్ కింగ్ కప్ ప్లేఆఫ్‌లకు అగ్ర రెండు జట్లు అర్హత సాధిస్తాయి. గత సంవత్సరం, ఆతిథ్య భారత్ బిల్లీ జీన్ కింగ్ కప్ ప్లేఆఫ్‌లకు అర్హత సాధించింది. కానీ నెదర్లాండ్స్, స్లోవేనియా చేతిలో ఓడిపోయిన తర్వాత ప్లే ఆఫ్‌లను ముగించింది.



### ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్‌లో

## సాత్విక్-చిరాగ్ నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్‌లో భారత్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ నిరాశపరచింది. బర్మింగ్‌హామ్‌లో బుధవారం జరిగిన ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్-2026 లో బుధవారం భారత పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ మలేషియాకు చెందిన ఆరోన్ తాయ్-ఖై జింగ్ కాంగ్ చేతిలో జరిగిన 32వ రౌండ్ మ్యాచ్‌లో ఓడిపోయారు. ప్రపంచ నంబరు 4 జంట అయిన ఈ భారత్ డబుల్స్ జోడీ 42 నిమిషాల్లో 23-21, 21-12 తేడాతో ఓడిపోయి పోటీ నుంచి నిష్క్రమించింది. రెండు గేమ్ పాయింట్లను కాపాడుకుని స్కోరును 20-20తో సమం చేసే వరకు భారత జట్టు తొలి ఆటలో ఎక్కువ భాగం వెనుకబడి ఉంది. కానీ మలేషియా జంట ఓపెనర్‌ను కైవసం చేసుకోవడానికి నిర్ణయాత్మక పాయింట్లు సాధించింది. ఇక రెండో గేమ్ ఏకపక్షంగా సాగింది. ఒక దశలో రాంకిరెడ్డి మరియు శెట్టి ఏడు పాయింట్లతో వెనుకబడి ఉన్నారు.

# నేడే రసవత్తర పోరు

**క్లైమాక్స్‌కు టి20 వరల్డ్ కప్**

**సెమీ ఫైనల్లో భారత్, ఇంగ్లండ్ ఢీ**



**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు వచ్చేసింది. ఈ నెల 5న ముంబైలోని వాంఖడే స్టేడియం సాక్షిగా భారత్, ఇంగ్లాండ్ జట్లు రెండో సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య టీ20 పోరు ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. అయితే ఈ మెగా ఫైట్‌కు ముందు అభిమానులను ఒకే ఒక ప్రశ్న వేధిస్తోంది. వాతావరణ శాఖ చెబుతున్నట్లుగా ఒకవేళ వరుణుడు కన్నెర్ర చేసి మ్యాచ్‌ను అడ్డుకుంటే పరిస్థితి ఏంటి, గెలుపోటములు ఎలా నిర్ణయిస్తారు, ఏ జట్టు నేరుగా ఫైనల్‌కు వెళ్తుంది అనేది పెద్ద ప్రశ్న అయింది. నౌకౌట్ మ్యాచ్‌ల కోసం ఐసీసీ ప్రత్యేకంగా రిజర్వ్ డే సౌకర్యాన్ని కల్పించింది. అంటే, ఈ నె 5న వర్షం పడి మ్యాచ్ జరగకపోతే, మరుసటి రోజు 6న ఆ మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ఒకవేళ 5 న మ్యాచ్ మొదలై, మధ్యలో వర్షం వస్తే ఎక్కడైతే ఆట ఆగిపోయిందో అక్కడి నుంచే రిజర్వ్ డే రోజున కొనసాగిస్తారు. ఫలితం మైదానంలోనే తేలాలన్నది ఐసీసీ ముఖ్య ఉద్దేశం. కానీ ఒకవేళ దురదృష్టవశాత్తూ మార్చి 5, 6 తేదీల్లో కూడా వర్షం తగ్గకుండా, ఒక్క బంతి కూడా పడకుండా మ్యాచ్ రద్దయితే మాత్రం టీమిండియాకు భారీ షాక్ తగిలే అవకాశం ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం రెండు రోజులూ వర్షం వల్ల మ్యాచ్ సాధ్యం కాకపోతే, సూపర్ 8 దశలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జట్టుకే ఫైనల్ టికెట్ దక్కుతుంది. ఇక్కడే భారత్‌కు చిక్కు వచ్చి పడింది. సూపర్ 8లో ఇంగ్లాండ్ ఆడిన మూడు మ్యాచుల్లోనూ గెలిచి అజేయంగా నిలిచింది. కానీ, భారత్ రెండు మ్యాచుల్లో గెలిచి, ఒక మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఈ లెక్కన చూస్తే, వర్షం వల్ల మ్యాచ్ పూర్తిగా రద్దయితే ఇంగ్లాండ్ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. అందుకే భారత అభిమానులు ఇప్పుడు ఆకాశం వైపు చూస్తూ వర్షం పడకూడదని కోరుకుంటున్నారు. ఇక ఇప్పటివరకు ఈ రెండు జట్లు 29 సార్లు తలపడగా భారత్ 17 సార్లు, ఇంగ్లాండ్ 12 సార్లు విజయం సాధించాయి. వరల్డ్ కప్ చరిత్ర చూస్తే 2022 సెమీఫైనల్లో ఇంగ్లాండ్ భారత్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది. 2024 సెమీఫైనల్లో భారత్ ప్రతీకారం తీర్చుకుని ఇంగ్లాండ్‌ను ఇంటికి పంపింది. ఇప్పుడు మూడోసారి సెమీఫైనల్ సమరానికి రంగం సిద్ధమైంది. అదృష్టం ఎవరిని వరిస్తుందో, వరుణుడు ఎవరికి సహకరిస్తాడో చూడాలి.



## ఐటీఎఫ్ 35లో రెండో రౌండ్‌కు అంకిత, జీల్

### భారత్‌కు మిశ్రమ ఫలితాలు

**న్యూఢిల్లీ:** ఐటీఎఫ్ డబ్ల్యూ35 లో భారత స్టార్లు అంకిత రైనా-జీల్ దేశాయ్ రెండవ రౌండ్‌కు దూసుకెళ్లారు, అయితే కర్ణాటకకు చెందిన సోహా-సాదిక్ తొలి దశలోనే నిష్క్రమించారు. బుధవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఎనిమిదో సీడ్ అంకిత రైనా అద్భుతమైన ప్రదర్శన చేసి తన తోటి భారత క్రీడాకారిణి సోనాల్ పాటిల్‌ను 6-1, 6-3 తేడాతో ఓడించింది. పాటిల్ తొలి గేమ్‌లో సర్వీస్‌ను పట్టుకోవడం ద్వారా ఆటను ప్రారంభించింది. కానీ రైనా త్వరగా నియంత్రణ సాధించి, తదుపరి ఆరు గేమ్‌లను గెలుచుకుని మొదటి సెట్‌ను ఆధిక్యంలో ముగించింది. రెండవ సెట్ ప్రారంభంలోనే ఇదే తరహాలో సాగింది, రైనా 3-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రైనా 5-2కి చేరుకుని మ్యాచ్‌ను ముగించే అవకాశం ఉన్నట్లు కనిపించినప్పటికీ, పాటిల్ తిరిగి పోరాడి 5-3తో స్కోరును సాధించాడు. అయితే, తరువాతి ఆటలో రైనా తదుపరి రౌండ్‌లో ఆధిక్యంతో మ్యాచ్‌ను ముగించింది. ఐదవ సీడ్ జీల్ దేశాయ్ కూడా తన తోటి భారత క్రీడాకారిణి జెన్నిఫర్ లుయిఖమ్‌పై పురోగతి సాధించింది. దేశాయ్ స్థిరమైన బేస్‌లైన్ ఆటతో 6-2తో ప్రారంభ సెట్‌ను గెలుచుకుంది. రెండవ సెట్‌లో ఆమె 2-1 ఆధిక్యాన్ని సాధించి చివరి రౌండ్‌లో తన స్థానాన్ని భద్రపరచుకుంది. టాప్ సీడ్ జాస్మిజ్న్ గింబ్రేరే 6-2, 6-1 తేడాతో ఐశ్వర్య జాదవ్ పై విజయం సాధించగా, ఆరో సీడ్ థాసపోర్న్ నక్లో కూడా వలేరియా సావినిఖ్ పై 6-3, 6-2 తేడాతో విజయం సాధించింది.



## రూపాయి భారీ పతనం

### డాలర్ వర్సెస్ రూపీ 92.16

**ముంబయి, మార్చి 4:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలు ప్రపంచ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. యుద్ధ భయాల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. దేశీయ కరెన్సీ రూపాయి విలువ మునుపెన్నడూ లేని విధంగా పాతాళానికి పడిపోవడంతో సామాన్యుల నుంచి ఇన్వెస్టర్ల వరకు అందరిలోనూ ఆందోళన మొదలైంది.

అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ రికార్డు స్థాయిలో క్షీణించింది. చరిత్రలో మొదటిసారిగా రూపాయి విలువ 92.16 మార్కును దాటి పడిపోయింది. యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం రూపాయి పతనానికి ప్రధాన కారణాలుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇంట్రాడేలోనే అత్యంత కనిష్టస్థాయికి చేరింది. 92.35గా నమోదయింది. ప్రారంభంలో 92.05గా కొనసాగుతూ మరింత పతనం అయింది. చివరకు 92.16వద్దముగిసింది.

ముందురోజు నష్టంనుంచి మరింతగాపెరిగి 67 పైసలు నష్టపోయింది. ఇది ఇలా ఉండగా యుద్ధ పరిస్థితుల ప్రభావం దలాల్ స్ట్రీట్‌పై తీవ్రంగా పడింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) సూచీలు భారీగా పతనమయ్యాయి. కేవలం ఒక్క రోజు లావాదేవీల్లోనే ఇన్వెస్టర్లకు సంబంధించిన దాదాపు రూ. 9.7 లక్షల కోట్ల సంపద తుడిచి పెట్టుకుపోయింది. ఐటీ, బ్యాంకింగ్, ఆటోమొబైల్ రంగాల షేర్లు భారీగా నష్టపోయాయి. ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం సంభవిస్తే ప్రపంచ సరఫరా గొలుసు దెబ్బతింటుందనే భయం మార్కెట్లను వెంటాడుతోంది. ముఖ్యంగా చమురు సరఫరాకు ఆటంకం కలిగితే పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇది భారత ఆర్థిక వ్యవస్థపై అదనపు భారాన్ని మోపుతుంది. సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం ధరలు కూడా ఈ ఉద్రిక్తతల వల్ల భారీగా పెరిగే అవకాశం ఉంది.

వాణిజ్యం



## ఫిన్‌టెక్ యూనికార్న్ మనీవ్యూ ఐపిఒ!

**ముంబయి, మార్చి 4:** ఫిన్‌టెక్ యూనికార్న్ మనీవ్యూ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఐపిఒతో సంస్థ రూ.1500 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. ఆఫర్‌ఫర్‌సేల్‌లో 13.61 కోట్లషేర్లను విక్రయిస్తోంది. ప్రమోటర్ పునీత్ అగర్వాల్ తన వాటాలను ఒఎఫ్ఎస్‌కింద విత్‌డ్రాచేస్తుంటే క్రిమ్సన్ వింటర్, యాక్సెల్ ఇండియా, యాక్సెస్‌గ్రోత్4 హోల్డింగ్స్, అపిస్‌గ్రోత్2 పిటిఇ సంస్థలు కూడా తమతమ వాటాలను మనీవ్యూలో విక్రయించనున్నాయి. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో ఈక్విటీషేర్లను లిస్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఈక్విటీషేర్లు రూ.300 కోట్లు ప్రి ఐపిఒ ప్లేస్‌మెంట్‌కింద కేటాయిస్తారు. యాక్సిస్ కేపిటల్, బిఒఎఫ్ఎ సెక్యూరిటీస్ ఇండియా, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, కోటక్ మహీంద్ర కేపిటల్‌కంపెనీలు బుక్‌రన్నింగ్ లీడ్‌మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఎంయుఎఫ్‌జి ఇండ్‌టైమ్ ఇండియాలు రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తోంది. రూ.650 కోట్లు రుణపంపి ణీలకు కేటాయిస్తుంది. డిఫాల్ట్ లాస్ గ్యారంటీ ఏర్పాట్లకు రూ.450 కోట్లు కేటాయించిం ది. బెంగళూరు కేంద్రంగా ఉన్నఈ కంపెనీ డిజిటల్‌గా మాత్రమే కొనసాగుతోంది. 125 మిలియన్లమంది యూజర్లు ఉండగా సమిష్టి వృద్ధి 36.20శాతం, 99.55శాతం భారత్ లోని పిన్‌కోడ్‌లకు సేవలందిస్తోంది. గత ఏడాది రూ.2379 కోట్లు రాబడులు సాధించింది. నికరలాభం కూడా రూ.240 కోట్లుగా ఉంది. తొమ్మిదినెలల కాలానికిగానున రాబడులు రూ.2409 కోట్లుకాగా నికరలాభం రూ.245 కోట్లు సాధించినట్లు కంపెనీ ప్రకటించింది.

# '10 లక్షలకోట్లు' ఆవిరి

## మార్కెట్లను వెంటాడిన మిడిల్ ఈస్ట్ యుద్ధభేరి



**ముంబయి,మార్చి 4:** మధ్యప్రాచ్యంలో జరుగుతున్న భీకరపోరు భారత స్టాక్ మార్కెట్లను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ప్రతికూల పరిస్థితులతో పెట్టుబడిదారులు ఆందోళనకు గురయ్యారు. దీంతో వరుసగా మూడో సెషన్‌లో కూడా సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఇవాళ్టి ట్రేడింగ్‌లో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో మార్కెట్లు కుప్పకూలాయి. ఇన్వెస్టర్ల సంపద రూ.10 లక్షలకోట్లు ఆవిరయిందన్న అంచనాలు ఉన్నాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1122.66 పాయింట్లు (1.40 ) నష్టపోయి 79,116.19 వద్ద స్థిరపడింది. గత 10 నెలల్లో సెన్సెక్స్‌కు ఇదే అత్యంత కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా 385.2 పాయింట్లు (1.6 ) పతనమై 24,480.5 వద్ద ముగిసింది. నిఫ్టీకి ఇది ఆరు నెలల కనిష్ఠ స్థాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మరింత ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.2 శాతం క్షీణించగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.1 శాతం పడిపోయింది. ఇది మార్కెట్‌లో విస్తృతమైన అమ్మకాల ఒత్తిడిని సూచిస్తోంది. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ అత్యధికంగా నష్టపోయింది. దీని తర్వాత నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ రియల్టీ సూచీలు కూడా భారీగా పతనమయ్యాయి.

ఈ ప్రతికూల మార్కెట్‌లోనూ నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఒక్కటే లాభాల్లో ముగియడం విశేషం. కొన్ని టెక్నాలజీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు లభించడమే దీనికి కారణం. సెన్సెక్స్ ప్యాక్‌లో భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా మాత్రమే లాభాలతో గట్టెక్కాయి. మరోవైపు, టాటా స్టీల్ షేరు అత్యధికంగా నష్టపోయింది. లార్సెన్ అండ్ టూబ్రో, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఇండిగో ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన షేర్లు కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, దీంతో వారు తమ పొజిషన్లను తగ్గించుకుని రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తున్నారని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. బిఎస్ఇలో 1025 షేర్లు మాత్రమే పెరిగాయి. 3295 కంపెనీలషేర్లు క్షీణించాయి. 125 కంపెనీలుమాత్రం ఎలాంటి మార్పులు లేవు. బ్రెంట్ ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్లు 2.01 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 83.41 డాలర్లుగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజిపరంగా చూసేనత భారత రూపాయి 92.16వద్ద ముగిసింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ ఈ నాటికి 1.69శాతంపెరిగి రూ.1,63,740వద్ద ముగిసాయి.



## 1.05 బిలియన్ డాలర్లకు ఫోన్‌పే ఐపిఒ

**ముంబయి, మార్చి 4:** వాల్‌మార్ట్ ఆధ్వర్యంలోని ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ఐపిఒద్వారా 99 మిలియన్ డాలర్లనుంచి 1.05 బిలియన్ డాలర్లను సమీకరించాలనినిర్ణయించింది. ఇందుకోసం సంస్థ తన మొత్తం మార్కెట్ విలువలు 9 బిలియన్ డాలర్లనుంచి 10.5 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని అంచనావేస్తోంది. తుదినివేదికలతో సెబికి కూడా నివేదిక ఇస్తుందని అంచనా. అంతకుముందు కంపెనీ 12 బిలియన్ డాలర్ల విలువకట్టింది. ఫోన్‌పే గతంలో 100 మిలియన్ డాలర్లను 2023లో ప్రైవేటు మార్కెట్లనుంచి సమీకరించింది. అయితే వాల్‌మార్ట్ ఫోన్‌పేలో తన వాటాను 12శాతావరకూ కుదించింది. టైగర్ గ్లోబల్; మైక్రోసాఫ్ట్‌లు వారి వాటాలను పూర్తిగా ఐపిఒలోనే వినరకయించాలని నిర్ణయించాయి. ఈ మూడు సంస్థలు కూడా సుమారు 50.7 మిలియన్ వాటాలను ఆఫరింగ్‌లో విత్‌డ్రాచేస్తాయి. అయితే ఫోన్‌పే మాత్రం తన వాటాలను విక్రయించదు. గూగుల్‌పే, పేటిఎం ఇండియాలకు పోటీగా ఫోన్‌పై బహుముఖ వ్యాప్తిలోకి వచ్చింది. గత సెప్టెంబరులోనే ఐపిఒకు దరఖాస్తులుచేసింది. వచ్చే ఏప్రిల్ నాటికి ఈ ప్రక్రియను పూరినతచేసేందుకు కసరత్తులు ముమ్మరంచేసింది. అయితే ప్రస్తుత మధ్యప్రాచర్య వివాదంతో ఈ ఐపిఒ కొంతమేర వాయిదా పడుతుందని అంచనా.



## తమిళనాడులో ఎంఆర్ఎఫ్ కొత్త టైర్ల తయారీ యూనిట్

**ముంబయి, మార్చి 4:** టైర్ల తయారీ దిగ్గజం ఎంఆర్ఎఫ్ తమిళనాడు ప్రభుత్వంతో బుధవారం ఒప్పందంచేసుకుంది. రూ.5300 కోట్లు 12 ఏళ్లకాలంలో పెట్టుబడులు పెడతామని, కొత్త టైర్ల తయారీ యూనిట్‌ను కూడా ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. సిప్‌కాట్ ఇండస్ట్రియల్‌పార్కు శివగంగ జిల్లాలో ఏర్పాటుచేస్తామని తెలిపింది. దీనివల్ల సుమారు వెయ్యిమందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వంప్రకటించింది. తమిళనాడు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ సిఎండి కె ఎం మమ్మెన్, వైస్‌ఛైర్మన్ అరుణ్ మమ్మెన్ ఎండిసిఇఒ దారెజ్ అహ్మద్‌లు ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో ఒప్పందపత్రాలు మార్చుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఎన్ మురుగునాథమ్, పరిశ్రమల మంత్రి టిఆర్‌బి రాజా ఇతర ముఖ్య అధికారులున్నారు. చెన్నై కేంద్రంగా ఉన్న ఎంఆర్ఎఫ్ బిఎస్ఇ ఫైలింగ్‌లో ఈ వివరాలను వెల్లడించింది. ఇందుకోసం 12 ఏళ్లపాటు రూ.5300 కోట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని వివరించింది.

## ఎయిరిండియా హోలీసేల్ బంపర్ ఆఫర్

**ముంబయి, మార్చి 4:** హోలీ పండుగను పురస్కరించుకుని విమానయాన సంస్థలు ఎయిరిండియా,ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకోసంస్పెషల్ హోలీ సేల్ ప్రకటించాయి. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రకటించిన హోలీ సేల్‌లో భాగంగా ప్రయాణికులు హోలీసేల్ అనే కోడ్‌ను ఉపయోగించి టికెట్లపై తక్షణ తగ్గింపు పొంద వచ్చు. ఈ ఆఫర్ కింద దేశీయవిమాన టికెట్లపై ఫ్లాట్‌గారూ.350, అంతర్జాతీయప్రయాణాలపై రూ.500



తగ్గింపును అందిస్తోంది. ఈఆఫర్‌లో భాగంగా ఈ నెల 5వ తేదీలోపు టికెట్లు బుక్ చేసుకోవాలి. ఇలా బుక్ చేసుకున్న వారు 2026 ఫిబ్రవరి 28 నుంచి ఏప్రిల్ 30 మధ్య ఎప్పుడైనా ప్రయాణించవచ్చు. నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపులు జరిపితే కన్వీనియన్స్ ఫీజు కూడా ఉండదని సంస్థ స్పష్టం చేసింది. ఎయిరిండియా కూడా ఇదే తరహాలో ఆకర్షణీయమైన ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఈ సంస్థ విమాన టికెట్లపై గరిష్ఠంగా రూ.3 వేల వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. ప్రయాణికులు హోలీసేల్ అనే కోడ్‌ను ఉపయోగించి మార్చి 5 లోపు టికెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ డిస్కౌంట్ టికెట్ బేస్ ఫేర్‌పై వర్తిస్తుంది. వన్‌వే, రౌండ్ ట్రిప్ ప్రయాణాలకు ఈ ఆఫర్ అందుబాటులో ఉన్నప్పటికీ, గ్రూప్ బుకింగ్స్‌కు వర్తించదని ఎయిరిండియా స్పష్టం చేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.